




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 253 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 20 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 253 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 20 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం

- సీఎస్, డీజీపీలకు పవన్ కళ్యాణ్ లేఖ
- తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్న పవన్
- రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరుల ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన
- దేశ భద్రత, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలీస్ శాఖ, పరిపాలనా శాఖలకు సూచించారు. ఈ మేరకు పలు సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ, రాష్ట్ర డీజీపీకి లేఖలు రాశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం వచ్చిందనీ, దీనిపై సంబంధిత శాఖలతో సమన్వయం అవసరమని చెప్పారు. విజయనగరంలో ఒక యువకుడికి ఐఎస్ తో సంబంధాలున్నాయని, పేలుళ్లకు కుట్ర పన్నిన విషయాన్ని తెలుగు రాష్ట్రాల నిఘా వర్గాలు గుర్తించి అరెస్టు చేసిన క్రమంలో మన రాష్ట్ర పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్, అక్రమ వలసదారులు, రోహింగ్యాల ఉనికిపై, అలాంటివారి కదలికలపైనా అన్ని జిల్లాల అధికారులు తక్షణం అప్రమత్తమై, ఎక్కడైనా ఉగ్ర నీడలు, వారి జాడలు కనిపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు.

ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల పరిధిలో ఈ తరహా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో సుదీర్ఘమైన సముద్ర తీరం ఉంది. కాబట్టి తీర ప్రాంత నిఘా, తీర ప్రాంత రక్షణపై ప్రత్యేక దృష్టి అవసరం అని ఆ లేఖలో పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్ర దాడులు, తదనంతర పరిణామాలతో దేశ అంతర్గత భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకునే విషయంలో రాష్ట్రంలోని అక్రమ వలసదారులు, ఉగ్రవాద సానుభూతిపరులపై ఇప్పటి వరకూ ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని అనుసరించి మరింత లోతుగా విచారణ చేపట్టాలని కోరారు. గతంలో రాష్ట్రంలో ఏవైనా ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై పూర్తి స్థాయి అప్రమత్తత అవసరం అని.. ఉత్తరాంధ్ర, గోదావరి, మన్యం జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. స్లీపర్

వివరాలు 2లో..

వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా...

## పోలీసులకు కోర్టు కీలక ఆదేశాలు

- నకిలీ పట్టాల పంపిణీ కేసు
- వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్ ను విచారించిన నూజివీడు కోర్టు
- కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు కోర్టు ఆదేశాలు

వివరాలు 2లో..



## ఆకస్మిక వర్షాల వల్లే బెంగళూరులో ఇబ్బందులు!

- బెంగళూరును ముంచెత్తిన ఊహించని భారీ వర్షం
- గత 24 గంటల్లో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- పలు ప్రాంతాలు జలమయం, అధికారులకు సీఎం సిద్ధరామయ్య ఆదేశాలు
- బుధవారం నగరంలో పర్యటించనున్న ముఖ్యమంత్రి

వివరాలు 2లో..





విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా...

## హాజరుకాని నేతలపై లోకేశ్ ఆగ్రహం

- డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు కేటాయింపు
- ఎన్నికకు పూర్తి స్థాయిలో హాజరు కాని టీడీపీ కార్పొరేటర్లు...!
- చర్యలు తీసుకోవడానికి వెనుకాడవద్దన్న లోకేశ్

పెన్ పవర్ డెస్క్: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ ఎన్నిక అనూహ్యంగా వాయిదా పడటం అధికార తెలుగుదేశం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కార్పొరేటర్లు తగినంత సంఖ్యలో హాజరుకాకపోవడమే దీనికి కారణం. ఈ పరిణామంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు జరగాల్సిన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు మొత్తం 74 మంది సభ్యులకు గాను కేవలం 54 మందే హాజరయ్యారు. ఎన్నిక నిర్వహణకు కనీసం 56 మంది సభ్యుల కోరం అవసరం కాగా, ఇద్దరు సభ్యుల కొరత ఏర్పడింది. దీంతో అధికారులు ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయినప్పటికీ, పలువురు గైర్హాజరు కావడం గమనార్హం.

ఈ పరిణామాలపై టీడీపీ అధిష్ఠానం సీరియస్‌గా దృష్టి సారించింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఈ ఎన్నికకు గైర్హాజరైన కార్పొరేటర్లకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం. కొందరిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడవద్దని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం

వివరాలు 2లో..

## వెనక్కి తగ్గేదేలేదు, గాజాను స్వాధీనం చేసుకుంటాం

- గాజాలో దాడులు మరింత తీవ్రతరం చేసిన ఇజ్రాయెల్
- తాజా దాడుల్లో 103 మంది పాలస్తీనియన్ల మృతి
- ఖాన్‌యూనిస్‌ను ఖాళీ చేయాలని ప్రజలకు ఇజ్రాయెల్ సైన్యం ఆదేశం



గాజా భూభాగాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. హమాస్‌తో జరుగుతున్న యుద్ధం తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో గాజాలో దాడులను మరింత ఉద్ధృతం చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. దౌత్యపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని,

వివరాలు 2లో..

## ఏం చేస్తున్నారు మీరు?... కాళేశ్వరంలో బ్రహ్మకుమారీలపై స్వామీజీల ఫైర్

- కాళేశ్వరంలో బ్రహ్మకుమారీల ప్రచార కార్యక్రమంపై తీవ్ర వివాదం
- హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధుల నుంచి తీవ్ర వ్యతిరేకత
- సనాతన ధర్మాన్ని వక్రీకరిస్తున్నారని, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- కొన్ని ప్రచార చిత్రాలను చించివేసి నిరసన వ్యక్తం చేసిన కొందరు
- తక్షణమే కార్యక్రమాలు ఆపాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరిక
- హిందూ దేవుళ్ల చిత్రాలతో పాటు ఏసుక్రీస్తు చిత్రం ప్రదర్శించడంపై మండిపాటు



వివరాలు 2లో..

## 140 కోట్లమందితో అవస్త పడుతున్నాం... భారత్ ఏమైనా ధర్మసత్రమా?

### శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న

- శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- భారత్ ప్రపంచ శరణార్థులకు ధర్మశాల కాదని స్పష్టం
- 140 కోట్ల జనాభాతో మేమే సతమతమవుతున్నామన్న జస్టిస్ దత్తా
- ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకేనని ఉద్ఘాటన

వివరాలు 2లో..




పెన్ పవర్ డెస్క్: "ప్రపంచంలోని శరణార్థులందరికీ ఆశ్రయం కల్పించడానికి భారత దేశం ఏమీ ధర్మసత్రం కాదు. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో మేం ఇబ్బందులు పడుతున్నాం. విదేశీ పౌరులందరినీ చేర్చుకోవడానికి ఇది ధర్మశాల కాదు,"

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలె

- ఫొటోలకే పరిమితమైతే ఎట్ల ఇస్తరు?
- సోషల్ జస్టిస్ ప్రకారమే పోస్టులు
- స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటాలె
- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

వివరాలు 2లో..



ఏపీలో రెండ్రోజులు భారీ వర్షాలే...

## ఏపీఎస్డీఎంఏ అలర్ట్

- రానున్న రెండ్రోజులు రాయలసీమలో భారీ వర్షాలు
- గంటకు 50-60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు, పిడుగులు
- పలు జిల్లాల్లో కుండపోత వానలకు అవకాశం
- హోర్డింగ్‌లు, పాత గోడల దగ్గర ఉండొద్దని సూచన
- ఉష్ణోగ్రతలు 38°C-40°C మధ్య ఉండే ఛాన్స్
- కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు



ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతంలో రానున్న రెండు రోజుల పాటు పలుచోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు

వివరాలు 2లో..

## కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదు



వివరాలు 2లో..

- భారత్-పాక్ కాల్పుల విరమణపై విదేశాంగ కార్యదర్శి కీలక ప్రకటన
- ఒప్పందంలో అమెరికా పాత్ర లేదని స్పష్టం చేసిన విక్రమ్ మిస్రీ
- ట్రంప్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన భారత ప్రభుత్వం
- ఆపరేషన్ సిందూర్‌లో పాక్ వైమానిక స్థావరాలపై భారత్ ధాటియైన దాడులు
- పాక్ నుంచి ఎలాంటి అణు సంకేతాలు లేవని వెల్లడి
- పహల్గాం దాడికి ప్రతీకారంగానే ఆపరేషన్ సిందూర్

## పాకిస్థాన్ తో యుద్ధంలో ఎన్ని విమానాలు కోల్పోయామో చెప్పండి

- ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందే పాకిస్థాన్ కు సమాచారం అందించారన్న రాహుల్
- దీని వల్ల మన వైమానికి దళం ఎన్ని విమానాలో కోల్పోయిందో చెప్పాలని డిమాండ్
- రెండు రోజుల పోస్టుకు కొనసాగింపుగా తాజా ట్వీట్



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కవిత కోపానికి అసలు కారణమదేనటగా?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తనకు పార్టీలో ప్రాధాన్యత దక్కడం లేదని బాధపడుతున్నారని తెలిసింది. దీంతో పాటు తనను ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేసిన బీజేపీతో బీఆర్ఎస్ సయోధ్యతగా నడుస్తుండటం కూడా కవిత కోపానికి కారణమని తెలిసింది. కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కొన్ని నెలల పాటు తీహార్ జైలులో ఉండి వచ్చారు. బెయిల్ రావడం కూడా గగనమయింది. ఆరోగ్యం కూడా జైల్లో ఉన్న సమయంలో ఇబ్బందులు పెట్టింది. తనను అక్రమ కేసులో బీజేపీ నేతలు కావాలని ఇరికించారన్న కవిత లో అభిప్రాయం బలంగా ఉంది. తాను చేయని నేరానికి శిక్ష అనుభవించడమే కాకుండా జైల్లో ఉండటంతో పాటు తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్న బీజేపీని తాను క్షమించేది లేదని చెబుతున్నారు.

**మెతక వైఖరిని సహించలేక...**

బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత కవిత ఇదే శపథాన్ని చేశారు. తాను బీజేపీ అంతం అయ్యే వరకూ పోరాడతానని నాడు జైలు బయట తన అభిమానులను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజకీయాల ప్రయోజనాల కోసమే తనను జైలు పాలు చేసిందని, తన కుటుంబానికి కొన్ని నెలలపాటు దూరం చేసిందన్న ఆగ్రహం కమలం పార్టీపై కవితకు బాగా ఉంది. తనకు కాంగ్రెస్ కంటే ప్రధాన శత్రువు బీజేపీనే ఆమె చూస్తున్నారు. అందులో ఎలాంటి సందేహం లేదు. కవిత సన్నిహితుల వద్ద కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారట. అలాంటి బీజేపీ పట్ల బీఆర్ఎస్ పార్టీ మెతక వైఖరిని అవలంబించడాన్ని కవిత సహించలేకపోతున్నారు.

**బీజేపీని పన్నెత్తు మాట అనకుండా...**

ఇటీవల పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు వరంగల్ జరిగినప్పుడు తన తండ్రి కేసీఆర్ కూడా కాంగ్రెస్ పై ఒంటికాలు మీద లేచారు కానీ బీజేపీపై విమర్శలకు పెద్దగా వెళ్లలేదు. ఈ అసంతృప్తి ఆమెలో అడుగడుగునా కనిపిస్తుందని చెబుతున్నారు. తన సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, హరీశ్ రావు కూడా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తుతున్నారని, బీజేపీని పన్నెత్తు మాట అనకపోవడం తనను బాధిస్తుందని ఆమె చెబుతున్నారట. అందుకే ఇటీవల సామాజిక తెలంగాణ నినాదాన్ని ఎత్తుకున్నారని అంటున్నారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఏమనుకున్నా తాను బీజేపీపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, బీజేపీకి బీసీల ఓటు బ్యాంకు దూరం చేసే లక్ష్యంతోనే కవిత ఆ రకమైన వ్యాఖ్యలు చేశారంటున్నారు. మరి కవిత కోపాన్ని పసిగట్టిన కారు పార్టీ అగ్రనేతలు ఇప్పటికైనా బీజేపీ ని కూడా శత్రువుగా చూస్తారా? లేదా? అన్నది తేలాల్సి ఉంది. ●

# వెనక్కి తగ్గేదేలేదు, గాజాను స్వాధీనం చేసుకుంటాం

- మొదటి పేజీ తరువాయి

గాజాలో ఆకలి చావులను నివారించాల్సిన అవసరం ఉందని కూడా తాము గుర్తించామని నెతన్యాహు తెలిపారు. "మా పోరాటం చాలా తీవ్రంగా సాగుతోంది. మేము పురోగతి సాధిస్తున్నాం. ఆ ప్రాంతం మొత్తాన్ని నియంత్రణలోకి తీసుకుంటాం. ఇందులో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. విజయం సాధించాలంటే, మమ్మల్ని ఎవరూ అడ్డుకోలేరనే విధంగా వ్యవహరించాలి" అని నెతన్యాహు టెలిగ్రామ్ వేదికగా పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించేందుకు హమాస్ అంగీకరించకపోవడం వల్లే దాడులను తీవ్రతరం చేశామని నెతన్యాహు గతంలో వెల్లడించిన విషయం తెలిసిందే. శనివారం అర్ధరాత్రి సమయంలో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న నివాసాలు, శిబిరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఖాన్‌యూనిస్‌లో 29 మంది, ఉత్తర గాజాలో 48 మంది, జబాలియాలోని శరణార్థి శిబిరంలో 26 మంది మరణించారని, మొత్తం మృతుల సంఖ్య 103కు చేరిందని స్థానిక ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇదిలా ఉండగా, గాజాలోని రెండో అతిపెద్ద నగరమైన ఖాన్‌యూనిస్‌తో పాటు సమీప ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని స్థానిక ప్రజలను ఇజ్రాయెల్ సైన్యం ఆదేశించింది. ఈ ప్రాంతాలను ప్రమాదకరమైన పోరాట క్షేత్రాలుగా పరిగణిస్తున్నట్లు పేర్కొంది.

## ఆకస్మిక వర్షాల వల్లే బెంగళూరులో ఇబ్బందులు!

**పెన్ పవర్ డెస్క్:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బెంగళూరు నగరంలో భారీ వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై స్పందించారు. నగరంలో నెలకొన్న సమస్యలకు ప్రధాన కారణం ఆకస్మికంగా కురిసిన వానలేనని అభిప్రాయపడ్డారు.

బెంగళూరు నగరంలో కుండపోత వర్షం కురిసింది. ఈ భారీ వర్షం కారణంగా అనేక ప్రాంతాలు జలమయమయ్యాయని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. బృహత్ బెంగళూరు మహానగర పాలికె (బీబీఎంపీ) అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత 24 గంటల్లో నగరంలో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, దీనివల్ల పలు ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. వర్షాల వల్ల ముంపునకు గురైన ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రులతో కలిసి పర్యటించాలని తొలుత భావించినప్పటికీ, ఆ కార్యక్రమాన్ని బుధవారానికి వాయిదా వేసుకున్నట్లు సిద్ధరామయ్య వెల్లడించారు.

"ఎల్లుండి నగరంలో పర్యటిస్తాను. ఈరోజు వెళితే ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయి. సూర్యాస్తమయం తర్వాత పరిస్థితిని సరిగా అంచనా వేయలేను. బాధితులతో మాట్లాడటం కూడా కష్టమవుతుంది" అని ఆయన వివరించారు. మురుగు నీటి కాలువల ఆక్రమణలు, కాలువల లోతు తక్కువగా ఉండటం, పూడిక పేరుకుపోవడం వంటి సమస్యలపై తాను బీబీఎంపీ అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నానని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. బెంగళూరులో మొత్తం 859.90 కిలోమీటర్ల మేర మురుగునీటి కాలువలు ఉన్నాయని, ఇప్పటివరకు 491 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్స్ నిర్మించామని తెలిపారు. మరో 195 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుగుతోందని, 173 కిలోమీటర్ల కాలువల ఆధునికీకరణకు ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తీసుకున్నామని, ఆ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని సిద్ధరామయ్య వివరించారు. ఈ పనులన్నీ పూర్తయితే వరద ముంపు సమస్యను నివారించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలో 210 లోతట్టు ప్రాంతాలను గుర్తించి, వాటిని సమస్యాత్మకమైనవిగా, అత్యంత సమస్యాత్మకమైనవిగా వర్గీకరించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వీటిలో 166 ప్రాంతాల్లో పనులు పూర్తయ్యాయని, మిగిలిన 44 ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. "ఈ 44 సమస్యాత్మక ప్రాంతాల్లో పనులు పూర్తయితే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రస్తుతం వీటిలో 24 చోట్ల పనులు జరుగుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆక్రమణదారులు ఎవరైనా నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుంటామని సిద్ధరామయ్య స్పష్టం చేశారు.

# పాకిస్థాన్ తో యుద్ధంలో ఎన్ని విమానాలు కోల్పోయామో చెప్పండి

- మొదటి పేజీ తరువాయి

పాకిస్థాన్‌కు ముందస్తు సమాచారం ఇచ్చారన్న ఆరోపణలపై ఆయనను నిలదీశారు. ఈ వ్యవహారంలో భారత వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయిందో చెప్పాలని రాహుల్ గట్టిగా ప్రశ్నించారు.

ఆపరేషన్ సిందూర్ దాడి ప్రారంభానికి ముందే పాకిస్థాన్‌కు సమాచారం చేరవేయడం నేరమని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ విషయంలో జైశంకర్ మౌనం వహించడం కేవలం సమాచారాన్ని వెల్లడించకపోవడం మాత్రమే కాదని, అది విపత్కర పరిణామం అని రాహుల్ తన పోస్టులో పేర్కొన్నారు. "మరోసారి అడుగుతున్నాను, పాకిస్థాన్‌కు ముందే సమాచారం తెలియడం వల్ల మనం ఎన్ని విమానాలు కోల్పోయాం?" అని జైశంకర్‌ను సూటిగా ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం చేసిన పోస్టుకు కొనసాగింపుగా ఈ తాజా ట్వీట్ చేశారు.

# రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం

- మొదటి పేజీ తరువాయి

సెల్స్, తీవ్రవాద సానుభూతిపరుల ఉనికిని గుర్తించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని పవన్ తన లేఖలో తెలిపారు.

తన లేఖలో రోహింగ్యాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గుంటూరుతోపాటు ఇతర జిల్లాల్లోనూ రోహింగ్యాల ఉనికిపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. వీరిలో కొందరికి రేషన్, ఆధార్, ఓటర్ కార్డులు ఉన్నాయనే సమాచారం వస్తోందని.. ఇది ఆందోళనకర పరిణామం అని తెలిపారు. ఈ క్రమంలో కొన్ని సూచనలు చేశారు. అనుమానితుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ మొదలైన గుర్తింపు పత్రాలు కలిగి ఉన్నారా? లేదా? అనుమానిత వ్యక్తులు ప్రభుత్వ శాఖల నుంచి ఐడీ కార్డులు, ధ్రువపత్రాలు పొంది ఉంటే వాటిని ఎలా పొందారు? వారికి ఆశ్రయం ఎవరు ఇచ్చారు? స్థానికంగా వారికి ఎవరు సౌకర్యాలు కల్పిస్తున్నారు? వారికి సహకరిస్తున్న వ్యక్తులు, సంస్థల గుర్తింపు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. జాతీయ భద్రత, ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంతాంశంగా పరిగణించి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.

కొన్నేళ్ళ కిందట గుంటూరు, గతేడాది రాయలసీమ ప్రాంతాల్లో ఎన్ఐఏ. దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకుందని... ఈ విషయాన్నీ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన పోలీసులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. దేశ భద్రత, రక్షణ అనేవి ఈ తరుణంలో అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నవని చెబుతూ... రాష్ట్ర పోలీసు యంత్రాంగం శాంతిభద్రతలతోపాటు అంతర్గత భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తే కేంద్ర ప్రభుత్వ చర్యలకి రాష్ట్రం సహకారం తోడవుతుందన్నారు.

**గతంలోనూ ప్రస్తావించిన పవన్ కల్యాణ్**

కానాడలో రేషన్ బియ్యం అక్రమ రవాణా అంశంపై గతేడాది నవంబర్ నెలలో పరిశీలనకు వెళ్ళిన సందర్భంలోనూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేశ అంతర్గత భద్రతను ప్రస్తావించారు. కాకినాడ జిల్లా రెవెన్యూ, పోలీస్, పోర్టు అధికారులతో మాట్లాడుతూ తీర ప్రాంతంలో నిఘా వ్యవస్థ సక్రమంగా లేని పక్షంలో అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తావించిన అంశాలపై కేంద్ర హెూమ్ మంత్రిత్వ శాఖ వెంటనే సానుకూలంగా స్పందించింది. అందుకు అనుగుణంగా కేంద్ర నిఘా వర్గాలు తక్షణమే చర్యలకు ఉపక్రమించాయి.

# 140 కోట్లమందితో అవస్త పడుతున్నాం... భారత్ ఏమైనా ధర్మసత్రమా?

- మొదటి పేజీ తరువాయి

అంటూ సుప్రీంకోర్టు ఓ శ్రీలంక జాతీయుడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనకు ఆశ్రయం కల్పించాలంటూ సదరు వ్యక్తి పెట్టుకున్న పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది. ఈ దేశంలో స్థిర నివాసం కల్పించాలనే హక్కు మీకెక్కడిదని ఘాటుగా ప్రశ్నించింది. జస్టిస్ దిపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీలంకలో ఒకప్పుడు క్రియాశీలంగా ఉన్న లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై 2015లో సదరు శ్రీలంక జాతీయుడిని భారత్ లో అరెస్టు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (%ఖుూూూ%) కింద 2018లో ట్రయల్ కోర్టు అతడిని దోషిగా నిర్ధారించి, పదేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, 2022లో మద్రాస్ హైకోర్టు ఈ శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్షాకాలం పూర్తయ్యాక దేశం విడిచి వెళ్లాలని, అప్పటివరకు శరణార్థుల శిబిరంలో ఉండాలని ఆదేశించింది. దీంతో, సదరు శ్రీలంక తమిళ జాతీయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తనకు ప్రాణహాని ఉందని, తన భార్యాపిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని తన పిటిషన్‌లో పేర్కొన్నాడు.

శిక్ష పూర్తయి దాదాపు మూడేళ్లు కావస్తున్నా తనను ఇంకా నిర్బంధంలోనే ఉంచారని, దేశం నుంచి పంపించే ప్రక్రియ కూడా ప్రారంభించలేదని వాపోయాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ), ఆర్టికల్ 19 (ప్రాథమిక హక్కులు - వాక్ స్వాతంత్ర్యం, సంచార స్వేచ్ఛ వంటివి) కింద తమకు హక్కులున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. పిటిషనర్ వాదనలపై జస్టిస్ దత్తా తీవ్రంగా స్పందించారు. "భారత్ ధర్మసత్రం కాదు" అని వ్యాఖ్యానించారు. పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధంలోకి తీసుకున్నారని, కాబట్టి ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయని తేల్చిచెప్పారు. "ఇక్కడ స్థిరపడటానికి మీకేం హక్కు ఉంది?" అని కోర్టు సూటిగా ప్రశ్నించింది.

తాను శరణార్థినని, శ్రీలంకలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే విన్నవించినప్పటికీ, ధర్మాసనం అంగీకరించలేదు. "భారతదేశం మీ కోసం ఎదురుచూడటం లేదు. మీరు కోరుకుంటే మరో దేశానికి వెళ్లవచ్చు" అని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. చట్టప్రకారం నిర్దేశించిన ప్రక్రియ పూర్తయిన తర్వాత పిటిషనర్‌ను శ్రీలంకకు పంపించాలని అధికారులను ఆదేశించింది.

# కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదు

- మొదటి పేజీ తరువాయి

భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా పాత్ర లేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. ఈ నిర్ణయం పూర్తిగా ద్వైపాక్షికమని, ట్రంప్ వ్యాఖ్యల్లో నిజం లేదని ఆయన పార్లమెంటరీ కమిటీకి తెలిపారు. ఈ నిర్ణయం పూర్తిగా ద్వైపాక్షికమని, ఇరు దేశాల మధ్య జరిగిన చర్చల ఫలితమేనని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన విదేశీ వ్యవహారాల పార్లమెంట్ స్థాయీ సంఘం సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై భారత వైమానిక దళం తీవ్రంగా దాడులు చేసిందని కూడా ఆయన పునరుద్ఘాటించారు.

ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలుమార్లు భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో తమ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని, కాల్పుల విరమణకు సహకరించిందని చేసిన వ్యాఖ్యలపై కమిటీలోని కొందరు ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. "ట్రంప్ కనీసం ఏడుసార్లు, కాల్పుల విరమణకు తాను మధ్యవర్తిత్వం చేశానని బహిరంగంగా చెప్పారు. దీనిపై భారత్ ఎందుకు మౌనంగా ఉంది?" అని ఓ సభ్యుడు ప్రశ్నించగా, "ట్రంప్ పదేపదే ఈ అంశాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవడానికి భారత్ ఎందుకు అనుమతించింది, ప్రత్యేకించి ఆయన కశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తున్నప్పుడు?" అని మరో సభ్యుడు నిలదీశారు.

ఈ ఆరోపణలను విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఖండించారు. భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందం కేవలం ద్వైపాక్షిక నిర్ణయమని, ఇందులో మూడో దేశం ప్రమేయం ఏమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. "కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా పాత్ర అస్సలు లేదు" అని మిస్రీ కమిటీకి తెలిపారు. "డొనాల్డ్ ట్రంప్ తెరపైకి రావడానికి మా అనుమతి తీసుకోలేదు. ఆయన అలా రావాలని కోరుకున్నారు, అందుకే వచ్చారు" అని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం.

**పాక్ నుంచి 'అణు' సంకేతాలు లేవు**

భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన ఘర్షణ సంప్రదాయ యుద్ధ పరిధిలోనే ఉందని, ఇస్లామాబాద్ నుంచి ఎలాంటి అణు హెచ్చరికలు గానీ, సంకేతాలు గానీ రాలేదని విదేశాంగ కార్యదర్శి పునరుద్ఘాటించారు. ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓలు) మే 10న అన్ని సైనిక చర్యలను నిలిపివేయడానికి ఒక అవగాహనకు వచ్చారని ఆయన గుర్తుచేశారు. పాకిస్థాన్ చైనా నిర్మిత సైనిక సామగ్రిని ఉపయోగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేయగా, "వారు ఏమి ఉపయోగించారన్నది ముఖ్యం కాదు... మనం వారి వైమానిక స్థావరాలను గట్టిగా దెబ్బతీశామన్నదే ముఖ్యం" అని విక్రమ్ మిస్రీ సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఘర్షణల సమయంలో ఎన్ని భారత విమానాలు దెబ్బతిన్నాయనే ప్రశ్నకు, జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా సమాచారం ఇవ్వలేనని ఆయన సున్నితంగా తిరస్కరించారు.

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ చేసిన ఓ ప్రకటనపై అడిగిన ప్రశ్నలకు మిస్రీ స్పందిస్తూ, మంత్రి మాటలను తప్పుగా అర్థం చేసుకోవద్దని సభ్యులను కోరారు. 'ఆపరేషన్ సిందూర్' మొదటి దశ తర్వాత, పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద స్థావరాలపై మాత్రమే దాడులు చేశామని పాక్ కు భారత్ తెలియజేసిందని జైశంకర్ చెప్పినట్లు మిస్రీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అధ్యక్షతన జరిగిన ఈ పార్లమెంట్ స్థాయీ సంఘం సమావేశంలో తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, కాంగ్రెస్ నేతలు రాజీవ్ శుక్లా, దీపేందర్ హుడా, ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, బీజేపీ ఎంపీలు అపరాజిత సారంగి, అరుణ్ గోవిల్ తదితరులు పాల్గొన్నారు. పహల్గాం దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం, అణ్వస్త్ర దేశాలైన భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది.

# ఏం చేస్తున్నారు మీరు?... కాళేశ్వరంలో బ్రహ్మకుమారీలపై స్వామీజీల ఫైర్

- మొదటి పేజీ తరువాయి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం తీవ్ర వివాదాస్పదంగా మారింది. హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు, కొందరు స్వామీజీలు ఈ కార్యక్రమ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బ్రహ్మకుమారీలు సనాతన హైందవ ధర్మానికి విరుద్ధంగా బోధనలు చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. హిందూ దేవుళ్ల చిత్రాలను ఉపయోగించుకుంటూ, తమదైన సిద్ధాంతాలను ప్రచారం చేయడంపై ధార్మిక సంఘాల ప్రతినిధులు మండిపడ్డారు. ముఖ్యంగా శివలింగం, శ్రీమన్నారాయణుడి చిత్రాలతో పాటు ఏసుక్రీస్తు చిత్రాన్ని కూడా ప్రదర్శించడం వారి ఆగ్రహానికి కారణమైంది. "భగవంతుడు ఇప్పుడే పుట్టాడని, 5000 సంవత్సరాల తర్వాత ఈ సృష్టి అంతా ఉండదని చెబుతున్న పిచ్చి మాటలతో సమాజంలో గందరగోళం సృష్టిస్తున్నారు" అని వారు విమర్శించారు. వేద ప్రమాణం లేని ఇలాంటి బోధనల వల్ల హిందూ సమాజంలో అయోమయం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలపై బ్రహ్మకుమారీలకు చెందిన ఒక ప్రతినిధి (ఆమె తనను తాను డాక్టర్‌గా పరిచయం చేసుకున్నారు) స్పందించే ప్రయత్నం చేశారు. తాము 'పాజిటివ్ హెల్త్ ఎగ్జిబిషన్' తో పాటు వ్యసన విముక్తి వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే, హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు ఈ వివరణతో ఏకీభవించలేదు. "డబ్బులు వసూలు చేసుకోవడంపై మాకు అభ్యంతరం లేదు. కానీ హిందూ ధర్మాన్ని, దేవుళ్లను అడ్డం పెట్టుకుని, ప్రజల విశ్వాసాలను దెబ్బతీసేలా, వారిని తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తే మాత్రం సహించబోము" అని వారు తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన కొందరు వ్యక్తులు బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన కొన్ని ప్రచార చిత్రాలను, ఫ్లెక్సీలను చించివేశారు. "మీరు వెంటనే ఈ ప్రచార బోర్డులను తొలగించాలి. సనాతన ధర్మానికి విరుద్ధమైన మీ సిద్ధాంతాలను ఇక్కడ ప్రచారం చేయవద్దు. మా దేవుళ్ల చిత్రాలను మీ ప్రచారానికి వాడుకోవద్దు" అని వారు డిమాండ్ చేశారు. తమ హెచ్చరికలను బేఖాతరు చేసి, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. తమ వాళ్లు అక్కడే ఉండి పరిస్థితిని గమనిస్తారని, మళ్లీ తేడా వస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా... హాజరుకాని నేతలపై లోకేశ్ ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

కాకుండా చూడాలని ఆయన కీలక సూచనలు చేసినట్లు తెలిసింది.

ఈ పరిణామాలపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ... జీవీఎంసీలో తమకు కావాల్సినంత సంఖ్యాబలం ఉందని తెలిపారు. "డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. గత రాత్రి 11 గంటలకు ఆ పదవిని జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించాం" అని పల్లా తెలిపారు. టీడీపీలో కూడా ఆ పదవిని ఆశించేవారు ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఎన్నిక వాయిదా పడటానికి సమన్వయ లోపం కూడా ఒక కారణమని, అందుకే ఈ ఇబ్బంది తలెత్తిందని ఆయన అంగీకరించారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా హాజరవుతారని, దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

రేపు జరగనున్న ఎన్నికకు సభ్యులందరూ హాజరై, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రశాంతంగా ముగిసేలా చూడాలని పార్టీ శ్రేణులకు అధిష్ఠానం నుంచి గట్టి ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం విశాఖ రాజకీయాల్లో కొంత అలజడి సృష్టించింది.

## వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా... పోలీసులకు కోర్టు కీలక ఆదేశాలు

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కొన్ని కేసుల్లో బెయిల్ వచ్చినప్పటికీ జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఉంది. తాజాగా నకిలీ పట్టాల పంపిణీ కేసులో వంశీ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై నూజివీడు కోర్టు ఈరోజు విచారణ జరిపింది. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

వల్లభనేని వంశీ ప్రస్తుతం విజయవాడ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయనపై సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసు, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన కేసు, అక్రమ మైనింగ్ కేసు, నకిలీ పట్టాల కేసు తదితర పలు కేసులు ఉన్నాయి. పలు కేసుల్లో ఆయనకు బెయిల్/ముందస్తు బెయిల్ లభించింది. మిగిలిన కేసుల్లో బెయిల్ వస్తే కానీ ఆయన జైలు నుంచి విడుదల కాలేరు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలె

కోల్ బెల్ట్/చెన్నూరు: కాంగ్రెస్‌పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, వాళ్లకే పదవులు వస్తాయని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్?వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో రాష్ట్ర అయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ అబ్జర్వర్లు జంగా రాఘవరెడ్డి, రాంభూపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా పట్టణ, మండల అధ్యక్షుల ఎంపిక కోసం ఇవాళ దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడారు.. ఫొటోలకే పరిమితమైతే అలాంటి నాయకులకు కాంగ్రెస్? పార్టీలో పదవులు ఇవ్వడం కష్టమన్నారు. గత బీఆర్ఎస్? హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలు, లీడర్లపై తప్పుడు పోలీసులు కేసులు పెట్టిందన్నారు. ' రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దుతా. వారంలో రెండు రోజులు నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారిస్తున్న. సోషల్ మీడియాలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం చెన్నూరు నియోజకవర్గంలో భూదందా, బియ్యం దందా, ఇసుక దందా వంటివి లేకుండా చేశా.. ఎన్ని ఒత్తిళ్లు చేసిన ఈ దందాలు లేకుండా బంద్ చేయించా. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల్లో సోషల్ జస్టిస్ దృష్టిలో పెట్టుకొని టీపీసీసీ నిబంధన మేరకు కమిటీలను ఎంపిక చేస్తారు. ' అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్? వెంకటస్వామి అన్నారు. టీపీసీసీ అబ్జర్వర్లు జంగా రాఘవరెడ్డి, రాంభూపాల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, లీడర్లను అధిష్టానం అండగా ఉంటుందన్నారు. వారికే సంస్థాగత ఎన్నికల కమిటీల్లో ప్రయారిటీ ఇస్తుందని చెప్పారు.

## ఏపీలో రెండ్రోజులు భారీ వర్షాలే... ఏపీఎస్డీఎంఏ అలర్ట్

- మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలని ఆయన సూచించారు.

రానున్న రెండు రోజుల్లో రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడతాయని, ఈ సమయంలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని కూర్మనాథ్ పేర్కొన్నారు. ముఖ్యంగా రేపు (మే 20) తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, వైఎస్ఆర్, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అనేక చోట్ల భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని వివరించారు. ఇదే సమయంలో విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, ఉభయ గోదావరి జిల్లాలు, కోనసీమ, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ, హోర్డింగ్‌ల కింద, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాల దగ్గర నిలబడవద్దని హెచ్చరించారు. వర్షాలతో పాటు రాష్ట్రంలో కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు కూడా 38 డిగ్రీల సెల్సియస్ నుంచి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని కూర్మనాథ్ వెల్లడించారు. వాతావరణ మార్పులను గమనిస్తూ, ప్రభుత్వ సూచనలను పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆరు వారాల్లో చెక్ డ్యాముల పనులు పూర్తికావాలి





జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్.

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 19 :** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న చెక్ డ్యాములు, క్యాస్కేడింగ్స్, చెరువుల పనులు ఆరు వారాల్లో పూర్తికావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఛాంబరులో జిల్లాలో చేపట్టిన జల వనరుల పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 39 చెక్ డ్యాములు, 122 చెరువులు, 40 క్యాస్కేడింగ్స్ పనులను
చేపట్టేందుకు మంజూరు ఉత్తర్వులు ఇచ్చినట్లు చెప్పారు. త్వరలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఈలోగా పనులను పూర్తిచేయాలని అన్నారు. మంజూరుచేసిన పనులన్నీ ఆరు వారాల గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి త్వరగా పనులను ప్రారంభించాలని తెలిపారు. ఈ ఆర్థిక సం.లో ఉపాధి హామీలో జిల్లాకు కేటాయించిన రూ. 210 కోట్ల నిధుల్లో ప్రప్రథమంగా జల వనరుల పనులకే తొలి ప్రాధాన్యత ఇచ్చామని, తద్వారా రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చిన గుత్తేదారులతో త్వరగా పనులు ప్రారంభించి, పూర్తిచేయాలని అన్నారు. సాలూరు, మక్కువ, పాచిపెంట మండలాల్లో ఒక్క పని కూడా ప్రారంభం కాలేదని, దీనిపై ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఎంత త్వరగా పనులు పూర్తిచేస్తే అంత త్వరగా నిధులు విడుదల అవుతాయని, కావున ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.

ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు, జల వనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్.అప్పల నాయుడు, సహాయ ఇంజినీర్లు, జూనియర్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# టిడ్కో ఇల్లు అప్పగించేది ఎప్పుడో...?

- ఎనిమిదేళ్లు అవుతున్నా అతి గతి లేని టిడ్కో గృహాలు
- లబ్ధిదారులకు సొంతింటి కల సహకారం చేయండి..
- ఆశగా ఎదురు చూస్తున్న పార్వతీపురం, సాలూరు లబ్ధిదారులు
- జిల్లా కలెక్టరేట్ ఆవరణలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయండి
- పార్వతీపురం సబ్ కలెక్టర్ ను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

-4లో

# పీ4కి,ఆడబిడ్డ నిధికి సంబంధం ఏమిటీ?

- ఆడబిడ్డ నిధి అమలుకు మంగళం
- మహిళలకు ఉచిత బస్సు ను ఆగస్టు 15 న ప్రకటిస్తామని లీకులు
- అక్కచెల్లెమ్మలను మోసగించడం చంద్రబాబుకు అలవాటే
- శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనా రాయణ ఆగ్రహం
- విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియా తో మాట్లాడిన శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ
- విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక సాక్షిగా బయ టపడ్డ 'కూటమి' విభేదాలు
- పదవుల కోసం తప్ప ప్రజలకు మేలు చేయాలని వారు కలవలేదు
- సంఖ్యాబలం ఉండి కూడా కోరం లేక వాయిదా పడటం వెనుక మర్మం ఏమిటీ
- ప్రశ్నించిన బొత్స సత్యనారాయణ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 19 :**ఎన్నికల సందర్భంగా కూటమి పార్టీలు ఇచ్చిన 'ఆడబిడ్డ నిధి' హామీకి మంగళం పాడుతున్నా యని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్య నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖప ట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ఓ సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఆడబిడ్డ నిధిని పీ4లో పెట్టాను అనడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. అంటే ఎన్నికలకు ముందు మహి ళలను ఆడబిడ్డ నిధి పథకం అంటూ నమ్మించి, తీరా అధికారంలోకి వచ్చిన తరు వాత వారిని పచ్చిగా మోసం చేయాలనే దుర్మర్గపు ఆలోచన తో చంద్రబాబు ఉన్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే.ఎన్నికలకు ముందు కూట మి పార్టీలు ఆడబిడ్డ నిధి పేరుతో పద్దెనిమిది ఏళ్ళ నుంచి 59 ఏళ్ళ లోపు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 ఇస్తానని హామీ ఇచ్చాయి. మూడు రోజుల కిందట చంద్రబాబు మాట్లాడు తూ ఈ పథకాన్ని పీ4లో పెట్టాను, దానిలో చూస్తాను అని చెప్పారు. పీ4కి, ఆడబిడ్డ నిధికి సంబంధం ఏమిటీ? ఏడాదికి రూ.18000 ఇస్తా మన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావోస్తోం ది. రాష్ట్రంలోని దాదాపు అర్హులైన కోటి మందికి పైగా మహిళలకు ఎప్పుడు ఆడబిడ్డ నిధిని ఇస్తారు? బీజేపీ, జనసేనలు కూడా చంద్రబాబు మాటలను సమర్థిస్తున్నారా? ఆడబిడ్డ నిధిని ఎప్పుడు ఇస్తారో ప్రకటించాలని ప్రతిపక్షంగా వైయస్ఆర్‌సీపీ తరుపున డిమాండ్ చేస్తున్నాం, మహిళలకు ఆశ చూపి వంచించడం చంద్రబా బు నైజం,ఎన్నికలకు ముందు చంద్రబాబు, కూటమి పార్టీల నేతలు సూపర్ సిక్స్ హామీలు అంటూ ప్రజలను ఓట్లు అడిగారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ముందుగా మోసపోయేది మహిళలే. వారిని సునాయాసం గా నమ్మించి మోసగించడం చంద్రబాబుకు అలవాటు. అరచేతిలో వైకుంఠం చూపి, మాయ మాటలతో ఓట్లు దండుకోవచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో డ్వాక్రా రుణమాఫీ అంటూ మహిళలను ఇలాగే మోసం చేశారు. ఇప్పుడు ఈ కూటమి ప్రభు త్వంలో కూడా ఇచ్చిన హామీల అమలుపై మాట్లాడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు ను ఆగస్టు 15 న ప్రకటిస్తామని లీకులు వదులుతున్నారు. తల్లికివందనంను గత ఏడాది పూర్తిగా ఎగ్గొట్టేశారు. ఈ ఏడాది స్కూల్స్ తెరిచిన తరువాత ఇస్తామంటూ చెబుతున్నారే తప్ప, అది కార్యరూపంలోకి వస్తుందా అనేది అనుమానం. హామీలను ఎగ్గొట్టే చర్యలను ప్రతిపక్షంగా చూస్తూ ఊరుకోం. అక్కచెల్లెమ్మలకు న్యాయం జరిగే వరకు వైయస్ఆర్సీపీ వారికి అండగా నిలబడి పోరాడుతుంది,విశాఖ జీవీఎం సీలో కూటమి పార్టీల్లో లుకలుకలు, విశాఖప ట్నం జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక సాక్షిగా కూటమి పార్టీల మధ్య ఉన్న లుకలుకలు బయ టపడ్డాయి. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక కోరం లేకపోవడం వల్ల వాయిదా పడింది. కూట మి పార్టీలకు చెందిన కార్పోరేటర్ల మధ్య తేడా లు ఉండటం వల్ల కోరంకు సరిపడే కార్పోరేటర్లు ఈ ఎన్నికకు హాజరుకాలేదని తెలుస్తోంది. కూటమి పార్టీలకు అధికారం, దానిని అడ్డం పెట్టుకుని దోచుకోవడమే ముఖ్యం. ప్రజలకు మంచి పాలన అందించాలనే ఆలోచనే లేదు. తమకు మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వస్తే, దానిని అడ్డం పెట్టుకుని దోచుకోవాలనేదే వారి ఉద్దేశం. కూటమి పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే, కోరంకు సరిపడే సంఖ్యాబలం ఉండి కూడా డిప్యూటీ మేయర్ ఎన్నికను ఎందుకు చేయించుకోలేకపోయారు. సుమారు 63 మంది కార్పోరేటర్లు వారికి ఉండి కూడా దాదాపు ఇరవై మందికి పైగా కార్పోరేటర్లు ఈ ఎన్నికకు గైర్హాజ రు అయ్యారు. ఈ పరిణామాలను బట్టి చూస్తే, కూటమి పార్టీలకు అధికారం మాత్రమే ముఖ్య మని తెట్టతెల్లమవుతోంది. రాష్ట్రంలో అస్తవ్యస్త పాలన రాష్ట్రంలో ఏడాది కాలంగా అస్తవ్యస్త పాలన సాగుతోంది. అన్నిచోట్లా సంఖ్యాబలం లేకపోయినా అధికార దుర్వినియోగంతో, పోలీసులను అడ్డం పెట్టుకుని, దౌర్జన్యాలతో పదవులను దక్కించుకుంటున్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులను కూడా పోలీసు లు పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంపాలు చేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరం. ఏడాది కూటమి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. ఆరు నెలలుగా జీవీఎంసీకి పూర్తిస్థాయి కమిషనర్ లేరు. ఇటు వంటి కీలకమైన పోస్ట్‌లకు కూడా ఇన్‌చార్జ్‌లను నియమించి పాలన సాగిస్తున్నారు. ఇటువంటి పాలనను ఎప్పుడూ చూడలేదు. జీవీఎంసీ మేయర్ ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వెళ్ళిన 27 మంది కార్పోరేట ర్లకు విప్ జారీ చేశాం. చట్టప్రకారం ఎన్నికల అధికారి పదిరోజుల్లో దానిపై స్పందించి ఆ 27 మందికి నోటీస్‌లు ఇచ్చి, వారి స్పందనను మాకు తెలియచేయాలి. కానీ ఎన్నికల అధికారి నుంచి ఎటువంటి స్పందన లేదు. అంటే చట్టా న్ని ఏ విధంగా కించపరుస్తున్నారు, ఏ విధంగా రాజకీయ ఒత్తిళ్ళతో చట్టాలను నిర్వీర్యం చేస్తు న్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే రెండు సార్లు ఎన్నికల అధికారికి రెండుసార్లు రిమైండ్ ఇచ్చాం. ప్రస్తుత వేసవి సెలవులు పూర్తయిన తరువాత దీనిపై న్యాయస్థానంను ఆశ్రయిస్తాం. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వైయస్ఆర్‌సీపీ పూ ర్తి వ్యతిరేకం,స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడంలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అంగీకరించేది లేదు. ఆనాడు ప్రధాని మోడీ సమక్షంలోనే వైయస్ జగన్ గారు చాలా స్పష్టంగా స్టీల్‌ప్లాంట్ ప్రైవే టీకరణను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. కానీ ఇటీవల ప్రధాని రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో కూటమి ప్రభుత్వం మాత్రం ఎందుకు ప్రధానిని స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ప్రశ్నించ లేదు? స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునేందుకు దేనికైె నా సిద్ధం.

# యోగా పై విస్తృత అవగాహన కల్పించేందుకు శ్రీకారం

- అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు
- ప్రజలు, అధికారుల భాగస్వామ్యంతో ఈ నెల 21న బీచ్ రోడ్లో ప్రాథమిక వేడుకలు
- వీసీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం,మే 19 :** జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే అనువైన స్థలాలను గుర్తించామని, ఇతర ప్రక్రియలు మొదలు పెట్టామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వేడుకల నిర్వహణపై రాష్ట్ర సచివాలయం నుంచి సోమవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. జిల్లాలో ఇప్పటికే ప్రాథమికంగా అందరి అధికారులతో సన్నద్ధత సమావేశం నిర్వహించామని, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా లో 2.50 లక్షల మందిని భాగస్వామ్యం చేసేం దుకు కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే అనువైన స్థలాలను గుర్తించామని, శిక్షకుల ద్వారా శిక్షణలు ప్రారంభించామని చెప్పారు. దీనిలో భాగంగా మాసోత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు, మే 21న విశాఖ బీచ్ రోడ్లో 500 మందితో ప్రాథమిక వేడుకులను ప్రారంభించి ఈ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పిం చేందుకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఆ రోజు నుంచి మండల, గ్రామ స్థాయిల్లో అవగా హన కార్యక్రమాలు, శిక్షణలు ఏర్పాటు చేస్తామ ని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. జూన్ 21న ప్రధాన కార్యక్రమ నిర్వహణకు సంబంధించి విధివిధానాలు ఖరారు అయిన వెంటనే పూర్తిస్థాయి చర్యలు చేపడతామని సీఎస్ కు వివరించారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి అక్కడ నుంచి విజయనగరం జిల్లా మీదుగా శ్రీకాకుళం వరకు సుమారు 5 లక్షల మందిని భాగస్వామ్యం చేస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.

కలెక్టరేట్ వీసీ హాలు నుంచి వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# విశాఖ లో జన సేన కు సొంత పార్టీ ఎమ్మెల్యే వెన్నుపోటు ,!?

- కూటమిలో రాజు కుంటున్న "కుంపటి" మాకు మేమే మీకు మీరే రెండు నెలల క్రితం కథనాన్ని ప్రచురించిన" పెన్ పవర్"
- కొరం లేక డిప్యూటీ మేయర్ ఉప ఎన్నిక వాయిదా
- టీడీపీ నేత తో కుమ్మక్కై డిప్యూటీ మేయర్ గా ఉషశ్రీ కాకుండా కుట్ర - బహిర్గతం
- ఉషశ్రీ పేరు ప్రకటిస్తే టీడీపీ బహిష్కరిస్తుందని అధిష్టానానికి తప్పుడు నివేదిక
- ఉషశ్రీ కాకుండా దల్లి గోవింద్ రెడ్డి పేరు ప్రకటించినా బహిష్కరించిన టీడీపీ






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 19:**డిప్యూటీ మేయర్ పదవి రేసులో నార్త్ నియోజకవర్గానికి చెందిన 43 వ వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ వైపు పార్టీ అధిష్టానం మొగ్గుచూపింది.డిప్యూటీ మేయర్ ఎన్నిక కోసం అనేక రాజకీయ సమీకరణలని పరిగణలోకి తీసుకుంది జనసేన అధిష్టానం. ఇప్పటిదాకా కొనసాగిన డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కాపు సామాజిక వర్గం కావడం, ఆస్థానాన్ని తిరిగి రీప్లేస్ చేస్తుండడంతో జనసేనకి వెన్నుదన్నుగా ఉంటున్న కాపు సామాజిక వర్గానికే ఆ పదవి ఇవ్వాలన్న ప్రతిపాదన పైనా ఆ పార్టీ ఆలోచన చేసింది. అదే సమయంలో కాపు సామాజిక స్వర్గం అనే కాకుండా, మహిళ కావడం, అంతర్జాతీయ బ్యాట్మెంటన్ క్రీడాకారురాలు కావడం,ఉన్నత విద్యావంతురాలతో పాటు ఆర్థికంగా స్థితి మంతులు కావడం, అవినీతికి ఆమడ దూరంలో సరికొత్త రాజకీయాలను చేస్తున్న ఉషశ్రీ అయితే భవిష్యత్తులో పార్టీకి అనుకూలంగా ఉంటుందన్న ఆలోచనాతో ఈ అంశాలను పార్టీ పరిశీలిస్తున్న క్రమంలోనే వంశీ టీడీపీ కి చెందిన ప్రణవ్ గోపాల్ తో కుమ్మక్కయ్యారు. నార్త్ నియోజకవర్గంలో టీడీపీ ఇన్చార్జి పదవి కోసం ప్రయత్నిస్తున్న ప్రణవ్ గోపాల్ వంశీ ల మధ్య అనేక అంశాలలో సారూప్యత, వ్యక్తిగత సాన్నిహిత్యం ఉంది. దీంతో నార్త్ నియోజకవర్గానికి చెందిన ఉషశ్రీ కి ఇప్పుడు డిప్యూటీ మేయర్ వస్తే భవిష్యత్తులో తనకు అవకాశం లేకుండా పోతుందని ప్రణవ్ గోపాల్ వంశీతో ఉన్న అత్యంత సాన్నిహిత్యంతో విపరీతమైన ఒత్తిడి తెచ్చి అనేక తప్పుడు కథనాలని సృష్టించి జనసేన అధిష్టానానికి పంపారు. వాటిలో ఒకటి జనసేన నుంచి మాత్రమే ఎన్నికైన అభ్యర్థిని డిప్యూటీ మేయర్ గా ఎంపిక చేయాలని, లేకపోతే టీడీపీ బాయ్ కట్ చేస్తుందని.

ఇక్కడే వంశీ చేసిన కుట్ర కోణం బయటపడింది.బాయ్ కట్ బూచి చూపి దల్లి గోవిందరెడ్డి పేరును ప్రకటించినా టీడీపీ హాజరు కాలేదు,డిప్యూటీ మేయర్ పదవి టీడీపీ కే ఇవ్వాలన్నది టీడీపీ డిమాండ్ కానీ, ఉషశ్రీ కి ఇవ్వకూడదని కాదని తేలిపోవడం తో వంశీ తన నిర్ణయాన్ని ఎలా సమర్ధించుకుంటారో చూడాలి

వాస్తవానికి అలాంటి పరిస్థితి ఉంటుందా? అలాంటి పరిస్థితే ఉంటే టీడీపీ కి మేయర్ పదవి వస్తుందా? అలాంటి నైతికత ఉంటే మేయర్ గా పీలా శ్రీనివాస్ కూడా ఎన్నిక అయ్యేవాడు కాదు టిడిపికి ఉన్న సభ్యులకు కంటే రెట్టింపు సంఖ్యలో అదనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చి మేయర్ కి ఓటు వేయబట్టే పీలా శ్రీనివాసరావు మేయర్ అయ్యారు.స్వయంగా గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దేవన్ రెడ్డి తమ్ముడు వంశి రెడ్డి లాంటి వాళ్లు కూడా ప్రత్యక్షంగా ఓటు వేయబట్టే మేయర్ ను టీడీపీ దక్కించుకుంది. అక్కడ లేని నైతికత ఇప్పుడు డిప్యూటీ మేయర్ కి ఎందుకు వస్తుందన్న లాజిక్ ను గుర్తించే శక్తి లేని మందబుద్ధి కల ఈ ఇద్దరు నేతలు గుర్తించలేకపోయారు.

జనసేనని బలహీనపరిచేందుకు చేసిన కుట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అక్కడినుంచి జనసేన చేరి సుశిక్షితులైన జన సైనికురాలుగా, వీర మహిళగా క్రమశిక్షణ తో పని చేస్తున్న ఉషశ్రీ.లాంటి మహిళకు డిప్యూటీ మేయరుగా అవకాశం ఇస్తే నగరవాసుల ఆదరణ పొందడమే కాకుండా పార్టీ అభ్యున్నతికి కూడా ఉపయోగపడుతుందని అధిష్టానం భావించి ఆమెకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని జిల్లా అధ్యక్షునిగా ఉన్న వంశీకి చెప్పే ప్రయత్నం చేసింది. అయితే వంశీ తప్పుడు నివేదికలు ఇచ్చి ఆమెకి ఇస్తే తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు బహిష్కరిస్తారని, ఆమె అభ్యర్థిత్వాన్ని తెలుగుదేశం వ్యతిరేకిస్తుందంటూ... తెలుగుదేశం అజెండాని జనసేనపై రుద్ది జనసేన భవిష్యత్తు ప్రస్థానాలపై విషం చిమ్మాడు. దీనిపై జనసేన ఒకసారి సమీక్షించుకుంటే మంచిది. డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరెడ్డి కి అవకాశం రావడం మంచిదేం పదవుల ఎంపికలో సాధారణంగా ఆశించే రాజకీయ, సామాజిక ప్రయోజనం లేకుండా , జన సేన నాయకత్వం కూడా ఎదగకుండా వంశీ తీసుకున్న ఈ కుట్ర పూరిత చర్య వల్ల నిజమైన కార్యకర్తలు సిగ్గు పడుతున్నారు. దల్లి గోవిందరెడ్డి కి చెందిన రెడ్డిక సామాజిక వర్గం ఓట్లు ఎలాగూ జనసేనకి ఎట్రాక్ట్ అవ్వవు. అదే సమయంలో ఉషశ్రీ తో ఎంపిక తో రాజకీయ, సామాజిక ప్రయోజనాలు మెండుగా ఉన్నా టీడీపీ నేతలతో కుమ్మక్కై వంశీ చేసిన కుట్ర రాజకీయం వల్ల విశాఖ లాంటి నగరానికి విద్యావంతులైన వాళ్ళని ఎంపిక చేసే అవకాశం కోల్పోయింది. తమ స్వార్థ రాజకీయాల కోసం వంశీ చేసిన అరాచకంపై కాపుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఒకసారి జనసేన అధిష్టానం క్షేత్రస్థాయిలో ఈ అంశాలని నిర్ధారించుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అసలు మేయర్ ఎన్నిక అంతా ముందుండి, జన సేన వాళ్ళతో సంతకాలు పెట్టించి టీడీపీ మేయర్ ను చేసిన వంశీ సొంత పార్టీ కార్పొరేటర్ ఉష శ్రీ విషయంలో టీడీపీ వాళ్ళు ఒప్పుకోవడం లేదంటూ చేసిన కుట్ర బహిర్గతం కావడం తో జన సేన పార్టీ ఈ అంశాన్ని ఎలా డీల్ చేస్తుందో అన్న ఆసక్తి నెలకొంది.

# టిడ్కో ఇల్లు అప్పగించేది ఎప్పుడో...?

కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్ : గత ఎనిమిది ఏళ్లుగా ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు అప్పగించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం పార్వతీపురం మండలం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ ను కలిసి టిడ్కో గృహాల సమస్యపై చర్చించారు. 2017లో అధికారంలో ఉన్న టిడిపి ప్రవేశపెట్టిన టిడ్కో గృహాలు ఇప్పటివరకు లబ్ధిదారులకు చేరలేదన్నారు. అప్పటి టిడిపి, తర్వాత వచ్చిన వైసిపి, ఇప్పటి కూటమి పాలకులు టిడ్కో గృహాల విషయంలో విఫలమయ్యారని ఆరోపించారు. సొంతింటి కల నెరవేరుతుందన్న ఆశ తో ఉన్న పార్వతీపురం, సాలూరు లబ్ధిదారులకు సొంతింటి కల నెరవేర్చాలన్నారు. పార్వతీపురానికి 1104, సాలూరు కు 1440 టిడ్కో గృహాలను మంజూరు చేశారన్నారు. వాటికోసం లబ్ధిదారుల నుండి కొంత మొత్తం డీడీలు రూపంలో లబ్ధిదారుని వాటా కూడా వసూలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మంజూరు చేసిన ఇళ్లలో కొన్ని రద్దు చేశారన్నారు. రద్దు చేసిన వారికి ఇప్పటివరకు డీడీలు చెల్లించలేదన్నారు. దీంతో వారు కూడా ఇల్లు కోసం ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. అలాగే పార్వతీపురంలోని టిడ్కో గృహాల నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందన్నారు. డ్రైన్లు, రక్షణ గోడలు, పైప్ లైన్ పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. సాలూరులో గృహాల సముదాయం నిర్లక్ష్యానికి గురైందన్నారు. తక్షణమే టిడ్కో గృహాలు విషయమై దృష్టి సారించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన



సబ్ కలెక్టర్ తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

:- కలెక్టరేట్ ఆవరణలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలిలి

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సబ్ కలెక్టర్ ను కోరారు. వివిధ పనుల నిమిత్తం కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు పబ్లిక్ టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్ కి వచ్చిన ప్రజల అవస్థలు వర్ణనాతీతమన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. దీనికి స్పందించిన సబ్ కలెక్టర్ తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## స్కానింగ్ సెంటర్లపై విస్తృత తనిఖీలు చేపట్టాలి

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి..**



**కురుపాం / పాలకొండ , మే 19 :** పాలకొండ డివిజన్ పరిధిలోని స్కానింగ్ కేంద్రాలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన పిదప వివరాలను వెల్లడించడం చట్టరీత్యా నేరమని అన్నారు. అటువంటి స్కానింగ్ సెంటర్లపై, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా సెంటర్ల లైసెన్సులను రద్దుచేయడం జరుగుతుందని హెచ్చరించారు. గర్భస్థ శిశువు స్థితిగతులు, సమస్యలు తెలుసుకునేందుకే స్కానింగులు చేయాలే తప్పా, వీటిని ఆసరాగా తీసుకుని గర్భస్థ శిశు వివరాలు వెల్లడించడం నేరమని పేర్కొన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ (పి.సి.పి.ఎన్.డి.టి) చట్టం అమలుపై డివిజనల్ స్థాయి సలహా మండలి సమావేశం పీఓ, ఐటీడీఏ అధ్యక్షతన ఆయన ఛాంబరులో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొండ డివిజన్ పరిధిలో 11 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, వాటిని ప్రతి మూడు నెలలకోసారి తనిఖీలు చేయాలని అన్నారు. అలాగే రికార్డులను పక్కాగా నిర్వహించాలని, సీసీ కెమెరాలు కచ్చితంగా వుండాలని తెలిపారు. ఫీజుల వివరాలు అందరికీ కనిపించేలా బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. సమాజంలో ఆడ, మగ శిశువులిద్దరూ సమానమేనని, ఆడ శిశువుల పట్ల వివక్ష ఉండరాదని వివరించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమనే విషయాన్ని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని, ఆడ శిశువుల పట్ల వివక్ష లేకుండా సమాజంలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా జూనియర్ కళాశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలు ఉండవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. కె.విజయ పార్వతి, సీతంపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్

డా. బి.శ్రీనివాసరావు, పాలకొండ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డా. కె.చిరంజీవి, గైనికాలజిస్ట్ డా. ఆర్.భారతి, చిన్నపిల్లల వైద్యులు డా. రవీంద్ర కుమార్, లీగల్ అడ్వైజర్ వై.లక్ష్మ్యు నాయుడు, సామాజిక కార్యకర్త పి.బాలరాజు, డెమోలు వై.యోగీశ్వర రెడ్డి, వి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజెఎఫ్ అనంతగిరి మండల కమిటీ ఎన్నిక




**అనంత గిరి పెన్ పవర్ మే 19.** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ స్థానిక అనంతగిరి మండల నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. అనంతగిరి ఏపీడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడుగా స్వాభి అప్పలరాజు, కార్యదర్శిగా ఆర్ లక్ష్మణ్, కోశాధికారిగా జి రామ్మూర్తి, కమిటీ సభ్యులుగా దీసరి బుద్ధ రాజు, పి త్రినాథ్, ఎస్. గోపి, జె సింహాద్రి, సింహాద్రి దొర, బి. నాగేష్, జె రామన్న సీతారాం, సోకెల కన్నబాబు, బిడ్డ మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం అందజేశారు. నూతనంగా ఎన్నికైన అనంతగిరి మండల అధ్యక్షుడు స్వాబి అప్పలరాజు మాట్లాడారు ఒకే తాటిపై నడిచి పత్రిక విలువలను కాపాడి మండలంలో నూతనంగా ఎన్నికైన ఏపీ డబ్ల్యూ జెఎఫ్ సభ్యుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండల అధ్యక్ష కార్యదర్శులు బిమిడి త్రినాథ్, వంతల డేవిడ్, ప్రధాన కార్యదర్శి కిల్లో సింహాచలం, కోశాధికారి కొర్రా సింహాద్రి,సహాయక కార్యదర్శి రామనాయుడు, కిల్లో రామన్న తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు చోడవరంలో ప్రారంభం



**చోడవరం పెన్ పవర్ మే 19:**పిల్లల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ సౌజన్యంతో చోడవరంలో వేసవి శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరాన్ని అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ బి ఉమామహేశ్వరావు ప్రారంభించారు. మొదటి రోజు సుడుకో, పజిల్, క్యూబ్ అంశాలతో పాటు వివిధ రకాల మైండ్ గేమ్స్ ని ఆడించటం జరిగింది. క్యాంపు నిర్వాహకులుగా కె గోవింద మాస్టారు వ్యవహరించగా మొదటి రోజు రిసోర్స్ పర్సన్ గా ఎం వెంకట్రావు సుడుకో మాస్టర్ మరియు పెద్ద సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు. పరీక్షలు పూర్తిచేసుకుని వేసవిలో పిల్లలు టీవీలు మొబైల్స్ కు బానిసలు కాకుండా ఇటువంటి సమ్మర్ క్యాంప్స్ ను నిర్వహించడం ద్వారా పిల్లల్లో మరింత సృజనాత్మకతను పెంపొందించడానికి ఉపయోగపడతాయని అందుకోసమే ఈ సమ్మర్ క్యాంప్స్ ని చోడవరంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాత్రికేయులంటే అంత చులకన చంద్రబాబు

- జర్నలిస్టు సాధిక్ కు వాసుపల్లి రూ.5000 ఆర్థిక సాయం
- పాత్రికేయుల హామీలు పాతరేసిన కూటమి ప్రభుత్వం
- పదవుల వ్యామోహంతో కోల్డ్ వార్ లో కూటమి నేతలు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 19** :అధికార దాహంతో కొట్టుమిట్టాడుతున్న కూటమి ప్రభుత్వం జర్నలిస్టులు అంటే అంత చులకన భావన తగదని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ దుయ్యబట్టారు. ఆసీ లమెట్ట కార్యాలయంలో సోమవారం ఉదయం లిపాత్రికేయుడు సాదిక్ భార్య ఎండి రషీదా బేగం మెడికల్ ఖర్చులకు రూ. 5000ల నగదును వాసుపల్లి గణేష్ కుమార్ అందజేశారు. గైనిక్ సమస్యతో బాధపడుతున్న ఆమెకు మెడికల్ ఖర్చులకు అందజేసి పాత్రికేయుడికి అండగా నిలిచారులిఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగ న్మోహన్ రెడ్డి అక్రిడేషన్ల మంజూరు చేసి, ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కూడా చేశారన్నా రు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆగిపోయిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు తిరిగి వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వచ్చిన వెంటనే మళ్లీ న్యాయం చేస్తామని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. చంద్రబాబు గతంలో పాత్రికేయులను మోసం చేసిన మాదిరిగా నేడు అధికారంలో కూడా అదే పందాలో చులకనగా చూస్తున్నారని ఆరోపించా రు. అధికారం చేపట్టి దాదాపు ఏడాది అవుతు న్నప్పటికీ కనీసం జర్నలిస్టులకు అక్రిడేషన్లు కూడా ఇవ్వలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఏ వర్గానికి కూడా న్యాయం చేయ కపోగా జీవీఎంసీ మేయర్ డిప్యూటీ మేయర్ పదవుల కోసం తెలుగు తమ్ముళ్లు, జనసేన నేతలు మధ్య కోల్డ్ వార్ నడుస్తోంద న్నారు. పదవుల కోసమే తప్ప ప్రజల సమస్యలు పట్టని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు తీరు మార్చు కోకపోతే ప్రజలు త్వరలో గుణపాఠం చెబుతా రని హెచ్చరించారు. సుపరిపాలన అంటే జగన్మో హన్ రెడ్డిని చూసి నేర్చుకోవాలని వాసుపల్లి హితవు పలికారు. ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి అక్రిడేషన్లు, హెల్త్ కార్డులుతో పాటు వారి పిల్లలకు ఉచిత కార్పొ రేట్ విద్య, లైఫ్ ఇన్సూరెన్సులు, సీనియర్ పాత్రికేయులకు పెన్షన్లు, అందజేసి అండగా నిలవాలని వాసుపల్లి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో 27వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు సర్వేశ్వర్ రెడ్డి, చింతకాయల వాసు, చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాన్ని మరింత పేదవాన్ని చేసే కూటమి ప్రభుత్వం

- అభివృద్ధి అమరావతి.. పేద బతుకులు అధోగతి ఇదేనా చంద్రబాబు నీ నీతి
- పసలేని పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం శూన్యం
- అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 19** :పేదవాన్ని మరింత పేదవాన్ని చేసే కూటమి ప్రభుత్వ ఆలోచన విధానం మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనీ మాజీ ఎమ్మెల్యే , దక్షణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ హెచ్చరించారు. దశమంతల మాణిక్యాలరావు దశమంతల వేణుగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పాతపట్నం లో గల శ్రీ స్వయంభు కాశీ విశ్వేశ్వర శివ పంచాయతన దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసుపల్లి పాల్గొని భక్తులకు అన్న వితరణ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమగల కాశీ విశ్వేశ్వర ఆలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తనని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకి వాసుపల్లి కృతజ్ఞతలు తెలియజేశారు, పేదలకు విద్యా వైద్యంతో పాటు సంక్షేమం, అభివృద్ధి ఎంతో ప్రధానమైనది అన్నారు. కానీ అబద్ధాల హామీతో అందలం ఎక్కిన కూటమి ప్రభుత్వం తన చేతకాని పాలనను రుజువు చేసుకుందన్నా రు. పవన్ కళ్యాణ్ పై నమ్మకం పెట్టుకున్న వారికి పాలనలో పసలేదని తేలిపోయింది అన్నారు. ఇక చంద్రబాబు తన దుర్బుద్ధి మార్చుకోకుండా కేవలం అమరావతిలో తన వర్గాలకు అభివృద్ధి చేసుకోవడానికి మాత్రమే పనిచేస్తున్నారన్నారు. ఇక రాష్ట్రంలో కూటమి నేతలు పదవుల కోసం తప్ప ప్రజల కోసం పనిచేయడం లేదని వాసుప ల్లి విమర్శించారు. అభివృద్ధి అమరావతిలో పెడుతున్న చంద్రబాబు పేద ప్రజల బతుకులు అధోగతి పాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ వార్డ్ అధ్యక్షు లు నీలపు సర్వేశ్వర్ రెడ్డి, పీతల వాసు, ముత్తా బత్తుల రమేష్, సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవితేజ, జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు వడ్డది దిలీప్, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, సౌత్ సంస్కృత విభాగం అధ్యక్షులు సూర్య నాయు డు, సింహాచలం దేవస్థానం మాజీ ధర్మకర్త దశ మంతల రామలక్ష్మి, రాము,గుడి ధర్మకర్తలు, సభ్యులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని స్వామివారి మహాభిషేకం





**గాజువాక:** పెన్ పవర్,మే19 జీవీఎంసీ 65 వ వార్డు బానోజీ తోట వాంబే కాలనీలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి పుట్టినరోజు సందర్భంగా ప్రతి నెల నిర్వహించే జన్మదిన వేడుకలు అంగరంగ వైభవముగా ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వములో భక్తుల నడుమ ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ సేవకులు ఆలయ పోషకులు పాల్గొన్నారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం లో వెలసిన ఆలయం వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం. స్వామివారిని ఏడు వారాలు తలచిన కోరిన వారికి కోర్కెలు తీరుతాయని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో మిత్తన అప్పల రెడ్డి, లక్ష్మి దంపతులు పెంటకోట రాజు, ఆడారి సూరిబాబు, గోరుసు రామలక్ష్మి,కొవిరి జానకి,నాగమణి, బొబ్బిలి స్వాతి, పందూరి సత్యవతి, హిమాజ,శ్రీలక్ష్మి, చాముండేశ్వరి, ఆర్ .లత,గవర లక్ష్మి, దేవి టీచర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రహదారిపై వాహనదారులు అజాగ్రత్త ప్రయాణం చేయకండి

**అల్లూరిజిల్లా అదనపు యస్పి నవజ్యోతి మిశ్రా**

**చింతపల్లి పెన్ పవర్ మే 19:-** చింతపల్లి ఏ ఎస్ పి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో జాతీయ రహదారి పనులు జరుగుతున్నందున వాహన దారులు అప్రమత్తంగాడ్రైవింగ్ చేయాలిరొరింతాడ వద్ద ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని ఆర్టిసి బస్సు ఢీకొట్టడంతో, జీకే వీధి మండలం పెంటపాడు గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ నల్లల చందర్రావు మృతి చెంది,భార్య కృష్ణవేణి మరో బాబుకి తీవ్ర గాయాలుపాలయ్యారు.ఈనేపథ్యంలో చింతపల్లి ఏ.ఎస్.పి నవజ్యోతి మిశ్రా హైవే రోడ్ల పనులు నిర్మాణ సూపర్వైజర్ తిలక్ తో హైవే నిర్మాణ పనులు జరుగుతుందడంతో ప్రమాదాలు నివారణకై తగు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారుఅలాగే వర్షాకాలంలో వాహన దారులు పలు జాగ్రత్తలు తీసుకొని వాహనాలు సురక్షితంగా నడపాలని, ఇటీవల అకస్మాత్తుగా కురిసే భారీ వర్షాలకు కారణంగా రోడ్డు జారుడు ప్రభావం కారణంగా జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది, నెమ్మదిగా నడపవలెను, వర్షం వచ్చేటప్పుడు ఇద్దరు కంటే ఎక్కువగా ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయరాదని తెలిపారు,వాహనాలు దారులు ప్రధానంగా మద్యం సేవించి నడపరాదని,త్రిబుల్ డ్రైవింగ్,చేయరాదని,ఎలిమెంట్ తప్పనిసరిగా ధరించాలని, పరిమితకు మించి స్పీడ్ డ్రైవింగ్ చేయరాదని, అలాగే డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ లోమాట్లాడకూడదని, మీడియాద్వారాతెలియపరిచారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి సీఐ వినోద్ బాబు పాల్గొన్నారు.



# పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్నుకు అత్యంత ప్రాధాన్యత

- జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారు లతో మాట్లాడి సమస్య పూర్వాపరాలు తెలు సుకొని
- 1100 డబల్ వన్ డబల్ జీరో) కి అర్జీ స్థితి తెలుసుకునేందుకు నేరుగా కాల్ చేయవచ్చులి
- అర్జీలు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చులి
- అధికారుల సమక్షంలోనే అర్జీదారులతో ఫోన్ ద్వారా మాట్లాడనున్న జిల్లా కలెక్టర్.
- అర్జీలు వచ్చిన 24 గంటలలోపు విచారణ చేపట్టి పునరావృతం కాని విధంగా అధికా రులు పరిష్కరించాలి.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్ర మంలో 225 విజ్ఞప్తులు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 19 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు. జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి వినతులు స్వీక రించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టా లని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థా యి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులతో సమీక్ష సమావేశం. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో స్వయంగా అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లాలో గ్రామ సభలలో దరఖాస్తుదారులు సమర్పించిన అర్జీలు మరల రీ-ఓపెన్ కావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచా రాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావు లేని విధంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టా లన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు మండల కార్యాలయాలలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంతో పాటుగా అర్జీదా రులు వారి యొక్క అర్జీలు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీలకు సంబం ధించిన స్థితి, దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు లి1100 డబల్ వన్ డబల్ జీరో కి నేరుగా కాల్ చేయ వచ్చని కలెక్టర్ తెలిపారు,వచ్చే సోమవారం పిజిఆర్ఎస్ సందర్భంగా అధికారుల సమక్షం లోనే అర్జీదారులతో ఫోన్ ద్వారా మాట్లాడనున్న జిల్లా కలెక్టర్..పిజిఆర్ఎస్ సందర్భంగా అధికారుల సమక్షంలోనే అర్జీదారులతో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడతానని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీ పరిష్కారానికై అధికారులు స్వయంగా ఫోన్ చేసి తీసుకున్న చర్యల గురించి అర్జీదారులతో చర్చిస్తానని అన్నారు. అధికారులు అర్జీదారుని అర్జీ పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 225 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 91 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 18, జీవీఎంసీ సంబంధించి 51 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 65 వినతులు వచ్చాయి.

వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

## బాధితుల సమస్యలను చట్టపరిధిలో తక్షణమే పరిష్కరించాలి

- విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, మే 19.** :విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆదేశాలతో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మే 19, సోమవారం నాడు నిర్వహించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి అదనపు ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికాతులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియ న్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీగారు 35 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించి న ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 12, కుటుంబ కలహాలకు సంబంధించినవి 6, మోసాలకు పాల్పడినట్లు 3,

ఇతర అంశాలకు సంబంధించినవి 14 ఫిర్యా దులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారు లు ఫిర్యాదు అంశాలనుపరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధి కారులను అదనపు ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫి ర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివే దిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి

పంపాలని సంబంధిత పోలీసు అధికారులను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, డిసిఆర్బి సిఐ బి.సుధా కర్, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ అధిష్టానం ఆదేశాలను గౌరవిస్తూ అధిష్టాన నిర్ణయమే శిరోధార్యము

- జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షుకు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- జనసేన పార్టీ శ్రేణులు పార్టీ నాయకత్వం ఆదేశా లు పాటిస్తూ ఎల్లప్పుడూ ఏకతాటి పై ఉంటుంది
- పార్టీ అబివృద్ధికి, అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు
- పార్టీ అధినేత, డిప్యూటీ సీ.ఎం.పవన్ కళ్యాణ్ నిర్ణయమే ఫైనల్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 19** :విశాఖ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరెడ్డి ని ప్రకటించిన నేపద్యంలో 43 వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ , డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే వంశీని కలిశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నలుగురితో కూడిన సభ్యులను డిప్యూటీ మేయర్ గా పరిశీలినలో తీసుకొని, వారిలో ఫైనల్ గా ఇద్దరిలో ఒకరిని అధిష్టానం షీల్డ్ కవర్ లో పంపించారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పార్టీ అధిష్టానం ఆదేశాలను గౌరవిస్తూ, పార్టీ నిర్ణయం శిరోధార్యంగా , పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి కి 43 వార్డ్ కార్పొరేటర్ ఉషశ్రీ శుభాకాంక్షలు తెలిపారు..



## శ్రీ స్వామివారిని దర్శించుకున్న అన్నవరం ఈవో



**సింహాచలం, పెన్ పవర్, మే 19 :** శ్రీ వరహాల లక్ష్మీ నరసింహ స్వామిని అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సుబ్బారావు దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి నక్కాన ఆనంద్ కుమార్, పి ఆర్ ఓ నాయుడు సాదర స్వాగతం పలికి ముందుగా కప్పస్తం మాలింగనము, తదుపరి స్వామివారి దర్శనము, అనంతరము వేదపండితులచే వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. డిఈఓ రాధా స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 ఫిర్యాదులు



**సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశాలు**

**అనకాపల్లి, పెన్ పవర్, మే 19 :** జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు మొత్తం 40 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ వివాదాలు మరియు చీటింగ్ తదితర అంశాలు ఉన్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే ఈ వేదికలో జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా స్వయంగా హాజరై, ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే విచారణ చేపట్టి చట్టపరమైన పరిష్కారం అందించాలని సూచించారు. "ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిష్కరించడానికి



పోలీసు శాఖ కట్టుబడి ఉంది. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామ ని ఎస్పీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్పై వెంకన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కామ్రేడ్స్ సుందరయ్య గారి స్పూర్తితో మరిన్ని పోరాటాలు



**చోడవడం పెన్ పవర్ మే 19:** అనకాపల్లి జిల్లా రావికమతం మండల కేంద్రంతో పాటు. అజయ్యపురం. రావికమతం కేంద్రాల్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి సభలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ గిరిజన ప్రాంతాల్లో సాగులో ఉన్న గిరిజనులను అక్రమ దారులుగా పేరు పెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు స్థానిక రెవిన్యూ అధికారులు కుమ్మక్కవి గిరిజన భూముల నుండి వెళ్లగొడుతున్నారు. మరోవైపు మైనింగ్ మాఫియా గిరిజన ప్రాంతాల్లో భూములు ఎన్ని మైనింగ్ కంపెనీ స్వాధీనం చేసుకొని వ్యాపారం చేస్తున్నారు. మరోవైపు గిరిజన గ్రామాలకి రోడ్డు సౌకర్యం లేక. కరెంటు మంచినీరు సౌకర్యాల కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలని సుందరయ్య స్పూర్తితో మరో పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పాంగి చంద్రయ్య. కెవిపిఎస్ నాయకులు చెవిటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

## పుచ్చలపల్లి సుందరయ్య కు ఘన నివాళి,

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు.



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మే 19 :**కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా పరవాడ ఊర చెరువు ఉపాధి హామీ కార్మికులు వద్ద సుందరయ్య చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్య దర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత వీర తెలంగాణ సాయుధ పోరాటయోధుడు స్వతంత్ర భారత పార్లమెంట్లో మొదటి ప్రతిపక్ష నాయకుడిగా సిపిఎం అఖిలభారత ప్రధాన మొట్టమొదటి ప్రధాన కార్యదర్శిగా కష్టజీవుల కోసం నిరంతరం పోరాడి తన జీవితాన్నే ప్రజలకు అంకితం చేసిన కమ్యూనిస్టు గాంధీగా గుర్తింపు పొందారు. నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆయన ఆశయ సాధన కోసం ప్రజా సమస్యలపై ప్రజలు ను ఐక్యం చేసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గని శెట్టి సత్యనారాయణ, రమణమ్మ, పార్వతి, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేట ఎస్ఐగా ఏ. సూర్యనారాయణ బాధ్యతలు స్వీకరణ




**అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం, పెన్ పవర్, మే 19 :**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలోని పోలీస్ స్టేషన్కు బదిలీపై వచ్చిన ఏ. సూర్యనారాయణ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన చోడవరం మరియు కె.డి.పేట ప్రాంతాల్లో విధులు నిర్వహించగా, ఆ తరువాత పాడేరు ప్రాంతంలో సేవలందించారు. తాజాగా హుకుంపేటకు బదిలీపై వచ్చి, ఎస్ఐగా పదవిని చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలికారు. సూర్యనారాయణను అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన కృషి కొనిసాగేలా అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అంకితభావంతో పనిచేస్తానని ఆయన అన్నారుద

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన సర్పంచ్. సమ్మెడ పూర్ణిమ



**హుకుంపేట పెన్ పవర్ మే19** హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ దిగుడు పుట్టు గ్రామం లో ఉపాధి హామీ పథకం పనులును స్థానిక సర్పంచ్ సమిడ పూర్ణిమ పరిశీలించారు. ఉపాధి హామీ పనులుకు చాలా మంది కూలీలు వెళ్తున్నప్పటి బ్యాంకు అనుసంధానంలు మరియు ఆధార్ అప్డేట్ అవ్వక పోవడం వలన కూలీల కు అకౌంట్ లో డబ్బులు పడడం లేదు అని కావున, అందరు ఆధార్ అప్డేట్ లు బ్యాంకుకు అనుసంధానం చేయించుకోవాలని, ల్యాండ్ లెవెలింగ్ పనులు ఇతర పనులు కావాలంటే ఫీల్డ్ అసిస్టెంట్ ని సంప్రదించాలని,ఆమె తెలిపారు ప్రతి ఒక్కరు పనికి వెళ్లిన వెంటనే మస్టర్ వేయించుకోవాలని ఏమైనా సమస్య లు ఉంటే తన ద్రుష్టి కి తీసుకొని రావాలి అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, మేటు రాజారావు మరియు ఉపాధి కూలీలు. పాల్గొన్నారు...

# మహానాడు ను విజయవంతం చేయండి

- జిల్లా టిడిపి అధ్యక్షుడు గండి బాబ్జి



**విశాఖ దక్షిణం ,పెన్ పవర్, మే 19 :**ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు మహానాడు గొప్ప వేదిక అని రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయి ల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. ఉత్తర నియోజకవర్గం మహానాడుని జిల్లా తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి స్వర్గీయ ఎన్టీ రామారావు నిర్వహించిన మహానాడు ను నేటి వరకు కూడా రెండేళ్లకు ఒకసారి నిర్వహించడం ఆనవాయితీగా వస్తుం దని అన్నారు. ప్రతి సంవత్సరం మే నెల 27 28 29 తేదీలలో నిర్వహించే మహానాడు కి ముం దు శాసనసభ నియోజకవర్గాల వారికి పార్లమెం టు నియోజకవర్గాల వారీగా ఆయా నియోజ కవర్గాలలో నిర్వహించి కార్యకర్తల ద్వారా సమస్యలను తెలుసుకొని తీర్మానం చేసి పార్టీ అధిష్టానానికి పంపించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రపార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, కార్యదర్శి లోడగల కృష్ణ, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు వెల్లంకి భరత్, జిల్లా నాయకులు పైలా ముత్యాల నాయుడు, గొంప సత్యనారాయణ, బొడ్డేటి మోహన్, రాజమండ్రి నారాయణ, ఈతలపాక సుజాత, కోట నరేష్, బొడ్డేపల్లి లలిత,పి జయరాజ్ జాన్, సనపల వరప్రసాద్, కోయిలడా వెంకటేష్ , ఎన్ అప్పారావు, అనసూరి మధు, కుట్టా కార్తీక్, జి సనపల కిర్తి, గొంప ధర్మ , నమ్మి రవికుమార్, పుక్కాల పైడికొండ, మధుసూదన్ రావు,ఆదినారాయణ , మూల అప్పారావు, జనార్ధన్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి


- పేదలపోరాటమేసుందరయ్యకు నిజమైన నివాళి
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్నయ్య పడాల్



**చింతపల్లి పెన్ పవర్ మే 19:-** చింతపల్లి మండల కేంద్రంలో సోమవారం కార్మిక కర్షక దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో గొప్ప విప్లవకారుడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నయ్య పడాల్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చిన్నయ్య పడాల్, సుందరయ్య జీవితమంతా పేదల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం అంకితమై ఉన్నదని తెలిపారు. స్వాతంత్ర్యం తర్వాత పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష నేతగా సైకిల్ పై పార్లమెంట్‌కు వెళ్లిన ఘనత ఆయనదని, ఈ త్యాగమూర్తి జీవితం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. అలాగే మండల కేంద్రాల్లో స్థిరపడిన గిరిజనులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు భూములపై సాగు చేస్తున్న గిరిజనులకు ఇప్పటికీ పట్టాలు మంజూరుకాని పరిస్థితి ఉందని, దీనిపై ప్రభుత్వాన్ని కదిలించేందుకు పెద్ద ఉద్యమానికి సిద్ధమవుతున్నట్టు తెలిపారు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 3 కు చట్టబద్ధత కల్పించేంతవరకు పోరాటం కొనసాగుతుందని చెప్పారు. 1/70 సంరక్షిత గిరిజన ప్రాంతాల్లో టూరిజం పేరుతో జరుగుతున్న భూదోపిడిని అడ్డుకునేందుకు కూడా సిపిఎం పార్టీ ఉద్యమించనున్నదని వివరించారు. ఏజెన్సీలో కార్పొరేట్ శక్తుల కన్ను పడిందని, అడవుల రక్షణకు గిరిజనులను ఐక్యంగా పోరాటానికి సిద్ధం చేయనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జికెవి మండల నాయకుడు గడుతూరి సత్యనారాయణ, అప్పల నరస, సత్యవతి, భవాని, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ లోని కాంట్రాక్టు కార్మికులకువై ఎస్ ఆర్ సి పి మద్దతు- మాజీ ఎమ్మెల్యే తిప్పల



**గాజువాక:పెన్ పవర్ ,మే 19**
టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో మాజీ ఎంఎల్ఏ తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ
పోరాటాలతో, ప్రాణ త్యాగలతో సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించు కోవాలిసిన భాధ్యత అందరి పైన ఉందన్నారు .
నిర్వాసితులు నుండి 26 వేల ఎకరాల భూములను తీసుకున్న ప్రభుత్వం,16500 మంది కి ఆర్ కార్డులు ఇచ్చి అందులో 8 వేల మందికే ప్లాంట్ లో ఉపాధి కల్పించిన యాజమాన్యం వైఖరిని నేటికీ 8 వేల 5 వందల మందికి ఉపాధి కల్పించలేదని దుయ్యబట్టారు. వై సి పి ఏకైక ఆశయం నిర్వాసితులకు న్యాయం జరిగేలా పోరాటాలకు సైతం సిద్దం అన్నారు . కూటమి నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రధాని మోడీ తో మాట్లాడి స్టీల్ ప్లాంటను కాపాడాలి. అన్నారు . నిర్వాసీత కాంట్రాక్టు కార్మికుల ను విధుల నుండి తొలగించడం ,శాశ్వత ఉద్యోగులను వి ఆర్ ఎస్ పేరుతో ఇంటికి పంపిం చడం వంటి చర్యలు మానుకోవాలన్నారు . స్థానిక శాసన సభ్యులు స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు కృషిచెయ్యాల్సిన బాధ్యత వుందని,మొదటి నుండి వై ఎస్ ఆర్ సి పి విశాఖ స్టీల్ కార్మికులకు మద్దతు గానే వున్నాం అని ,మే 20 తేదీన కాంట్రాక్టు కార్మికులు చేయ బోయే నిరవదిక సమ్మెకు పూర్తి మద్దతు ను ఇస్తున్నామని అన్నారు .
సమావేశంలో గాజువాక వై సి పి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, పల్లా చిన తల్లి, పరదేశీ, ధర్మాల శ్రీనివాసు రావు, శిరట్ల వాసు, శంకరనారాయణ, డి వి రమణ, బొడ్డ గోవింద, పూర్ణ,కోమటి శ్రీను, చిత్రాడ రమణ తదితరులు పాలుగొన్నారు .

# అంతర్రాష్ట్ర రహదారి గోతులను పూడిపిస్తున్న ఏఎస్పి

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్ వి నగర్ నుండి లంకపాకల వరకు గల అంతర్ రాష్ట్ర రహదారిలో ఏర్పడిన భారీ గుంతలను పూడ్చటానికి పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుంది. సోమవారం చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా పర్యవేక్షణలో జీకే వీధి సీఐ వరప్రసాద్ దగ్గరుండి అంతర్ రాష్ట్ర రహదారిలో ఏర్పడిన గోతులను పూడిపించారు. ఈ సందర్భంగా సిఐ వరప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆర్ వి నగర్ నుంచి లంక పాకల వరకు రోడ్డు అధ్వానంగా ఉందని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఈ విషయాన్ని పరిగణలోనికి తీసుకొని పోలీస్ శాఖ బాధ్యత తీసుకొని చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా ఆధ్వర్యంలో కొంతమేరకైనా రోడ్డును మెరుగుపరచాలనే ఉద్దేశంతో గోతులను పూడ్చే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వాతావరణం అనుకూలించినట్లయితే లంకపాకల వరకు గల రోడ్డులో ఏర్పడ్డ పెద్ద పెద్ద గోతులను పూడ్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి దగ్గరుండి పర్యవేక్షించిన ఏఎస్పీ నవజ్యోతి మిశ్రాకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి ఎస్సై అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు. పోలీస్ శాఖ దగ్గరుండి గోతులను పూడ్చిపెట్టిస్తుండటంతో వాహనదారులు ప్రయాణికులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# కార్మికుల ప్రయోజనాల కోసం ప్రాణత్యాగానికి కైనా సిద్ధం పిసిసి చీఫ్

- విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి కాంగ్రెస్ పార్టీ అల్టిమేటం
- తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి
- మే 21 నుంచి స్టీల్ ప్లాంట్ ఎదుట ఏపీ సి సి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆమరణ దీక్ష




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ ,విశాఖపట్నం మే 19 :**విశాఖ ఉక్కు యాజమాన్యాని నిరంకుశ ధోరణి.డిమాండ్ల సాధనపై రేపటి నుంచి కార్మికులు సమ్మె బాట పడుతుంటే కనీసం దిద్దుబాటు చర్యలకు దిక్కులేదు.కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్న కనికరం లేదు.దిక్కున్న చోట చెప్పుకోండనే తీరున యాజమా న్యం వ్యవహరిస్తోంది.ఇప్పటికే 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట గొట్టిన యాజమాన్యం. మరో 3 వేల మందిని రోడ్డున పడేసేందుకు కుట్రలు చేయడం దుర్మా ర్గం.అన్యాయాన్ని ప్రశ్నించిన కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణం.కాంగ్రెస్ పార్టీ పక్షాన విశాఖ స్టీల్ ప్లాంట్ యాజ మాన్యానికి అల్టిమేటం ఇస్తున్నాం. మే 20 లోగా తొలగించి న 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలి.రెగ్యులర్ ఉద్యో గులకు 8 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనా లను తక్షణం చెల్లించాలి. 2021 జనవరిలో తీసుకు న్న స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి.స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేస్తున్నట్లు ప్రకటన చేయా లి. లేకుంటే రేపటి నుంచి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా, మే 21 నుంచి స్టీల్ ప్లాంట్ బయటే "ఆమరణ దీక్ష" కు దిగు తాం. ఆంధ్రుల హక్కు – విశాఖ ఉక్కు స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం, కార్మికుల ప్రయోజనాల కోసం ప్రాణత్యా గానికైనా సిద్ధం.

# జీవీఎంసీ పార్క్ స్థలాలను కాపాడండి



- జిల్లా కలెక్టర్ కు సామాజిక కార్యకర్త రజిని వినతి

**భీమిలి, పెన్ పవర్, మే 19 :**జీవీఎంసీ జోన్ -2, మధురవాడలోని ప్రభుత్వ పార్కు స్థలాలు కబ్జాకు గురై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని కాపాడాల్సిందిగా సామాజిక కార్యకర్త చేకూరి రజిని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఏడవ వార్డు బొట్టవానిపాలెంలో ఈడబ్ల్యూఎస్ లేఅవుట్, స్వతంత్ర నగర్ లో సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం గతంలో జీవీఎంసీ పార్కు అభివృద్ధి చేసిందన్నారు. పార్కులోని 150 గజాల స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆలయం పేరుతో కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై ఈ నెల ఐదున జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం జరిగిందని వెల్లడించారు. కానీ నేటి వరకు అక్రమ నిర్మాణాలపై ఇటువంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. అదే విధంగా ఏడో వార్డులోని కళానగర్ లో గల జీవీఎంసీ కృష్ణ నగర్ పార్కును కూడా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. స్వతంత్ర నగర్ లోని బ్రహ్మంగారి గుడి ఎదురుగా గల మరో జీవీఎంసీ పార్కు స్థలాన్ని కూడా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారన్నారు. వీటికి అనధికారికంగా కరెంటు మీటర్లను కూడా వేసేశారని వెల్లడించారు. కబ్జాలను అరికట్టి ప్రభుత్వ పార్కు స్థలాలను కాపాడాల్సిన అక్కడి జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ఆక్రమణదారులకు మద్దతుగా వాటికి శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వీటిపై జిల్లా కలెక్టర్, జీవీఎంసీ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని పార్కులను కాపాడాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

# అనకాపల్లి నియోజకవర్గం అనకాపల్లి పట్టణం, సత్యలక్ష్మీ గ్రాండ్ హల్ లో నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమం





**చోడవరం పెన్ పవర్ మే 19:** రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %d% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్నికల సంఘం మరియు పత్రికా సమావేశాలు సమన్వయకర్త దాడి వీరభద్రరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు పాల్గొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాతయ్య బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముక. దేశంలోనే కోటికి పైగా సభ్యత్వాలతో టీడీపీ చరిత్ర సృష్టించింది. టీడీపీ శ్రేణులందరి సమిష్టి కృషితోనే కూటమి ఘన విజయం. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు గౌరవం లభిస్తుంది. అనంతరం పహల్గాం ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతులకు, అమరవీరులకు మరియు ఇటీవల స్వర్గస్తులైన టీడీపీ శ్రేణులకు నివాళులు అర్పించారు. నూతన కమిటీలలో యువతకు, మహిళలకు పెద్దపీట వేయటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# స్పెషల్ డీఎస్సీపై క్యాబినెట్ లో తీర్మానం చేయాలి

- 5వ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలన్ని ఆదివాసీలతోనే భర్తీ చేయాలి.
- ఆదివాసి డీఎస్సీ అభ్యర్థుల కమిటీ కో-కన్వీనర్ రెయ్యల నాగభూషణం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 19.**మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులను మినహాయించి ప్రత్యేక డీఎస్సీ ద్వారా నూరు శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసిలతోనే భర్తీ చేసేలా నేడు నిర్వహించే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి తీర్మానం చేయాలని ఆదివాసి డీఎస్సీ అభ్యర్థుల కమిటీ కో-కన్వీనర్ రెయ్యల నాగభూషణం రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఆరు శాతం అమలైతే కేవలం 980 పోస్టులు మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదివాసిలకు దక్కుతుందని, ఇందులో 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసిలకు కేటాయించాల్సిన సుమారు 3వేల ఉపాధ్యాయ పోస్టులు స్థానిక నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోతామని దీంతో తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల మెగా డిఎస్సిలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగేలా ఉందన్నారు. ఆదివాసీల డిమాండ్లపై పలు దఫాలుగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పెషల్ డిఎస్సిపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎస్సి సాధనకై చేపట్టిన రైల్ రోకో కార్యక్రమం సైతం ప్రభుత్వం హామీతో తాత్కాలికంగా వాయిదా వేసామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పునరాలోచించి ఇచ్చిన హామీ ప్రకారం నేడు నిర్వహించే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆదివాసీలకు అనుకూలంగా నిర్ణయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కోరారు. అప్పటికి స్పెషల్ డీఎస్సీపై స్పష్టత ప్రకటించకపోతే ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21న భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ముమ్మరం మరింత ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

# అన్నదాత సుఖీభవ కు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

మండల వ్యవసాయ శాఖ అధికారి టి.మధుసూదన్ రావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 19:** అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతులు అర్హులుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి తుచ్చ మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 17608 మంది రైతులు ఉన్నారని ఇప్పటివరకు సగం మందికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు కావాలంటే తప్పనిసరిగా అగ్రికల్చర్ అసిస్టెంట్లను కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.

# పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి




కాకినాడ, పెన్ పవర్ మే 19 :స్వాతంత్ర్య సమర యోధుడు, దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో ఘనంగా నివాళు లర్పించారు.సిపిఎం నగర కమిటీ సభ్యుడు కే సత్తిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పి.వి. రాఘవులు,వర్మ, కర్రినాగేశ్వరరావు తదితరులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి. బేబీ రాణి మాట్లాడుతూ చిన్న వయసులోనే కుల వివక్షను వ్యతిరేకించి సుందరయ్య చరిత్ర సృష్టించారని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో యువకుడిగా పాల్గొని తదుపరి కమ్యూనిస్టుగా మారి సిపిఎం తొలి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు. భారత పార్లమెంటులో తొలి ప్రతిపక్షనేతగా, ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రజావాణి వినిపించారన్నారు. దేశంలో భూ సంస్కరణలను ఎజెండాలోకి తీసుకొచ్చిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సుందరయ్య స్వయంగా నాయకత్వం వహించారని తెలిపారు. వ్యక్తిగత జీవితంలో నిజమైన కమ్యూనిస్టుగా కార్యాచరణ చేపట్టిన సుందరయ్య తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియాడారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ కష్టజీవుల రాజ్యం కోసం నిరంతరం శ్రమించిన సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి నేటితరం కమ్యూనిస్టులుఖా కృషి చేస్తామన్నారు. నేటి పరిస్థితుల్లో దేశంలో సామాన్య మధ్యతరగతి కుటుంబాల సమస్యల పరిష్కారాన్ని కమ్యూనిస్టులు అవసరం చాలా ఉందన్నారు. ఈ సందర్భంగా "ఉన్నంతలో సాయం ఉన్నంతవరకు చేద్దాం" అనే పిలుపుకి సంబంధించి అనేకమంది సమ ఇంటిలో ఉన్న వస్తువులు బట్టలు సుందరయ్య భవన్ కు అందించారని అవి అవసరమైన వారికి అందించడం జరుగుతుందన్నారు. నగరంలో సిపిఎం నిర్వహిస్తున్న కార్యక్రమాలను నగర ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కర్రి నాగేశ్వరరావు, కె. వీరబాబు, వాసంశెట్టి చంద్రరావు, జోగా అప్పారావు లు మాట్లాడుతూ సుందరయ్య జీవితంలో విశేషాలు వివరించారు. ఆయన స్ఫూర్తితో నగరంలో సిపిఎం ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్. రాజ్ కుమార్, నగర కమిటీ సభ్యులు మలకా వెంకటరమణ, దుంపల ప్రసాద్, నాగాబత్తుల సూర్యనారాయణ లతో ఎం. హరనాథ్, గోవిందరాజులు, వెంకట్రావు, పద్మనాభం, రాణి, భారతి, రామలక్ష్మి, కుమారస్వామి, చిట్టిబాబు, సాహిత్ తదితరులు పాల్గొన్నారు. మేడిశెట్టి వెంకటరమణ వందన సమర్పణ చేశారు.

# సొసైటీ రైతుల సమస్యలు సీఎం దృష్టికి

- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 19 :పోలవరం ఏజెన్సీలో సొసైటీలలో బకాయిలు ఉన్న రైతుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని సొసైటీ రైతులు ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. సొసైటీలలో బకాయి ఉన్న రైతులు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించి, చనిపోయిన రైతుల రుణాలు మాఫీ చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు .వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీలుగుమిల్లి సొసైటీలో ఇద్దరు ఉద్యోగులకు నోటీసులు పంపడం జరిగిందని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,సహకార శాఖ మంత్రి కే అచ్చం నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ సొసైటీ రైతుల సమస్యలు పై సమీక్షించనున్నట్లు తెలిపారు. రైతులు దేశానికి వెన్నెముక అయితే రైతులను పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. అధికారులతో, నాయకులతో సమీక్షించి సొసైటీ రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, జనసేన పార్టీ సీనియర్ నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, రైతులు ఎంద్ర రాజేంద్ర, రాయి సుబ్బారావు, వసుమర్తి భీమేశ్వరరావు, గన్నిన సూర్యచంద్రరావు, తూంపాటి దుర్గారావు ,మడి వి నారాయణ, పూసం ముక్కమ్మ, తొట్టి నాగు, బల్ల శ్రీనివాసరావు ,సుమారు రెండు వందల మంది రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఏపీఈఏపీ సెట్.

కాకినాడ.పెన్ పవర్ మే 19 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఏపి ఈఏపిసెట్-2025 ఆన్లైన్ ప్రవేశ పరీక్ష మొదటి రోజు మే 19వ తేదీ సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్లో ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఏపి ఈఏపి సెట్ చైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె. ప్రసాద్ యూనివర్సిటీ అధికారులు, ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు, కో-కన్వీనర్లు మరియు కో-ఆర్డినేటర్లతో కలిసి సెట్ కోర్డు విడుదల చేసి పరీక్ష నిర్వహణా తీరును పరిశీలించారు.మొదటి రోజు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్లో ప్రారంభమైన ఏపి ఈఏపి సెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఈఏపిసెట్ చైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్ కె. ప్రసాద్ తెలిపారు.అగ్రికల్చర్ %ఫార్మసీ విభాగానికి సంబంధించి మొదటి రోజు సోమవారం ఉదయం 20,461 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 18,724 మంది పరీక్షకు హాజరయ్యారని, 1737 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు తెలిపారు. మొత్తం 91.51 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే సోమవారం మధ్యాహ్నం 20,456 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 18,931 మంది పరీక్షకు హాజరయ్యారని, 1525 మంది గైర్హాజరు కాగా మొత్తం 92.54 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 40,917మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 37,655 మంది పరీక్షకు హాజరయ్యారని, 3262మంది గైర్హాజరు కాగా 92.03శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.అలాగే కాకినాడ జిల్లాలో అగ్రికల్చర్ %ఫార్మసీ విభాగానికి సంబంధించి మొదటి రోజు సోమవారం ఉదయం 922 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 844మంది పరీక్షకు హాజరయ్యారని, 78 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. మొత్తం 91.54శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే సోమవారం మధ్యాహ్నం 923 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 869మంది పరీక్షకు హాజరయ్యారని, 54మంది గైర్హాజరు కాగా మొత్తం 94.15 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1845 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1713మంది పరీక్షకు హాజరయ్యారని, 132మంది గైర్హాజరు కాగా 92.85 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలియజేశారు. ఏపి సెట్ చైర్మన్ %% ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్కే ప్రసాద్ ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, ఓఎస్డి ప్రొ.డి. కోటేశ్వరరావు, కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు, కో-కన్వీనర్లు కో-ఆర్డినేటర్లు, టిసిఎస్ మరియు ఏపి ఆన్లైన్ అధికారులు ఉన్నారు.

పేదల కోసం పోరాడిన గొప్ప నాయకుడు సుందరయ్య

# అనపాల ఆంజనేయులు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ



కాకినాడ.పెన్ పవర్ మే 19 :ప్రముఖ సంఘ సేవకుడు అనపాల ఆంజనేయులు రెడ్డి తన తల్లి అనపాల అప్పల నరసమ్మ 26వ వర్ధంతిని పురస్కరించుకొని కాకినాడ రూరల్ మండలం ఏపీఐఐసీ అపోజిట్ మెయిన్ రోడ్ లో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అనపాల ఆంజనేయులు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని అనంతరం ఆయన మాట్లాడుతూ మా తల్లి అప్పలనరసమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా పేదలకు పాదచారులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా నే ఈరోజు సుమారు 300 మందికి మా కుటుంబీకులు బాబురావు చంద్రకళ దంపతులు, సుమన్ గాయత్రి దంపతులు, సంపత్ శైలు దంపతులు సహకారంతో భోజనాన్ని అందించామని అమ్మలేని లోటు ఎవరూ తీర్చలేనిదని ఆమెను తలచుకుని ఏ పని చేసినా సక్రమంగా జరుగుతాయని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు గౌరవించి వారు ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరద శ్రీనివాస్, పీవీఎస్ రెడ్డి, సతీష్, సాయిరాం రాంబాబు, రాజు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపులు మాని ప్రజాసంక్షేమంపై దృష్టి పెట్టాలి

- జమ్మలమడక నాగమణి



కాకినాడ.పెన్ పవర్ మే 19 :లిక్కర్ కుంభకోణంలో మాజీ ఐఏఎస్ అధికారి, జగన్మోహన్ రెడ్డి పర్సనల్ సెక్రెటరీ అయిన ధనుంజయ రెడ్డిని, కృష్ణమోహన్ రెడ్డి లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం కూటమి ప్రభుత్వ కక్షసాధింపు ధోరణికి అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. ఈ కేసును సిఐడి నుండి సిట్ కి అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు.మద్యం అమ్మకాలు పెరిగినప్పుడు అవినీతి జరుగుతుందా? తగ్గినప్పుడు అవినీతి జరుగుతుందా అనే విషయాన్ని గమనించాలని అన్నారు. కేవలం జగన్మోహన్ రెడ్డి మీద కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబు ప్రభుత్వం జగన్ అనుచరులను వేధిస్తుందని గతంలో కూడా మాజీ ఐపిఎస్ అధికారులు శ్రీలక్ష్మి ,బీపీ ఆచారిలను కూడా ఇదే మాదిరిగా వేధించారని అయితే వారు ఆ కేసుల నుండి క్లీన్ చీట్ తో బయటికి రావడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా పెద్దిరెడ్డి కుటుంబం పై అటవీ భూముల ఆక్రమణ చేశారనే ఆరోపణపై కేసులు నమోదు చేశారని తర్వాత రికార్డుల ద్వారా అవి పట్టా భూములని తేలినప్పటికీ ఆయన కుటుంబ సభ్యులపై మహిళలపై పురితి కేసులు బనాయించారని అన్నారు. అదేవిధంగా భోగాపురం లో నిర్మించిన రిసార్ట్ 51 ఎకరాల అటవీ భూమి ఉందని అనే వారని దాని గురించి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కుట్ర పూరిత ధోరణితో కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాం నుండి చంద్రబాబు జగన్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని గతంలో జగన్ పై లక్ష కోట్ల కుంభకోణం అంటూ దుష్ప్రచారం చేశారని దాన్ని రుజువు చేయలేకపోయారని అన్నారు. తర్వాత జరిగిన ఎన్నికలలో ప్రజలు 151 సీట్లు ఇచ్చి జగన్ ను ముఖ్యమంత్రిని చేశారని అన్నారు. ముఖ్యమంత్రి అయిన కొద్దికాలంలోనే కరోనా కష్టకాలం మొదలైందని అయినప్పటికీ జగన్ ధైర్యంతో కష్టకాలాన్ని ఎదుర్కొని ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను ఆపకుండా వారిని ఆదుకున్నారని అన్నారు. కరోనా సమయంలో చంద్రబాబు కనీసం రాష్ట్రంలో కూడా ఉండకుండా హైదరాబాదులోనే ఉన్నారని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారం ఇచ్చింది రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని చూసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అని అయితే ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలి కక్ష పూరిత ధోరణిలో వైసీపీ నాయకులపైన గత ప్రభుత్వం లో పని చేసిన అధికారుల పైన మంత్రులపైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఇకనైనా కక్షపూరిత రాజకీయాలు మాని ప్రజా సంక్షేమం పైన రాష్ట్ర అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

# డివిజన్ లో ప్రజల ఎటువంటి సమస్యలనైనా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం

- ఆర్డీవో రాణి సుస్మిత



కొవ్వూరు, పెన్ పవర్, మే 19:డివిజన్ లో ప్రజల ఎటువంటి సమస్యలనైనా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీ సుకుంటామని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ మీకోసం- పిజిఆర్ఎస్ ద్వారా సోమవారం పది అర్జీలు వచ్చాయని తెలిపారు. డివిజన్ అధికారులు మీకోసం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తప్పనిసరిగా హాజరయ్యి ప్రజల సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100 – మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు, నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని తెలిపారు. కొవ్వూరు మండలం, దొమ్మేరు గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్రీనివాస్ దొమ్మేరు గ్రామంలో 9వ వార్డులో డ్రైనేజీ నిర్మించాలని అర్జీ సమర్పించుకున్నారు. తాళ్లపూడి మండలం, తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన ఈదూరి వెంకట కృష్ణారావు, నా స్థలం సర్వే చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించుకు న్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శీలలంకలో ఘనంగా పుచ్చలపల్లి వర్ధంతి



కాజులూరు, పెన్ పవర్,మే 19: మండల పరిధిలోని శీలలంక గ్రామంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాన్ని శ్రామజీవుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేత సుందరయ్య చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఆయన భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ, జీవితమంతా పేదలతోనే గడిపారని గుర్తు చేశారు. సుందరయ్య పేదల కోసం ఎన్నో సంఘాలు నిర్మించి, పేదల పక్షాన పోరాడిన యోధుడు అన్నారు. శ్రమజీవుల ఆశాజ్యోతి,కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేతగా ఎదిగారన్నారు. పార్లమెంట్,రాజ్యసభ, ఎంపీ గాను, శాసన సభ్యులుగాను, చట్టసభలలో ప్రాతినిధ్యం వహించి, పేదల అభ్యున్నతికి అనేక చట్టాలు తీసుకొచ్చారన్నారు. అలాగే చేదువాడ గ్రామంలో పుచ్చలపల్లి చిత్ర పటానికి పలువురు శ్రమ జీవులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ సుందరయ్య జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని పేర్కొన్నారు. చిన్న తనం నుంచి కష్టాలు అంటే ఏమిటి తెలుసు అని గుర్తు చేశారు.కార్మిక, వ్యవసాయ కూలీ, రైతు సంఘాలు ఏర్పాటు చేసి,వారి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ఉద్యమనేత అన్నారు. ఆయన ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా, పార్లమెంటు కుడా సైకిల్ పైనే వెళ్లేవారని రాజబాబు శ్రామికులకు వివరించారు. చివరివరకు ఎర్రజెండా పట్టుకు తిరిగారన్నారు.నేడు నిర్వహించనున్న కౌలు రైతుల సమస్యల సమ్మె కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దండంగి సమర్పణరావు, బుడితి ప్రభాకర రావు,పి.భైరవ మూర్తి, మహాలక్ష్మి,పెంకే సూర్య నారాయణ, గంజా అప్పారావు,దంగేటి శ్రీనివాసులు, కురుపూడి భూ చక్రం,శీల లంక,చేదువాడ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి.

- సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాని పూలమాల వేసి ఘన నివాళి.
- సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్ రావు.



ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 19.:స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భూస్వామ్య వ్యవస్థలను బద్దలు కొట్టి పేద ప్రజలకు భూములు పంచిపెట్టిన గొప్ప నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు అన్నారు. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల వనుగుమ్మ గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ.. కమ్యూనిస్ట్ ఉద్యమకారుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా పుచ్చలపల్లి సుందరయ్య దేశం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి, ఉద్యమమే ఊపిరిగా పోరాటం చేశారని అన్నారు. కమ్యూనిస్ట్ ప్రముఖ నాయకుడుగా, సాయుధ పోరాట వీరుడుగా, ప్రజాక్షేమమే పరమావధిగా ప్రజాసేవకు అంకితమై, ఆడంబరాలకు, ఆర్భాటాలకు దూరముగా ఉంటూ ఆరు దశాబ్దాలకు పైగా రాజకీయ జీవితాన్ని గడిపిన గొప్ప వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. ఆయన బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించారని, పేదల కోసం తన సొంత భూములను కూడ పంచి పెట్టారన్నారు. కమ్యూనిస్టు గాంధీగా పేరు పొందిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ చండాల్, ఎస్ శాంతన్న, బి రామ్మూర్తి, కే ప్రకాష్, త్రినాథ్, కే కిరణ్, సైన్యంత్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు గాంధీ 40వ వర్ధంతి ఘనంగా

-సుందరయ్య వారసులు గా కమ్యూనిస్టు యోధులు పనిచేయాలి

కూనవరం,పెన్ పవర్,మే19. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని మండలంలోని సిపిఎం కార్యాలయం మార్త శ్రీరామ్మూర్తి భవనంలో గద్దిపాటి షణ్ముఖరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ సుందరయ్య స్థాపించిన కమ్యూనిస్ట్ పార్టీకి మనమందరం ఆయన వరసులుగా కొనసాగడం మన చేసుకున్న అదృష్టమని అన్నారు.కమ్యూనిస్టు నాయకుడు తెలంగాణ రైతాంగ సాయుధపోరాట వీరుడు,స్వాతంత్ర్య సమర యోధుడు కమ్యూనిస్టు గాంధీ గా పేరొందిన కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు.కమ్యూనిస్టు ఉద్యమ పోరాట యోధులను తెలుగు నాట ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య,మండల కార్యదర్శి బాబు బోర్రయ్య, బాబు,శ్రీను,ఎంపిటిసి జయసుధ,శాఖ కార్యదర్శిలు ఈశ్వర్,కట్టం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జాబ్ మేళాలో 32 మంది ఎంపిక.

- నియామక పత్రాలు అందజేసిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్.



**కె గంగవరం పెన్ పవర్ మే 19 :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో సోమవారం రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో ఉపాధి మరియు 'సత్యం వాసంశెట్టి ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 32 మంది ఎంపిక అయ్యారు.ఇందులో ప్రముఖ ఏషియన్ ఆటోపార్ట్స్ కు 10 మంది ఎంపికయ్యారు.ఎఫ్టానిక్స్ కంపెనీకు 22 మంది ఎంపిక య్యారు.ఎంపికైన వారికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మరియు కంపెనీ ప్రతినిధుల సమక్షంలో ఉపాధి కార్యాలయంలో నియామక పత్రాలు అందించారు.మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ప్రతివారం రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో పలు కంపెనీలు జాబ్ మేళా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు రాష్ట్రంలోని పలు కంపెనీలతో ఒప్పందం చేసుకొని దశలవారీగా జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు.ఉపాధి కల్పన నిరంతర ప్రక్రియగా సాగాలనదే మంత్రి సుభాష్ అభిమతం.కంపెనీ ప్రతినిధులు,ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, సీఈవో అనిల్ ఉండు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం తమకు ఉద్యోగ అవకాశాలు కంపెనీ హెచ్ఆర్ లకు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ కు ఉద్యోగ అవకాశం పొందిన వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కొత్తపేట పెన్ పవర్ మే 19:**ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తపేట బస్టాండ్ సమీపంలో చోటుచేసుకుంది. వాడపాలెం గ్రామానికి చెందిన గంధం దుర్గ తన భర్త నాగేశ్వరరావు, ఆదివారం రాత్రి 10గంటల సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని ,మృతి పై చర్యతీసుకోవాలని కొత్తపేట పోలీసుస్టేషన్ లో భార్య గంధం దుర్గ పిర్యాదు చేయగా. స్టేషన్ ఎస్ఐ జి సురేంద్ర చెప్పిన వివరాలు ప్రకారం గంధం దుర్గ తన భర్త నాగేశ్వరరావు కొత్తపేట శివాలయంలో బంధువుల వివాహానికి వెళ్లి వస్తానని చెప్పి, వెళ్లిన తర్వాత కొత్తపేట బస్టాండ్ లో నిలబడి ఉండగా అమలాపురం నుండి రావులపాలెం వైపు ఏపీఎస్ఆర్టీసీ ఏపీ 05 జెడ్ 5275 నెంబర్ గల బస్సు తన భర్త అయిన గంధం నాగేశ్వరరావును వేగంగా వచ్చి బలంగా ఢీకొనడంతో రోడ్డుపై పడిపోయినాడని, అనంతరం తమ బంధువులు బండారు దుర్గారావు, బండారు పుల్లేశ్వరరావు తనభర్తను కొత్తపేట గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించి చనిపోయినట్లు డాక్టర్ ధ్రువీకరించారు. మృతిని భార్య ఈసంఘటనపై చర్య తీసుకోవాలని స్టేషన్ లో పిర్యాదు చేశారని దర్యాప్తు చేస్తునట్లు స్టేషన్ ఎస్ఐ జి సురేంద్ర ఒక ప్రకటనలో ఈ తెలిపారు.

# కొండేపూడి శ్యాంబాబు మాదిగ చనిపోవడం జాతికి తీరని లోటు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ





**కాకినాడ. పెన్ పవర్ మే 19** :కాకినాడ మధుర నగర్ లో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల పూర్వ అధ్యక్షులు కొండేపూడి శ్యాంబాబు మాదిగ సంతాప సభ కొండేపూడి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరయి,శ్యాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని నింపారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభకు హాజరై కొండేపూడి శ్యాంబాబు తో సహా ఉద్యమాల్లో అమరులైన జిల్లా నాయకులకు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ కృష్ణ మాదిగ మాట్లాడితూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన శ్యాంబాబు మాదిగ చనిపోవడం జాతికి తీరని లోటన్నారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఉద్యమాన్ని అద్దుకున్నది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచే అని,

అనేక సవాళ్లను ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో శ్యాంబాబు కీలక పాత్ర పోషించారన్నారు. ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి వారి కుటుంబ సభ్యులు అందించిన సహకారం మరువలేనిది గుర్తుచేశారు. ఆయన చేసిన ఉద్యమాలను కుటుంబ సభ్యులతో కలిసి కృష్ణ మాదిగ తిలకించారు. జాంబవ నిధికి కొండేపూడి కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు చెక్కును కృష్ణ మాదిగ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండేపూడి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**పెనుమంట్ర,పెన్ పవర్, మే-19:**కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు తోటపల్లి సత్యనారాయణ, తలుపురీరి బుల్లబ్బాయి లు పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా ఆచంట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సహకార పరపతి సంఘం జిల్లా అధ్యక్షులు పారుపల్లి ఏసురత్నం సహాయ సహకారంతో డాక్టర్ శివరంజని, డాక్టర్ జితేంద్ర, డాక్టర్ యశ్వంత్ చేతుల మీదగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, పేషెంట్లకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం పనిచేయాలని అన్నారు. ఆచంట, కొడమంచిలి, వల్లూరు, ఆచంట వేమవరం గ్రామాల్లో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిర్రా నరసింహమూర్తి, కుసుమే జయరాజు,



బండి రంగారావు, చదలవాడ చంటిబాబు , ఇందుకూరి సూర్యనారాయణ రాజు జోగి సత్యనారాయణ, బొర్రా ధర్మారావు, రొక్కాల దేవదానం, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 4 పై ప్రభుత్వం పునరాలోచించాలి.

- వీఆర్వోలు సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం.
- తహశీల్దార్ కు వినతిపత్రం అందించిన విఆర్వోలు

**గోకవరం, పెన్ పవర్,మే 19:** జీవో నెం. 4 పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని వీఆర్వోలు గ్రామ సర్వేల మీద అధిక పని భారం ఉన్నందున మరికొంత అదనపు భారం పడుతుందని తద్వారా చేయగలిగే సర్వీసులకు ఆటంకం కలుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని జీవో నెంబర్ 4 పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరుతూ గోకవరం మండల వీఆర్వోల అసోసియేషన్ అధ్యక్షులు వీరబ్రహ్మ సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇంచార్జ్ తహశీల్దార్ సాయిప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్వోలు తహశీల్దార్ కు అందజేసిన వినతిపత్రంలో పలు డిమాండ్లను మీడియాకు తెలియజేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులను క్లస్టర్ విధానంలో రేషనైలేజేషన్ పేరుతో గ్రామ వార్డు సచివాలయాల సెక్రటరీ మే 15 న జిఓ నెం. 04 విడుదల చేస్తూ కొన్ని మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రస్తుతం వినిపిస్తున్న గ్రామ,వార్డు సచివాలయాల ను జనాభా ప్రాతిపదికన క్లస్టర్ విధానం తీసుకొచ్చి రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్ గా నిర్ణయిస్తూ ఒక సచివాలయానికి ఒక వి ఆర్ ఓ మరొక సచివాలయానికి సర్వేయర్ ను కేటాయిస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ క్లస్టర్ విధానం వల్ల సుమారు 7500 మంది గ్రామ రెవెన్యూ అధికారులను మిగులు సిబ్బందిగా చూపించి ఏ సచివాలయంలోను చూపించనందున మిగులు సిబ్బందిగా ఉన్న గ్రామ రెవెన్యూ అధికారులను ఏ శాఖలో సర్దుబాటు చేస్తారు?. మేము మొదటి నుండి ఈ రేషనైలేజేషన్ ప్రక్రియలో క్లస్టర్ విధానంలో జరుగుతున్న లోపాలను గ్రామస్థాయి నుండి, డివిజన్ స్థాయి నుండి, జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ ఉన్న మన రెవిన్యూ ఉన్నతాధికారులు సృష్టికి తీసు కెళ్లడం జరిగింది.అలాగే రెవిన్యూ మంత్రి , గ్రామ వార్డు, సచివాలయాల మంత్రి ,చీఫ్ సెక్రటరీ దృష్టికి, రెవెన్యూ



ప్రిన్సిపాల్ సెక్రటరీ, గ్రామ వార్డు సచివాలయాల ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాడు జరిగిందని అన్నారు. కానీ మండల స్థాయిలో తహసిల్దార్లు, రెవిన్యూ డిపార్ట్మెంట్ కు బంధం లేకుండా గ్రామ వార్డు సచివాలయాల ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల స్థాయిలో ఎంపిడివోలు, అర్బన్ లో మున్సిపల్ కమిషనర్లు చేసిన ఈ క్లస్టర్ విధానంలో అనేక లోపాలు ఉన్నాయని అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులు అందరికి తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం క్లస్టర్ విధానం పట్ల రెండు సచివాలయలను కలిపి ఒక ఏఆర్ఓను, రెవిన్యూ గ్రామ , భూ విస్తీర్ణం ప్రాతిపదికన కాకుండా చేసిన ఈ క్లస్టర్ విధానం పట్ల రెండు సచివాలయాలను కలిపి ఒక విఆర్వో ను నియమించడం వల్ల ఓ ప్రక్క ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెవెన్యూ సదస్సులు గ్రామ సభలు పి.టి.ఆర్.యస్ . ఇతర రోజువారి రెవెన్యూ విధులు చేస్తూ ఒక సచివాలయానికి పని చేస్తూ ఉంటే, క్లస్టర్ విదానంలో రెండు సచివాలయాలకు ఒక వి.ఆర్.ఓ ను నియమిస్తే ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర ఒత్తిడితో అనారోగ్యంపాలై గుండెపోటుతో మరణాలు సంభవించే అవకాశాలు ఎక్కువ అవుతాయి అని వెంటనే జీవో సెంటర్ 4 పై ప్రభుత్వం పునరాలోచించాలని, ఒక సచివాలయానికి ఒక విఆర్వో ఉండేలా నిర్ణయం తీసుకోవాలని, మా ఇబ్బందులను అర్థం చేసుకుని ఉన్నతాధికారులకు తెలియజేయాలని కోరుతూ గోకవరం తహశీల్దార్ కు గోకవరం మండలం వీఆర్వోల అసోసియేషన్ అధ్యక్షులు వీరబ్రహ్మ సత్యనారాయణ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.

# ఆచంటలో తారకరామారావు జన్మదిన వేడుకలు

నేడు టీడీపీ మినీ మహానాడు నిర్వహణ



**పెనుమంట్ర,పెన్ పవర్, మే-19:**తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి అనతి కాలంలోనే అధికారంలోనికి తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆచంట నియోజకవర్గంలో టిడిపి మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఆచంట ఎమ్మెల్యే టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆచంటలోని కమ్మ కళ్యాణ మండపంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు ఆచంట నియోజకవర్గం పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు హాజరవుతారని తెలిపారు. పెనుమంట్ర, పెనుగొండ, పోడూరు,

ఆచంట మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు క్లస్టర్ ఇన్చార్జిలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. ఇప్పటికే గ్రామ కమిటీ లు మండల కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి 60 కుటుంబాలకు సాధికార మిత్రులను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలుగుదేశం పార్టీ ఆదేశాలను సారం పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కొత్తపేట లో నియోజకవర్గ స్థాయి టీడీపీ మినీ మహానాడు మహోత్సవం





**కొత్తపేట, పెన్ పవర్ మే19:**కొత్తపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు సోమవారం కొత్తపేట కాపు కళ్యాణమండపం నందు రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు,స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షతన జరిగింది.ముందుగా పార్టీ అధ్యక్షుడు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం ఈ సంవత్సరం కాలంలో మృతి చెందిన 2024-2025 మధ్య చనిపోయిన నేతలుకు సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ప్రయోజనాలు కాపాడేది, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేది తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రభుత్వమేననిఅన్నారు. ఈసందర్భంగా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా నియోజకవర్గంలో 56,789 మంది సభ్యత్వాలు నమోదయ్యాయిఅని, నియోజకవర్గంలో 262 పోలింగ్ బూత్ లు గాను 8,396 మంది కుటుంబ సంక్షేమ సారదులుగా నియమితులయ్యారని.262 బూత్ లకు కన్వీనర్లు, 262 మంది బూత్ కొ కో కన్వీనర్లు నియమితులయ్యారు,51 మంది యూనిట్ ఇన్చార్జిలు.,51 మంది కో ఇన్చార్జిలు నియామకం జరిగింది.నియోజకవర్గంలో 10 క్లస్టర్ లకు క్లస్టర్ ఇన్చార్జిలు, కో ఇంఛార్జిలు నియమితులయ్యారు.. ఒక పోల్ కోఆర్డినేటర్ నియామకం జరిగిందని,

57 గ్రామాలకు గ్రామ పార్టీ అధ్యక్షులు నియమించామనిఅన్నారు మిగిలినవి మహానాడులోపు కమిటీలను పూర్తిగా ప్రకటించడం జరుగుతుందన్నారు.

తొలుత పార్టీ అధ్యక్షుడు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం ఈ సంవత్సరం కాలంలో మృతి చెందిన 2024-2025 మధ్య చనిపోయిన నేతలుకు సంతాపం ప్రకటించారు.

పార్టీ కొన్ని తీర్మానాలు ఆమోదం తెలిపింది...

పార్టీ తీర్మానాలు ...

కొత్తపేట ప్రభుత్వాసుపత్రి 100 పడగల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలి ...

ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకలు ఆసుపత్రిగా మార్చాలి ...

వెదిరేశ్వరం నుండి పలివెల వరకు నేషనల్ హైవేలో భాగంగా నిర్మాణంలో ఉన్న కాలువ గట్టు రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలి...

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు గారికి భారతరత్న ఇవ్వాలి ...

వితంతు, వికలాంగులు, వృద్దులకు కొత్త పెన్షన్ లను కాలయాపన చేయకుండా అందించాలి ...

రాష్ట్రంలో కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి ...

లొల్ల లాకులు ఆధునీకరణకు వెంటనే నిధులు విడుదల చేయాలి ...

వైకాపా ప్రభుత్వం హయంలో నిలిచిపోయిన కళ్యాణ మండపాల , లింకు రోడ్ల నిర్మాణాలకి నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలి..

2014 - 19 మధ్య వివిధ పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి ..

తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలు చేయాలి ...

నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలన కాలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి...

రావులపాలెంలో ట్రూమో సెంటర్ ఏర్పాటు చేయాలి..

రాజవరం ౹ పొదలాడ రోడ్డు ర్యాలీ నుండి పులివెందుల వరకు డబల్ రోడ్డు చేయాలి..

నియోజకవర్గంలో ప్రాచీన దేవాలయాలు ఒక టూరిజం క్లస్టర్ గా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి..

వాడపల్లి దేవస్థానాన్ని కేంద్ర ప్రభుత్వం స్కీం లోకి తీసుకోవాలి..

మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ పథకం కొద్ది రోజులలో ప్రారంభించాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తు సమావేశం తీర్మానించింది. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఆగిన ఆసుపత్రి పనులు పునర్నిర్మాణం చెయ్యాలని కలెక్టర్కు వినతి.

సామాజిక కార్యకర్త గుండె పాండురంగ



**టీ నర్సాపురం, పెన్ పవర్,మే 19:** బొర్రంపాలెం గ్రామంలో గత పద్నాలుగు సంవత్సరాల క్రితం శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి బదులు అదనపు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని అప్పటి యం. పీ కావూరి సాంబశివరావుకి వినతి పత్రాన్ని ఆయన అందచేయటం జరిగింది. అదనపు ఆసుపత్రి నిర్మాణం కొరకు ఒక కోటి యాభై వేల రూపాయలు నిధులు మంజూరు చేశారు. దాని నిర్మాణం కొరకు 60 సెంట్ల ప్రభుత్వ భూమి అవసరం . స్థల సేకరణ జాప్యం కావడంతో నిధులు వేరే ఏరియాకు తరలి పోయే పరిస్థితిలో అప్పటి డాక్టర్ రసూల్ ని ఒక ఖాళీ స్థలం లో ఫోటో తీసి ఆ ఫోటోను కలెక్టర్ కాటమనేని భాస్కర్ కి డి యం అండ్ హెచ్ ఓకి పెట్టి ఆ నిధులు తరలిపోకుండా ఆపడం జరిగింది. రేవు ముత్యలరావు కలెక్టర్ కు టైం లో 401/2 సర్వేలో 1 .50 ప్రభుత్వ పోరంబోకు స్థలాన్ని ఆయన కలెక్టర్ దృష్టిలో పెట్టాను . కలెక్టర్ సూచన మేరకు అప్పటి తహశీల్దార్ నవీన్, నేను చూపిన స్థలాన్ని ఆసుపత్రి నిర్మాణానికి సేకరణ చేసి కలెక్టర్ కు పంపారు. ఆ స్థలంలోఆసుపత్రినిర్మాణం పనులు మొదలు పెట్టారు,కొంత పని చేసిఅర్థాంతరంగాపనులుఆపేశారు. అప్పటి నాయకుల వైఫల్యం చేత పనులు ముందుకు వెళ్ళలేదు. ఆసుపత్రి నిర్మాణాలు ఇప్పటికీ అలాగే ఆగిపోయి అక్కడి ఇనుము కూడా తుప్పు పట్టడం ,అక్కడ ఖాళీ స్థలం లో అక్రమంగా కాంకర్ ను తొలుకుపోవడం జరుగుతుంది. ఆసుపత్రి పనులు త్వరితగతిన చేపట్టాలని,అంతేకాక ప్రస్తుత మన పోలవరం నియోజకవర్గ యం. ఎల్ ఏ చిర్రీ బాలరాజు కూడా ఇదే అంశాన్ని అసెంబ్లీలోప్రస్తావించారని, అదనపు ఆసుపత్రి పనులు త్వరితగతిన చేపట్టేలా జిల్లా కలెక్టర్, డి అండ్ హెచ్ ఓ చొరవ తీసుకావాలని కలెక్టర్ కి,పీ. జి.ఆర్.ఎస్ లో సామాజిక కార్యకర్త గుండె పాండురంగ పిర్యాదు చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు శక్తి తుఫాన్ ఎఫెక్ట్

**హైదరాబాద్: పెన్ పవర్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏపీకి శక్తి తుపాను ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు కదులుతోంది. రానున్న రోజుల్లో ఇది తుపానుగా మారి తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. నేటి నుంచి ఒక వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. 30-50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి

# టీడీపీ మహానాడుకు శరవేగంగా ఏర్పాట్లు

**కడప: పెన్ పవర్:** టీడీపీ మహానాడు కే ఏర్పాట్లు శనవేగంగా కొనసాగుతున్నాయి. మహానాడు ఏర్పాట్లను టీడీపీ నేతలు సమన్వయ కమిటీ పరిశీలించింది. మహానాడు ఏర్పాట్లపై మంత్రులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి పల్లా శ్రీనివాస్, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమా, జ్యోతుల నెహ్రూ, రామ్ భూపాల్ రెడ్డి, పులివర్తి నాని, రెడ్డెప్పగారి మాధవి, దామచర్ల సత్య, కొమ్మారెడ్డి పట్టాభి, శ్రీనివాస రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ నెల 27, 28, 29న నిర్వహించే మహానాడుపై సమీక్ష జరిపారు. బహిరంగ సభ, ప్రతినిధుల సభ నిర్వహణపై సమీక్షించారుర. సీకేదిన్నె మండలం పబ్బాపురంలో ఈనెల 27, 28, 29 తేదీల్లో మహానాడు జరగనుంది. మొదటి రెండు రోజులు ప్రతినిధుల సభ, మూడోరోజు ఐదు లక్షల మందితో బహిరంగ సభ జరగనుంది.

## ప్రమాదంలో పాలిటిక్స్....

**హైదరాబాద్, మే 19, పెన్ పవర్:** ప్రమాదం అనేది తెలియకుండానే జరుగుతుంది. కానీ ప్రమాదంలోనూ రాజకీయాన్ని వెతుక్కునే వారు నేతలు. ఏ ప్రభుత్వం ఉన్నా ప్రమాదాలను ఎవరూ ఆపలేరు. పాలకులు ఎన్ని సమీక్షలు నిర్వహించినా, ఎన్ని చర్యలు చేపట్టినా అనుకోకుండా జరిగే ప్రమాదాలను ఆపడం ఎవరి తరమూ కాదు. కానీ మన రాజకీయ నేతలున్నారే.. వారికి పొలిటికల్ ఫుడ్డు కావాలి. ప్రమాదాన్ని ప్రమాదంలా చూడరు. అందులోనూ అధికార పార్టీ తప్పులను వెదికే ప్రయత్నాలు చేస్తుంటారు. వారి హయాంలో జరిగిన ప్రమాదాల సంగతిని మాత్రం గుర్తుకు రావు. ప్రమాద స్థలిని సందర్శించి ప్రభుత్వ వైఫల్యం అంటూ గొంతెత్తి అరవడం రాజకీయ నేతలకు ఒక ఫ్యాషన్ గా మారింది. ప్రమాదం జరిగినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు బాధితులకు అండగా నిలవాలి. అవసరమైతే వారి పార్టీ నుంచి సాయాన్ని అందించాలి. అంతే తప్పించి ప్రమాద ఘటనను ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీలో అగ్ని ప్రమాదం జరిగి దాదాపు పదిహేడు మంది నాలుగు కుటుంబాలకు చెందిన వారు మరణించారు. ఉమ్మడి కుటుంబం. వీరు వ్యాపారులుగా వచ్చి ఇక్కడ స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. ప్రమాదం జరిగి బాధితులు ఒకవైపు రోదిస్తుంటే అది ప్రభుత్వ వైఫల్యమేనని అంటూ రాజకీయ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఎందుకంటే ప్రభుత్వం కావాలని ఆ ప్రమాదం చేసినట్లే మాట్లాడటం విచిత్రంగా ఉంది. హైదరాబాద్ పాతబస్తీలో ఘటన జరిగినను సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఒకరకంగా రాజకీయంగా వ్యాఖ్యానించడం ఆశ్చర్యం కలిగించింది. కిషన్ రెడ్డి సాధారణంగా ఎప్పుడూ నోరు జారరు. చాలా ఆచితూచి మాట్లాడతారు. అలాంటి కిషన్ రెడ్డి సహాయ కార్యక్రమాలను అందించడంలో అగ్నిమాపక సిబ్బంది వెంటనే రాలేదన్నారు. అలాగే వారు వచ్చినా నీరు కూడా లేవని, ఆక్సిజన్ కొరత కూడా అగ్నిమాపక సిబ్బంది వద్ద లేవంటూ కిషన్ రెడ్డి అనడం కొంత ఇబ్బందికరంగా అనిపించింది. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అనొచ్చు.అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని కోరవచ్చు. అంతేకాని ప్రభుత్వ సంస్థల ఆలస్యమే ప్రమాద తీవ్రతకు కారణమని అనడం సరికాదంటున్నారు. ఇక నిత్యం ప్రభుత్వంపై ఒంటికాలు మీద లేచే బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఒక అడుగు ముందుకేసి ఈ ప్రమాదానికి బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం అగ్నిప్రమాద శాఖపై సమీక్షచేయకపోవడం, ప్రభుత్వం అలసత్వమే ఇన్నిప్రాణాలు పోవడానికి కారణమని అంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయన్న హరీశ్ రావుకు తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా జరిగిన ప్రమాదాల గురించి మర్చిపోయినట్లుంది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఇరవై ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో అనేక చోట్ల అగ్నిప్రమాదాలు జరిగి పదులసంఖ్యలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మరణించారు. కానీ నాటి ప్రమాదాలను మర్చిపోయి నేడు ప్రభుత్వవైఫల్యమంటూ నిందించడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు.మరో వైపు కాంగ్రెస్ మాత్రం ప్రమాదంపై రాజకీయాలు చేయవద్దని కోరుతుంది.

# మూడు రైల్వే స్టేషన్ లు ప్రారంభానికి శ్రీకారం...

**వరంగల్, మే 19, పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలోని మూడు ప్రధాన రైల్వే స్టేషన్లు సరికొత్త రూపు సంతరించుకున్నాయి. హైదరాబాద్‌లోని బేగంపేట, వరంగల్, కరీంనగర్ రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు పూర్తయ్యాయి. ఈ స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 22న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఈ స్టేషన్ల చిత్రాలను సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏబీఎస్ఎస్) నిధుల ద్వారా చేపట్టిన పనులతో ఈ స్టేషన్లు విమానాశ్రయాల తరహాలో అత్యాధునిక హంగులతో ప్రకాశిస్తున్నాయి. స్టేషన్ల వెలుపలి, లోపలి భాగాలలో ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారుకరీంనగర్ రైల్వే స్టేషన్‌లో దాదాపు రూ. 26.64 కోట్ల వ్యయంతో రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఆధునీకరణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ స్టేషన్‌ను పూర్తిగా మెరుగుపరిచారు. ప్రయాణికులు ఒక ప్లాట్‌ఫారమ్ నుండి మరొక ప్లాట్‌ఫారమ్‌కు వెళ్లేందుకు మెట్లు ఎక్కే శ్రమను తగ్గించేందుకు ఎస్కలేటర్లు, లిఫ్టులు ఏర్పాటు చేశారు. విశాలమైన వేచి ఉండే ప్రాంతాలు, పరిశుభ్రమైన ప్లాట్‌ఫారమ్‌లు, ఆధునిక మరుగుదొడ్లు, మెరుగైన లైటింగ్, టికెట్ కౌంటర్లు, లాకర్ గదులు, తాగునీటి సౌకర్యం, ఏటీఎంలు, డిజిటల్ డిస్‌ప్లేలు, సీసీటీవీ కెమెరాలు వంటి అనేక సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ రైల్వే స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను ఒకేసారి ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణలో ఎంపికైన మూడు స్టేషన్లలో కరీంనగర్ ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ స్టేషన్ అద్భుతంగా మారిందని.. త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా ఆధునీకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.తీగలగుట్ట ఆర్వోబీ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. బడ్జెట్ కంటే అదనంగా మరో రూ.2 కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామని, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే.. ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో జాప్యంపై కాంట్రాక్టర్ మరియు అధికారులను మందలించామని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. ఈ పథకం కింద ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్టేషన్లను ఆధునీకరించడం వంటి పనులు చేపడుతున్నారు.ప్రయాణికులకు సౌకర్యవంతమైన వేచి ఉండే ప్రాంతాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఉచిత వై-ఫై సదుపాయం కల్పించడం. దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయడం.స్టేషన్లలో ప్రయాణికుల సమాచార వ్యవస్థను మెరుగుపరచడం, పర్యావరణ అనుకూలమైన పద్ధతులను అవలంబించడం, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేయడం వంటివి వీటిలో భాగంగా ఉంటాయి. తెలంగాణలో అమృత్ భారత్ పథకం కింద ఎంపికైన రైల్వే స్టేషన్లలో ముఖ్యంగా.. సికింద్రాబాద్, బేగంపేట్, కాచిగూడ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, రామగుండం, నల్గొండ, మిర్యాలగూడ, జనగాం, భువనగిరి, మధిర, యాదాద్రి వంటి స్టేషన్లు ఉన్నాయి. అయితే వీటిలో వరంగల్, కరీంనగర్, బేగంపేట్ రైల్వే స్టేషన్ల పనులు పూర్తయ్యాయి. అమృత్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా 1309 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడానికి ఎంపిక చేశారు.

# రైతుల పక్షాన ప్రశ్నిస్తే విమర్శలు చేయడం సిగ్గుచేటు

**,పెద్దపల్లి పెన్ పవర్:** రైతుల పక్షాన ప్రశ్నించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పలువురు రైతులతో కలిసి శ్రీనివాస్ మాట్లాడుతూ,పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, రైతులు ఎదుర్కొంటు న్న ఇబ్బందులపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి గళమెత్తారని, రైతుల పక్షాన నిలబడి స్థానిక ఎమ్మెల్యేను, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించిన ఆయనపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నాయకులు, రైతులు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గం లోని పలు ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని,కొనుగోలు చేసిన ధాన్యానికి గ్రేడింగ్ నిర్ణయించ డంలో జాప్యం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల తరపున సమస్యలను బీజేపీ నాయకుడు సురేష్ రెడ్డి ప్రస్తావిస్తే, వాటికి సరైన సమాధానంచెప్పకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారు లు ప్రజలకు, రైతులకు జవాబుదారీగా ఉండాలని శ్రీనివాస్ హితవు పలికారు. తమ తప్పులను సరిదిద్దుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అలా చేయని పక్షంలో సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరిం చారు. సురేష్ రెడ్డి ఒక రైతుగా, ప్రజా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటారని, ఆయన రాజకీయ ఎదుగుదల ను

జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. రై తులు ఈ సందర్భంగా తమ ఆవేదన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం చెందారు. ఈ సమావేశంలో రైతులు ఆసరి ఎర్రయ్య, గజె భాస్కర్ రెడ్డి, తీగల అశోక్ గౌడ్, కల్వల శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి సంతోష్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి సంపత్, గాజా భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, యాతం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నక్సల్స్ మూలాలపై దెబ్బ..

గడిచిన పదేళ్లలో దేశంలో నక్సలిజం చాలా వరకు తగ్గిపోయిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుడిచిపెట్టాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు గుర్తుచేసింది. 'నేషనల్ పాలసీ అండ్ యాక్షన్ ప్లాన్' పేరుతో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలతో నక్సల్స్ హింస 81%మేర తగ్గడమే కాకుండా.. మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 126 నుంచి 6కు చేరినట్లు వెల్లడించింది. ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోటలుగా ఉన్న ప్రాంతాల్లో కేంద్ర బలగాలు క్యాంపులను ఏర్పాటు చేశాయని, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో చిన్నారులకు విద్య, యువతకు వృత్తి నైపుణ్యతలో శిక్షణ, రోడ్ల నిర్మాణం, 4జీ నెట్‌వర్క్‌తో సెల్‌ఫోన్ సౌకర్యం, పోలీస్‌స్టేషన్ల ఏర్పాటు చేసినట్లు తెలిపింది.గత నెల 21నుంచి ఈ నెల 11వరకు తెలంగాణ-ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 16మంది మహిళా నక్సల్స్ సహా.. 31 మంది మావోయిస్టులు హతమయ్యారని, ఆ ప్రాంతంలో

కేంద్ర బలగాలు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు వివరించింది. అదే సమయంలో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్లు, కమ్యూనికేషన్, రవాణా, వనరులపై దెబ్బ కొట్టినట్లు పేర్కొంది. ఆయా వివరాలను 'బ్రేకింగ్ రెడ్ గ్రిప్' పేరుతో శనివారం ఓ నివేదికను విడుదల చేసింది. అందులోని కీలకాంశాలు.. 2014లో 126 జిల్లాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా ఉండగా.. వాటి సంఖ్య 2018లో 90కి, 2021లో 70కి, 2024లో 38కి.. ప్రస్తుతం 12కి తగ్గింది. ఈ 12 జిల్లాల్లో ఆరింటిలో మాత్రం మావోయిజం తీవ్రంగా ఉంది. అవి.. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుకుమా, ఝార?ండ్‌లోని వెస్ట్ సింగ్‌భూమ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి గడిచిన పదేళ్లలో 8 వేల మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని విడిచిపెట్టారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం 18 వేల చ.కి.మీ. నుంచి 4,200 చ.కి.మీ.కు తగ్గింది. 2010-24 మధ్య నక్సల్స్ హింస 81%, నక్సల్స్ హింసలో మరణాలు

**85 మేర తగ్గాయి**

2014లో 330 పోలీసస్టేషన్ల పరిధిలో మావోయిస్టుల హింసపై కేసులు నమోదవ్వగా.. 2024లో ఆ సంఖ్య 104కు తగ్గింది. 2004-14 మధ్యకాలంలో 16,463 మావోయిస్టుల హింస సంఘటనలు నమోదవ్వగా.. 2014-24 మధ్యకాలంలో 53% మేర తగ్గి.. 7,744కు చేరుకున్నాయి. మావోయిస్టుల కాల్పులు, మందుపాతరల కారణంగా 2004-14లో భద్రతాబలగాలకు చెందిన

1,851 మంది మరణించగా.. 2014-24లో ఆ సంఖ్య 509కి చేరింది. నక్సల్స్ ప్రాంతాల్లో చేపట్టిన పథకాలు భద్రత ఖర్చుల(ఎసఆర్ఈ) పథకం ద్వారా రూ.3,260 కోట్ల ఖర్చు ప్రత్యేక కేంద్ర సహాయం(ఎసీఏ)కు రూ.3,563 కోట్ల కేటాయింపు ప్రత్యేక మౌలిక వసతుల(ఎసఐఎస్) పథకం ద్వారా రూ.1741 కోట్లతో 221 పటిష్ఠ పోలీసు స్టేషన్ల నిర్మాణం. గడిచిన 10 ఏళ్లలో మొత్తం 612 పోలీసస్టేషన్ల ఏర్పాటు. అంతకు ముందు వీటి సంఖ్య 59 నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 17,589 కి.మీ.రహదారుల నిర్మాణం లక్ష్యంలో.. 14,618 కి.మీ. పూర్తి 4జీ సేవల కోసం 10,505 సెల్ టవర్ల ఏర్పాటు లక్ష్యంలో.. 7,768 పూర్తి 35 జిల్లాల్లో 1,007 బ్యాంకులు, 937 ఏటీఎంలు, 5,731 పోస్టాఫీసుల ఏర్పాటు. ఈ జిల్లాల్లో 178 ఏకలవ్య మోడల్ స్కూళ్లు, 48 ఐటీఐలు, 61 నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు ఆదివాసీ యువతకు ప్రత్యేక శిక్షణనివ్వడం ద్వారా.. 1,143 మంది భద్రతా బలగాల్లో నియమితులయ్యారు

మావోయిస్టు ప్రాంతాల్లో 302 క్యాంపుల ఏర్పాటు.20 మంది నక్సల్స్ అరెస్ట్ 8 లొంగిపోయిన 8 మంది ఆపరేషన్ కగార్ నేపథ్యంలో సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 20 మంది నక్సల్స్ పారిపోతూ వేర్వేరు చోట్ల చిక్కగా.. మరో 8 మంది పోలీసుల ఎదుట లొంగిపోయారు. ములుగు ఎస్పీ శబరీష్ వివరాలు వెల్లడించారు. 'కర్రెగుట్టల్లో ఆపరేషన్ కగార్ నేపథ్యంలో కొందరు మావోయిస్టులు వివిధ ప్రాంతాలకు తరలివెళ్తున్నట్లు సమాచారం అందింది. దీంతో పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాం. శుక్రవారం వెంకటాపురం పోలీసస్టేషన్ పరిధిలోని పాలెం ప్రాజెక్ట్ వద్ద ఆరుగురు మావోయిస్టులు, శనివారం ఉదయం వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతం వద్ద ఏడుగురు మావోయిస్టులు, కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన పెట్రోలింగ్‌లో మరో ఏడుగురు పట్టుబడ్డారు. వీరి నుంచి తుపాకులు, గ్రనేడ్లు, మందుగుండు సామగ్రి, విప్లవ సాహిత్యం పుస్తకాలు, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నాం. అలాగే సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది సభ్యులు లొంగిపోయారు. ప్రస్తుతం వీరికి రూ.25 వేల చొప్పున ఇస్తున్నాం.' అని ఎస్పీ వివరించారు..

# గుఢచర్యానికి ట్రావెల్ విత్ జో

**హైదరాబాద్, మే 19, పెన్ పవర్:** హర్యానాలో పుట్టి పెరిగిన జ్యోతి మల్హోత్రా, సామాన్య కుటుంబంలో పుట్టింది. 2018లో 'ట్రావెల్ విత్ జో' యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించి, హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రాంతాల సంస్కృతి, ఆహారం, ప్రయాణ అనుభవాలను అద్భుతంగా తన ఫాలోవర్స్‌కు అందించింది. ఆమె మాటలతో మనసు కట్టివేసే గుణం, సరళమైన వీడియోలు లక్షలాది ప్రేక్షకులను ఆకర్షించాయి. అయితే, ఎప్పుడైతే 2023లో పాకిస్తాన్‌లో అడుగుపెట్టిందో..అప్పట్నుంచి ఆమె బుద్ధి గతి తప్పింది. అక్కడ ఐఎస్ఐ ఏజెంట్ ఎహ్సాన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం పెంచుకుంది. అది కాస్తా శారీరక సంబంధం దాకా వెళ్లింది. వాడి మాయమాటల్లో పడి దేశద్రోహానికి ఒడిగట్టింది. వాట్సప్, ఎన్‌క్రిప్టెడ్ మెస్సేజ్‌ల ద్వారా ద్వారా భారత సైనిక స్థావరాల సమీప రహదారులు, ఆయుధ నిల్వల వివరాలను డానిష్‌కు పంపిందీ దేశద్రోహి.ప్రస్తుతం 5 రోజుల పోలీసు కస్టడీలో ఉంది జ్యోతి మల్హోత్రా. ఆమెకు చెందిన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఓ వీడియోలో ఢిల్లీలోని పాక్ ఎంబసీలో డానిష్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో జ్యోతి మల్హోత్రా పాల్గొన్నట్టు ఉంది. ఈవెంట్‌లోనే పాకిస్థాన్ జాతీయ దినోత్సవం గురించి జ్యోతి మల్హోత్రా, డానిష్ మాట్లాడుకుంటున్నట్టు ఉంది. గతంలో పహల్గామ్‌లో కూడా జ్యోతి మల్హోత్రా పర్యటించింది.. అయితే.. పహల్గామ్ ఉగ్ర దాడి వెనుక జ్యోతి మల్హోత్రా పాత్రపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను జ్యోతి ఎలా చేరవేసింది..? ఈ నెట్ వర్క్‌లో ఎవరెవరు ఉన్నారు అన్న దానిపై పోలీసులు.. మొత్తం ఆరాతీస్తున్నారుజ్యోతి తన యూట్యూబ్ వీడియోలను గూఢచర్యకు ఉపయోగించిన తీరు చూస్తే షాక్ తినాల్సిందే. అంత పగడ్బందీగా మనదేశ రహస్యాలను శత్రువులకు అందించింది. సైనిక స్థావరాల దగ్గరి ప్రాంతాలను షూట్ చేసింది. లోకల్ వ్యక్తులకు ఆర్థికంగా లోబరుచుకుని.. ఫోటోలు, వీడియోలు సేకరించింది. ఈ వివరాలను కోడ్ భాషలో ఐఎస్ఐకి చేరవేసేది. ఆమె వీడియోలలోని కొన్ని వివరాలు, స్థలాల పేర్లు సైనిక స్థానాలను తెలియజేసేవిగా ఉన్నాయని దర్యాప్తులో తేలింది. 2024 చివరలో హర్యానా-పంజాబ్ సరిహద్దు వెంబడి సైనిక కదలికల గురించి సమాచారాన్ని జ్యోతి ఐఎస్‌కు పంపింది.ఇక్కడే జ్యోతి కదలికలపై మన నిఘా ఏజెన్సీలకు డౌటు వచ్చింది. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆమె ఫోన్ సంభాషణలు, ఎన్‌క్రిప్టెడ్ సందేశాలను పసిగట్టాయి. జ్యోతి వీడియోలలో సైనిక స్థావరాల దగ్గర రికార్డైన దృశ్యాలు ఉద్దేశపూర్వకమైనవేనని నిర్ధారించారు. ఈ స్పై నెట్‌వర్క్‌లో సంబంధమున్న మరో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జ్యోతి ఫోన్, ల్యాప్‌టాప్‌లలో ఐఎస్ఐ ఏజెంట్లతో సంభాషణలు, సైనిక స్థావరాల చిత్రాలు లభ్యమయ్యాయి. ఈ ఆధారాలతో ఆమెపై ధికార రహస్యాల చట్టం, జాతీయ భద్రతా చట్టం కింద కేసులు నమోదయ్యాయి.ం

# తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు

**మందు బాబులకు షాక్ ఇచ్చిన సర్కారు**

**హైదరాబాద్: పెన్ పవర్:** మందు బాబులకు రేవంత్ సర్కారు షాక్ ఇచ్చింది ఇటీవల బీర్ల ధరలను పెంచిన ప్రభుత్వం తాజాగా మద్యం ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. విస్కీ, బ్రాందీ క్వార్టర్?పై రూ.10, ఆఫ్ బాటిల్?పై రూ.20, ఫుల్ బాటిల్?పై రూ.40 చొప్పున పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదివారం సర్క్యులర్ జారీ చేసింది. పెరిగిన ధరలు సోమవారం నుంచి అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, చీప్ లిక్కర్ ధరలు ఎలాంటి మార్పులుండవని పేర్కొంది.

మద్యం ధరల పెంపుపై మందుబాబులు మండి పడుతున్నారు. అయితే ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం మద్యం ధరలను సవరించినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. వేసవికి ముందు ఫిబ్రవరిలో బీర్ల ధరలు ఒకేసారి 15శాతం పెంచారు. రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు ఎక్సైజ్‌శాఖ ధరల పెంపు ప్రతిపాదనకు ఆమోదం



తెలిపింది. ఆ తర్వాత ప్రభుత్వం బీర్ల ధరలను సవరించింది. ఇదిలా ఉండగా, గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది బీర్ల అమ్మకాలు భారీగా పెరిగాయని ఎక్సైజ్‌శాఖ పేర్కొంది. గత నెలలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ. 3,272.32 కోట్ల వరకు ఆదాయం వచ్చింది.

# మెగా డీఎస్సీ వేళ ఏపీపీఎస్సీ కీలక నిర్ణయం..

## పలు ఉద్యోగ నియామక పరీక్షలు వాయిదా!

**విజయవాడ, మే 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తులు గత గురువారం అర్ధరాత్రితో ముగిసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అన్ని పోస్టులకు కలిపి 5,77,417 దరఖాస్తులు వచ్చినట్లు విద్యాశాఖ వెల్లడించింది. అత్యధికంగా దరఖాస్తులు ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి వచ్చాయి. ఈ జిల్లాలో 39,997 మంది దరఖాస్తు చేశారు. ఇక అత్యల్పంగా కడప జిల్లా నుంచి వచ్చాయి. కేవలం 15,812 మంది మాత్రమే ఈ జిల్లాలో దరఖాస్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 7,159 మంది దరఖాస్తు చేసుకున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది.ఇక మెగా డీఎస్సీకి సంబంధించిన రాత పరీక్షలు జూన్ 6 నుంచి జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు పరీక్షల తేదీలు వాయిదా పడ్డాయి. జూన్ 6 నుంచి 26 మధ్య వేర్వేరు తేదీల్లో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు శాఖాపరమైన పరీక్షలు, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ల నియామక పరీక్షలు జరగాల్సి ఉన్నాయి. అయితే ఈ పరీక్షలు రాసే వారిలో కూడా కొందరు డీఎస్సీకి సన్నద్ధమవుతున్నారు. అంతేకాకుండా అన్ని పరీక్షల నిర్వహణకు పరీక్షా కేంద్రాల ఎంపిక పరంగానూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటన్నింటి దృష్ట్యా ఏపీపీఎస్సీ ఆయా పరీక్షలను వాయిదా వేసింది. తదుపరి తేదీలు త్వరలో ప్రకటిస్తామని ఏపీపీఎస్సీ కార్యదర్శి పి రాజా బాబు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ మెగా డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. డీఎస్సీ పరీక్షలకు మే 30 నుంచి హాల్‌టికెట్లను జారీ చేయనుంది. కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ రాత పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ త్వరలోనే విడుదలకానుంది.

నాన్ లోకల్ కోటా కింద భారీగా దరఖాస్తులు

ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. 16, 347 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే.. ఈ పోస్టుల కోసం ఇతర రాష్ట్రాల అభ్యర్థులు కూడా పోటీ పడుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ నుంచి వేలాది మంది అప్లై చేసుకున్నారు. నాన్ లోకల్ కోటా కింద వీరు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.టీచర్ జాబ్ సాధించేందుకు.. ఏపీ డీఎస్సీకి తెలంగాణ అభ్యర్థులు కూడా పోటీపడుతున్నారు. కూటమి ప్రభుత్వం 16 వేల 347 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి 3.35 లక్షల మంది అప్లై చేసుకున్నారు. వారిలో ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు 7 వేల 159 మంది ఉన్నారు. ఇందులో తెలంగాణ అభ్యర్థులే దాదాపు 7 వేల వరకు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ మెగా డీఎస్సీకి సంబంధించి నాన్ లోకల్ కోటా కింద 20 శాతం పోస్టులను కేటాయించారు. వాటికి ఏపీతోపాటు.. ఏ రాష్ట్రం వారైనా పోటీపడవచ్చు. అయితే.. టెన్త్‌లో సెకెండ్ లాంగ్వేజ్ తెలుగు తప్పనిసరిగా ఉండాలి. నాన్ లోకల్ కోటా పోస్టుల కోసం.. ఏపీ సరిహద్దు జిల్లాలైన ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, గద్వాల, నారాయణపేట నుంచి ఎక్కువమంది దరఖాస్తు చేసుకున్నారు.సరిహద్దు జిల్లాలే కాకుండా.. రంగారెడ్డి, వికారాబాద్, ఆదిలాబాద్, సిద్ధిపేట, నిర్మల్, వరంగల్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా అప్లై చేసుకున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో డీఎస్సీలో కొన్ని మార్కుల తేడాతో జాబ్ రానివారు.. ఏపీ డీఎస్సీ కోసం ప్రిపేర్ అవుతున్నారు. ఈ డీఎస్సీ పరీక్షలను జూన్ 6వ తేదీ నుంచి జులై 6వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరగనున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మెగా డీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణను అందించడం ద్వారా.. వారి విజయావకాశాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శిక్షణలో భాగంగా.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సబ్జెక్టు నిపుణులతో తరగతులు నిర్వహిస్తున్నారు. అభ్యర్థులకు స్టడీ మెటీరియల్స్, మాక్ టెస్టులు, ఇతర అవసరమైన వనరులను ఉచితంగా అందిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# బీజేపీకి దగ్గర అయ్యేపనిలో జగన్



**గుంటూరు, మే 19 పెన్ పవర్:** వై నాట్ 175 అన్న భారీ ధీమాతో బరిలోకి దిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. కనీసం ప్రతిపక్ష హోదా రాలేదు. కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. భారీ విజయాన్ని ఊహించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమి తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నైరాస్యంలోకి వెళ్లిపోయారు. ఓటమి నుంచి బయటపడలేక పోతున్నారు. ఈ క్రమంలో అధినేత వైఫల్యాలను, నిర్ణయాలను సైతం తప్పుపడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో పరాజయంపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఒకరు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ తప్పు చేసి ఉండకపోతే ఈరోజు అధికారంలో కొనసాగే వాళ్లమని చెప్పుకొచ్చారు. ఇదే విషయం అధినేత జగన్మోహన్ రెడ్డికి సైతం చెబుతాం అంటున్నారు.వైసీపీ ఆవిర్భావం నుంచి పనిచేసిన చాలామంది నేతలు సైలెంట్ అయిపోయారు. అటువంటి నేతల్లో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఒకరు. ఆయన మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపితో కలిసి వెళ్లకుండా తప్పు చేసినట్లు చెప్పుకొచ్చారు. బిజెపితో ఎందుకు వెళ్ళకూడదు అని ఆయన ప్రశ్నించారు. ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి త్వరలో తీసుకెళ్తామన్నారు. బిజెపితో కలిసి ముందుకెళ్లకుండా తాము చేసింది తప్పేనన్నారు. గత ఐదేళ్లుగా పాము రాజకీయంగా సహకరించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. రాజ్యసభలో అన్ని బిల్లులకు ఆమోదం తెలిపిన విషయాన్ని ప్రస్తావించారు. అటువంటి వారితో స్నేహం చేయవచ్చని కూడా చెప్పుకున్నారు ప్రసన్నకుమార్ రెడ్డి. చంద్రబాబుపై కేంద్ర పెద్దలకు నమ్మకం లేదని కూడా తేల్చేశారు.అయితే బిజెపి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ మారడానికి రకరకాల కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం మద్యం కుంభకోణంలో కీలక అరెస్టులు జరుగుతున్నాయి. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 3500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. దీని నుంచి బయటపడేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపి జపం అందుకుందన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు రాజకీయంగా తెలుగుదేశం పార్టీ స్ట్రాంగ్ అవుతోంది. కేంద్రంలో టిడిపికి ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. దానికి చెక్ చెప్పాలంటే టిడిపికి ప్రత్యామ్నాయంగా తాము రెడీగా ఉన్నామన్న సంకేతాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పంపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపి కోసం ఎదురు చూస్తూనే ఉంటుందని ఒక సంకేతం పంపించారు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి. అయితే ఇదంతా స్క్రిప్ట్ ప్రకారం ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల జరిగిన జాతీయ పరిణామాల దృష్ట్యా మోదీ వేవ్ పెరిగింది. పాకిస్తాన్తో భారత్ యుద్ధం నేపథ్యంలో.. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలు అత్యంత విశ్వాసంతో ఉన్నారు. మోడీకి వ్యతిరేకంగా జాతీయస్థాయిలో ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించలేదు.

కాంగ్రెస్ పార్టీ సైతం బలం పెంచుకునే పరిస్థితిలో లేదు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన స్టాండ్ మార్చుకున్నట్లు తెలుస్తోంది. మోడీ తప్పించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బతికించే వారు లేరని ఆ పార్టీ నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టం అవుతోంది. ఇప్పటికిప్పుడు స్నేహం కుదరకపోయినా.. భవిష్యత్తులో మాత్రం తాము ఒకరు ఉన్నామని చెప్పేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ కొత్త ఎత్తుగడ వేసింది అన్న అనుమానాలు ఉన్నాయి. మరి అందులో ఎంత నిజం ఉందో చూడాలి.

# బెంగళూరు లాయర్లతో జగన్ వరుస మీటింగ్స్

**అనంతపురం, మే 19, పెన్ పవర్:** వచ్చే నాలుగేళ్ల తర్వాత మన ప్రభుత్వమే వస్తుందని జగన్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వచ్చే నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఇప్పుడు మాత్రం పార్టీ పరిస్థితి తీవ్ర సంకట స్థితిలో పడిపోయింది. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీ మొత్తాన్ని చుట్టేస్తుంది.వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారా? వరుస అరెస్టులతో కలవరపాడుకు గురవుతున్నారా? బెంగళూరులో న్యాయ నిపుణులతో సమావేశం అవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ప్రధాన నేతలంతా అరెస్టులు అవుతున్నారు. సీనియర్ నేతలు సైడ్ అయిపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక జగన్మోహన్ రెడ్డి సతమతమవుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే నాలుగేళ్ల తర్వాత మన ప్రభుత్వమే వస్తుందని జగన్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వచ్చే నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఇప్పుడు మాత్రం పార్టీ పరిస్థితి తీవ్ర సంకట స్థితిలో పడిపోయింది. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీ మొత్తాన్ని చుట్టేస్తుంది.అయితే పార్టీకి ఈ పరిస్థితి వస్తుందని ముందే తెలుసు అని జగన్మోహన్ రెడ్డిచాలా సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు ఆయన ఊహించని విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల పై ఫోకస్ పెడుతోంది కూటమి. ముఖ్యంగా అప్పటి అధికారులను సైతం వదలడం లేదు. అధికారులే సూత్రధారులు కావడంతో జగన్మోహన్ రెడ్డి కలవర పడుతున్నారు. రాజకీయ నేతల వద్ద ఏ సమాచారం ఉండదు. వారి నుంచి సేకరించినా ఏం జరగదు. కానీ అప్పటి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న అధికారుల వాంగ్మూలం చాలా ఇబ్బందుల్లో పెడుతుంది. జగన్మోహన్ రెడ్డికి అది తెలియంది కాదు. మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలంతా కటకటాల పాలయ్యారు. తాజాగా ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి సైతం జైలుకు వెళ్లారు.అయితే జైలు పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఎవరు తాడేపల్లి ప్యాలెస్ వైపు చూడడం లేదు. ఒకరిద్దరు నాయకులు వస్తున్నా వారు తమకెందుకులే అన్నట్టు ఇన్వాల్వ్ కావడం లేదు. ముఖ్యంగా రాయలసీమలోని జగన్మోహన్ రెడ్డి సన్నిహితులు, సొంత సామాజిక వర్గ నేతలు మాత్రమే ఆయన వెంట ఉన్నారు. అంతెందుకు తాజా మాజీ మంత్రులు కూడా జగన్మోహన్ రెడ్డి ముఖం చూడడం లేదు. ప్రస్తుతానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుదాం. అలాగని యాక్టివ్ గా ఉండొద్దు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్ణయం తీసుకుందాం. అన్న నిర్ణయానికి వచ్చారు చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. అయితే పార్టీలో ఈ పరిస్థితి చూస్తున్న జగన్మోహన్ రెడ్డి కలవరపాటుకు గురవుతున్నారు. ఇబ్బంది ఉంటుందని గుర్తించామని.. కానీ అంచనాలకు మించి ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి.ప్రస్తుతం బెంగళూరులోనేఎక్కువగా గడుపుతున్నారు జగన్మోహన్ రెడ్డి. అక్కడే పార్టీ ముఖ్య నేతలతో పాటు న్యాయవాదులతో భేటీ అవుతున్నారు. కేసులకు గురవుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను బయటకు ఎలా తెచ్చేది అన్న వ్యూహరచన చేస్తున్నారు. మరోవైపు మద్యం కుంభకోణం లో నిందితులంతా జైల్లోనే ఉన్నారు. అందులో ఏ ఒక్కరు అప్రూవర్ గా మారిన ఇబ్బందులు వస్తాయని తెలుసు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా న్యాయ నిపుణులతో వరుసగా భేటీలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

# దర్శనం కోసం మహబూబ్‌నగర్ భక్తుల న్యాయపోరాటం

## వినియోగదారుల కమిషన్ తీర్పుతో దిగొచ్చిన టీటీడీ

**మహబూబ్ నగర్, మే 19, పెన్ పవర్:** కోవిడ్ కారణంగా శ్రీవారి సేవల్లో పాల్గొన లేకపోయిన భక్తులకు వినియోగదారుల కమిషన్ తీర్పుతో న్యాయం జరిగింది. మేల్‌చాట్ వస్త్ర సేవకు బదులు బ్రేక్ దర్శనంలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తామన్న టీటీడీపై భక్తులు న్యాయపోరాటం చేశారు. చివరకు కమిషన్ హెచ్చరికతో తప్పు దిద్దుకున్నారు.తిరుమల శ్రీవారి సన్నిధిలో నిర్వహించే తిరుప్పావడ, మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనడానికి తీవ్రమైన పోటీ ఉంటుంది. ఈ క్రమంలో 2021లో సేవల్లో పాల్గొనేందుకు 2008లో ఓ భక్తుడు దరఖాస్తు చేసుకున్నాడు. టీటీడీ లక్కీ డ్రాలో అతనికి అవకాశం దక్కింది.కోవిడ్ కారణంగా తిరుమలలో సేవల్ని రద్దు చేయడంతో ఆ భక్తుడికి మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనే అవకాశం దక్కలేదు. కోవిడ్ ఆంక్షల కారణంగా ఆర్జిత సేవల్ని రద్దు చేయడంతో ఆ తర్వాతి కాలంలో తిరుప్పావడం, మేల్‌ఛాట్ సేవల్లో పాల్గొనేందుకు అనుమతించలేమని టీటీడీ తేల్చేసింది.టీటీడీ తీరుపై మహబూబ్‌నగర్‌కు చెందిన భక్తుడు విని యోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి విజయం సాధిం చారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన వ్యాపారవేత్త శెట్టి చంద్రశేఖర్ దంపతులతో పాటు, వారి కుమా రుడు, కోడలు తిరుమల శ్రీవారికి ప్రతి గురువారం నిర్వహించే తిరుప్పావడ, శుక్రవారం నిర్వహించే మేల్ చాట్ వస్త్ర సేవల్లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నారు.2008 నవంబరు 26న రూ.21,250తో టీటీడీ పేరిట డీడీ తీసి లేఖతో సహా తిరుమల పేష్కార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం 2021 సెప్టెంబరు 10న సేవల్లో పాల్గొనేందుకు వారికి సేవల్ని కేటాయించారు. 2021లో వారికి కేటాయించిన స్లాట్ బుకింగ్ కోవిడ్ కారణంగా రద్దు చేశామని, దాని స్థానంలో వారికి బ్రేక్ దర్శనానికి అవకాశం కల్పిస్తామని టీటీడీ అధికారులు తెలిపారు.తిరుప్పావడ, మేల్‌చాట్ వస్త్ర సేవల కోసం దాదాపు 12ఏళ్లు ఎదురు చూశామని టీటీడీ ప్రతిపాదన సహేతుకంగా లేదంటూ చంద్రశేఖర్ మహబూబ్ నగర్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. భక్తుల దరఖాస్తు మేరకు శ్రీవారి సేవల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని, అలా కాకుంటే రెండు జంటలకు రూ.10 లక్షల చొప్పున చెల్లించాలని కమిషన్ న్యాయమూర్తి ఎం. అనూరాధ 2024 మే 8న తీర్పునిచ్చారు.జిల్లా కమిషన్ తీర్పును టీటీడీ సవాల్ చేసింది. రాష్ట్ర వినియోగ దారుల కమిషన్‌ను ఆశ్రయించడంతో వివాదాన్ని జిల్లా కమిషన్‌లోనే తేల్చుకోవాలని సూచించింది. మే 15న జరిగిన విచారణలో గతంలో ఇచ్చిన తీర్పునకు కట్టుబడి ఉంటారో, తీర్పులో 50% డిపాజిట్ చేస్తారో తేల్చుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. కమిషన్ ఆదేశాలతో చంద్రశేఖర్ దంపతులతో పాటు అతని కొడుకు, కోడలికి ఆగస్టు 14, 15 తేదీల్లో శ్రీవారి సేవల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తూ టికెట్లను పంపారు.

# చర్లపల్లి కష్టాలు ఇంతింత కాదయా

**హైదరాబాద్, మే 19, పెన్ పవర్:** సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక్కడి నుంచి పలు బయల్దేరి చివరగా ఇక్కడే ఆగుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ప్రయాణికులు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తృతమైన కనెక్టివిటీని అందించేలా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అభివృద్ధి చేశారు. ప్రధానంగా సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడలో రద్దీని తగ్గించడానికి దీన్ని అత్యాధునికంగా తీర్చిద్దారు. దాదాపు రూ.430 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. అలాగే ఇక్కడి నుంచి కొన్ని రైళ్లను నడుపుతున్నారు. కానీ.. ప్రయాణికులు మాత్రం అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకు కారణాలు ఇలా ఉన్నాయి.చర్లపల్లి రైల్వే స్టేషన్ సిటీకి దూరంగా ఉంది. స్టేషన్ నగరం వెలుపల ఉండటంతో చేరుకోవడం కష్టంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. బస్సులు, ఆటోలు తగినంత సంఖ్యలో అందుబాటులో ఉండటం లేదని అంటున్నారు.చర్లపల్లికి మెట్రో స్టేషన్లు కూడా చాలా దూరంలో ఉన్నాయి. దీంతో మెట్రోలో రావడం కూడా కష్టంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. అటు కేవలం కొన్ని ఎంఎంటీఎస్ రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు అందుబాటులో ఉండటం లేదు. ఉన్నా.. ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు చెబుతున్నారు.చర్లపల్లికి ఏ రైలు ఎప్పుడు వస్తుందో తెలియక ఇబ్బంది పడుతున్నామని.. ప్రయాణికులు చెబుతున్నారు. స్టేషన్‌కు వెళ్లే రోడ్లు సరిగా లేకపోవడంతో.. ప్రయాణం కష్టంగా ఉందని అంటున్నారు. రాత్రి వేళల్లో స్టేషన్ పరిసరాలు అంతగా సురక్షితంగా ఉండటం లేదు అనే భావన ప్రయాణికుల్లో ఉంది.వెస్టర్న్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, రాయదుర్గం వంటి ప్రాంతాల నుంచి చర్లపల్లికి చేరాలంటే గంటన్నర.. రెండు గంటలు పడుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. ఆటో, క్యాబ్ ఖర్చు ట్రెన్ టికెట్ల కంటే ఎక్కువ అవుతోందని అంటున్నారు.చర్లపల్లి నుంచి బయల్దేరే రైళ్లు భువనగిరి, వరంగల్ వైపు వెళుతున్నాయి. దాదాపు 18 రైళ్లు బయల్దేరి.. వివిధ ప్రాంతాలకు వెళుతున్నాయి. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో ఆదిలాబాద్ నుంచి చర్లపల్లికి రైలు టికెట్ సెకండ్ సిటింగ్ రూ.175, స్లీపర్ రూ.295 ఉంది. ఆ రైలులో చర్లపల్లిలో దిగాక ఆటో, క్యాబ్‌లో తక్కువ దూరం వెళ్లాలన్నా.. రూ.300 దాకా ఖర్చు పెట్టాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి అయితే.. ఈ ఛార్జీలు మరీ ఎక్కువ ఉంటున్నాయని చెబుతున్నారు.వరంగల్, ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే రైళ్లకు బదులుగా.. ముంబయి, పుణే, బెంగళూరు వైపు వెళ్లే రైళ్లను.. చర్లపల్లి నుంచి నడిపిస్తే ప్రయోజనం ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.పలు రైళ్లను చర్లపల్లి నుంచి నడపడం వల్ల సమస్యలు వస్తున్నాయని.. కొందరు ఎంపీలు సౌత్ సెంట్రల్ రైల్వే దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను గతంలో మాదిరి సికింద్రాబాద్ స్టేషన్ మీదుగా నడిపించాలని ఆదిలాబాద్ ఎంపీ కోరారు. సికింద్రాబాద్‌కు వెళ్లకపోవడం వల్ల ఆదిలాబాద్ నుంచి వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.

# హైదర్ నగర్ లో హైడ్రా కూల్చివేతలు

**హైదరాబాద్: పెన్ పవర్:** సోమవారం ఉదయం కూకట్ పల్లి హైదర్ నగర్ వద్ద హైడ్రా కూల్చేవేతలు జరిగాయి. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. సర్వేనెంబర్ 145/3 లో అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లు ,బారికేడ్లు తొలగించారు. అధికారులు, పోలీసులు మీడియాను అనుమతించలేదు

# నైరుతి రుతుపవనాల ప్రభావం

**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల ప్రభావం కనిపించింది. ఈశాన్య రాష్ట్రాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం వుందని ఐఎండి ప్రకటించింది. కేరళ, కర్నాటక, గోవా, మహారాష్ట్రలో భారీ వర్షాలు, మిళనాడు, పుదుచ్చేరి, ఏపీ, తెలంగాణకు వర్ష సూచన, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, యూపీలో ధూళి తుఫాన్లు వుంటాయిని ఐఎండి తెలిపింది. మరోవైపు, నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. అంచనా వేసిన సమయానికంటే ముందుగానే కేరళను తాకే అవకాశం వుంది. అండమాన్ నికోబార్ దీవుల్లో నైరుతి రుతుపవనాలు వస్తరించాయి. ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి నైరుతి రుతుపవనాల తాకిడి వుండే ఆవకాశం వుంది.

# ఏపీకి ఆ ఆరు కుంకీ ఏనుగులు

**తిరుపతి, మే 19, పెన్ పవర్:** కర్ణాటక ప్రభుత్వం ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు అంగీకరించింది. మే 21న ఈ ఏనుగులను అందించనుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ, ఏడాది కాలంగా వివిధ మార్గాల్లో జరిగిన చర్చలు ఎట్టకేలకు ఫలించాయి. ఏపీకి 6 కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించిందికర్ణాటక కుంకీ ఏనుగులకు భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో అధిక డిమాండ్ ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరాఖండ్ సహా అనేక రాష్ట్రాలకు కర్ణాటక కుంకీ ఏనుగులను పంపిస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ ఏనుగులకు ఎక్కువ డిమాండ్ ఉంది. ఏడాది నుండి జరిగిన చర్చల తర్వాత ఇప్పుడు ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌కు మే 21న 6 కుంకీ ఏనుగులను పంపించనున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివప్ తో ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంపై చర్చించారు. వీరి చర్చల ఫలితంగా ఆరు ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 8 కుంకీ ఏనుగులు ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానికంగా

వ్యతిరేకత రావడంతో ఆరు ఏనుగులు మాత్రమే ఇచ్చేందుకు కర్ణాటక అటవీ శాఖ అంగీకరించిందిదుబరే (కొడగు శిబిరం) నుంచి మాస్తి, దేవ, రంజన్, సక్రెబైల్ (షిమోగా క్యాంపు) నుంచి కరుణా, కృష్ణ, అభిమన్యు కుంకీ ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించింది. కర్ణాటక దసరా మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ మహోత్సవం కోసం వినియోగించే ఏ కుంకీ ఏనుగులను ఏపీకి ఇవ్వడంలేదని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది.కర్ణాటక అటవీ, పర్యావరణ మంత్రి ఈశ్వర బి ఖండ్రే ఈ విషయంపై ప్రకటన జారీ చేశారు. పొరుగు రాష్ట్రాలతో సఖ్యత, సంబంధాలు పెంచుకోవడంతో పాటు, కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ప్రజల రక్షణలో

భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.గత ఆగస్టులో బెంగళూరులో జరిగిన ఏనుగులు-మానవ సంఘర్షణ అంతర్జాతీయ సదస్సులో కర్ణాటక- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అలాగే కేరళ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఏనుగులు ఆయా

రాష్ట్రాలకు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారుగత ఏడాది ఆగస్టు 8న పవన్ కల్యాణ్ బెంగళూరులో పర్యటించారు. ఏపీలోని పలు జిల్లాల్లో ఏనుగుల బెడదను తగ్గించడానికి కుంకీ ఏనుగులను అందించాలని, అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 27న కర్ణాటక బృందం ఏపీలోని విజయవాడలో పర్యటించి ఒప్పందం చేసుకున్నారు. మే 21న ఆరు కుంకీ ఏనుగులను అందించాలని నిర్ణయించుకున్నారు.

# కుడి, ఎడమ చేతులకు సంకెళ్లేగా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీని కూటమ ప్రభుత్వం టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. జగన్ అధికారంలో ఉండగా చంద్రబాబు సామాజికవర్గానికి చెందిన వారి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు రాజకీయ తెలిసిన వ్యక్తి. అందుకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేసినట్లు కనిపించకుండా అదే వర్గం వారిని అరెస్ట్ చేయకుండా అన్ని సామాజికవర్గాలను అరెస్ట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తూ మరొకకొత్త విధానానికి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీంతో పాటు జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నవారిని కూడా అదుపులోకి తీసుకుని కేసుల్లో ఇరికించి జైలుకు పంపితే జగన్ ఒంటరి వాడు అవుతాడన్న అంచనాలు కావచ్చు చంద్రబాబు రాజకీయం అలాగే ఉంటుంది. ముందు నందిగం సురేశ్ జైలుకు వెళ్లారు. హత్య కేసులో ఆయన జైలు ఊచలు లెక్కపెట్టి వచ్చారు. తర్వాత పోసాని కృష్ణమురళిపై కేసు మీద కేసులు పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక రౌండ్ వేశారు. జైల్లో కొన్నాళు ్లన్న పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు బెయిల్ తో బతుకు జీవుడా అని బయటపడ్డారు. ఇక వల్లభనేని వంశీ మూడు నెలల నుంచి విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. వంశీపై వరస కేసులు నమోదవుతున్నాయి. అంటే చంద్రబాబు ఒకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారన్న ముద్ర మాత్రం వేసుకోలేదు. ఇప్పుడు జగన్ కోటరీలో ఒక్కొక్కరు నేరుగా జైలులోకి వెళుతున్నారు. ఇక ఇంకా అనేక మంది లైన్ లో ఉన్నారని చెబుతున్నారు గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో టీడీపీని ఇబ్బందిపాలు చేసింది జగన్ తో పాటు కోటరీ కూడా ప్రధాన కారణమని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు. ఏపీ మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఏడుగురిలో దాదాపు నలుగురు జగన్ కోటరీలో ఉన్నవారే. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలు కూడా జగన్ కు నాడు రైట్ హ్యాండ్ గా వ్యవహరించారు. వీరిద్దరి అనుమతి లేనిదే జగన్ క్యాంప్ కార్యాలయంలోకి మంత్రులు కూడా కాలుమోపలేని పరిస్థితి నాడు. వీరే రాజకీయ నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికతో పాటు అభివృద్ధి పనుల మంజూరులోనూ వీరే కీలకంగా మారారు. ఇప్పుడు కూడా వీరిద్దరూ జగన్ కు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇక వీరితో పాటు లైన్ లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కూడా ఉంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులపై ఇప్పటికే అటవీ భూముల ఆక్రమణ కేసు నమోదయింది. రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి కూడా మద్యం స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్నారు. వీరితో పాటు నాడు ప్రభుత్వ సలహదారుగా, సకల శాఖల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా క్యూలో ఉన్నారని చెబుతున్నారు. చిట్ట చివరకు జగన్ ను టార్గెట్ చేయనున్నారు. ఇలా జగన్ చుట్టూ ఉన్న కోటరీని ఇబ్బందులు పాలు చేసి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపగలిగితే మాత్రం జగన్ ను ఒకరకంగా దెబ్బకొట్టినట్లవుతుందన్న భావనలోనే ఈ ప్రభుత్వం ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అర్థమవుతుంది.

# కమ్మ నేతలు కామ్...

**విజయవాడ, మే 19, పెన్ పవర్:** వైసీపీ లో కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు కామ్ అయిపోయారు. గత ఏడాది కాలం నుంచి వారు వైసీపీలో ఉన్నారా? లేదా? అన్న సంశయం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. 2019 ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గం నుంచి నంబూరి శంకరరావు, వినుకొండ నియోజకవర్గం నుంచి బొల్లా బ్రహ్మనాయుడులు ఎన్నికయ్యారు. అలాగే తెనాలి నియోజకవర్గం నుంచి అన్నాబత్తుని శివకుమార్ కూడా వైసీపీ నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. ఇక దెందలూరు నుంచి అబ్బయ్య చౌదరి, గుడివాడ నుంచి కొడాలి నాని, గన్నవరం నుంచి వల్లభనేని వంశీలు ఎన్నికయ్యారు. గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజికవర్గం నుంచి కొడాలి నానికి మాత్రమే కేబినెట్ లో చోటు దక్కింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత వైసీపీలో ఉన్న కమ్మ సామాజికవర్గం నేతలందరూ మౌనంగానే ఉన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇక నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, అన్నాబత్తుని శివకుమార్ ల అడ్రస్ కూడా దొరకడం లేదు. మైలవరం నుంచి గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారి వెళ్లిపోయారు. మిగిలిన వారు పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. గుంటూరు కార్పొరేషన్ లో వైసీపీ బలం ఉన్నప్పటికీ టీడీపీ మేయర్ పదవిని సొంతం చేసుకుంటున్నా మాజీ ఎమ్మెల్యేలుగా వీరు చేసిన ప్రయత్నాలు శూన్యమనే చెప్పాలి. కనీసం పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు కూడా కమ్మ సామాజికవర్గం నేతలు దూరంగా ఉంటున్నారు. దెందులూరు నియోజకవర్గంలోనూ అబ్బయ్య చౌదరి పెద్దగా యాక్టివ్ గా లేరు. అక్కడ చింతమనేని దెబ్బకు బయటకు కూడా రావడం మానుకున్నారు. ఒకరకంగా వీరిని కమ్మ సామాజికవర్గం ప్రజలు వెలివేసినట్లే కనపడుతుంది. వారు నియోజకవర్గంలో తిరగడానికి కూడా ఇష్టడటం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా పోసాని కృష్ణమురళి, వల్లభనేని వంశీలను అరెస్ట్ చేయడంతో కొంత కమ్మ సామాజికవర్గం నేతలు డైలమాలో పడినట్లే కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అమరావతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటం, తమ వైసీపీ ప్రభుత్వం రాజధానిని పట్టించుకోకపోవడంతో ఆ ఎఫెక్ట్ సొంత సామాజికవర్గం నుంచి పడుతుందని వారు అంచనా వేస్తున్నారు. అందుకే దూరంగా ఉండాలని, నాలుగేళ్లకు ముందే బయటకు వచ్చినా ప్రయోజనం లేదని భావించిన నేతలు తర్వాత చూద్దాంలే అన్న ధోరణిలో ఉన్నట్లనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో తాము పోటీ చేసినా వైసీపీ నుంచి గెలవడం కష్టమేనని భావించి కొందరు రాజకీయాలకు కూడా గుడ్ బై చెప్పనున్నారు.

# మద్యం స్కామ్ అరెస్ట్ లు ఎవరు...

**నెల్లూరు, మే 19 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో మద్యం స్కామ్ కేసు విచారణ వేగం అందుకుంది. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురు అరెస్ట్ అయ్యారు. కీలక నిందితులందరీని అరెస్ట్ చేశారు. 2019 -2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాల నిర్వహణ, డిస్టలరీ నుంచి కొనుగోలు విషయంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వమే లిక్కర్ దుకాణాలను నిర్వహించడంతో పాటు డిజిటల్ పేమెంట్ కు అంగీకరించకపవడంపై కూడా పలు అనుమానాలు తలెత్తాయి. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం స్కామ్ పై స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. దాదాపు పది వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగిందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈడీ కూడా ఎంటర్ కావడంతో... దీంతో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా దీనిపై విచారణకు సిద్ధమయ్యారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ అధికారులు కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ నాటి ముఖ్యమంత్రి జగన్ కు దగ్గరగా ఉండి, కోటరీలో ప్రధానంగా ఉన్నవారిని కూటమి ప్రభుత్వం తొలుత టార్గెట్ చేసిందన్న ప్రచారం ఊపందుకుంది. విజయసాయిరెడ్డి వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన ఇచ్చిన ఆధారాల మేరకు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు తర్వాత వరసగా దిలీప్ ను అరెస్ట్ చేశారు. గోవిందప్ప బాలాజీని మైసూరులో అరెస్ట్ చేసి తీసుకు వచ్చారు. వీరితో పాటు రాజ్ కసిరెడ్డితో సంబంధమున్న మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా



అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డి కూడా ఉన్నారు. అయితే సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకోవడంతో ఆయన అరెస్ట్ ఆగిందంటున్నారు. అయితే మిథున్ రెడ్డిని ఇప్పటికే సిట్ అధికారులు విచారించారు. కానీ కీలకమైన నిందితులు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధమయినట్లు సమాచారం. ఈ కేసులో జగన్ ను ఏ క్షణమైనా అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని ప్రచారం ఏపీలో జరుగుతుంది. మద్యం స్కామ్ జగన్ మెడకు చుట్టుకుంటుందని తొలి నుంచి అందరూ భావిస్తుంది. నాడు స్కిల్ డెవలెప్ మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి యాభై మూడు రోజుల పాటు జైల్లో ఉంచిన నేపథ్యంలో ఈ నెలలోనే జగన్ అరెస్ట్ జరిగే అవకాశాలున్నాయంటున్నారు. . ఇప్పటికే గత ఐదేళ్ల పాటు జగన్ తో సన్నిహితంగా ఉన్నవారందరూ ఒక్కొక్కరుగా ఈ కేసులో అరెస్ట్ అవుతున్నారు. వారు కీలకమైన సమాచారం సిట్ అధికారులకు ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలు కూడా జగన్ అరెస్ట్ అవుతారని వ్యాఖ్యానిస్తుండటం ఇందుకు అద్దంపడుతుంది. ఎన్నికలకు ముందుగానే అరెస్ట్ చేస్తే సింపతీ అన్నది రాకుండా పోతుందని, చంద్రబాబు నాటి అరెస్ట్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని అంటున్నారు. నిన్న మాజీ మంత్రి పేర్ని నేని, నేడు భూమన కరుణాకర్ రెడ్డి కూడా జగన్ ను అరెస్ట్ చేస్తారని చెప్పడం వెనక అదే కారణమంటున్నారు. అయితే జగన్ కూడా మానసికంగా అరెస్ట్ కు సిద్ధమయ్యారని వైసీపీ నేతలే చెబుతుండటం విశేషం

## దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్

**విజయవాడ మే 19 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. రాజధాని నిర్మాణంలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా తొలిసారి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రకృతికి ఎలాంటి హాని చేయకూడదని భావించిన చంద్రబాబు సర్కార్.. చెట్లను తొలగించి.. వాటిని మళ్లీ ఇతర ప్రాంతాల్లో నాటుతోంది. దీనివల్ల ప్రకృతికి ఎలాంటి నష్టం జరగదని భావిస్తోంది. అమరావతిని హరిత నగరంగా మార్చడంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం.. అమరావతే రాజధాని అని తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని ఇటీవలె ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా వచ్చి మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే శరవేగంగా రాజధాని నిర్మాణాన్ని చేపట్టేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే అమరావతి రాజధానిని హరిత నగరంగా మార్చేందుకు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్.. వినూత్న ప్రయత్నం చేస్తోంది. దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతిని చేపడుతోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అమరావతిని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కార్యక్రమానికి చంద్రబాబు సర్కార్ చర్యలు చేపట్టింది. ఈ ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా రోడ్ల నిర్మాణాలకు అడ్డుగా ఉన్న వందలాది చెట్లను ఉన్న ప్రాంతం నుంచి తీసి.. సురక్షితంగా మరో చోటుకు తరలించి అక్కడ మళ్లీ నాటుతోంది. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని భావిస్తోంది.సాధారణంగా రోడ్ల విస్తరణ లేదా మరేదైనా అభివృద్ధి పనులు చేస్తున్నారంటే.. ఆ ప్రాంతంలో ఉన్న చెట్లను నరికివేస్తూ ఉంటారు. అయితే ఇలా భారీ ఎత్తున చేపట్టే అభివృద్ధి పనుల్లో చెట్లను నరికేయడం ద్వారా.. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు.. చెట్లను నరికివేయకుండా ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతి ద్వారా వాటిని సురక్షితంగా తరలించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో భాగంగానే చెట్ల కొమ్మలను కత్తిరించి.. చెట్టు మొదట్లో చుట్టూ తవ్వి కొంతమేర వేళ్లను కత్తిరిస్తారు. ఆ తర్వాత వేరు వ్యవస్థ కుళ్లిపోకుండా దానికి ఫంగల్ ట్రీట్‌మెంట్ కూడా ఇస్తారు. వేరు చుట్టూ ఉన్న మట్టితో సహా చెట్టును క్రేన్ సహాయంతో పైకి లేపి.. చుట్టూ గోనె సంచిని చుడతారు.ఆ తర్వాత.. అక్కడ తీసిన చెట్లను తుళ్లూరు మండలం అనంవరంలోని ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌కు తరలిస్తారు. ఆ సెంటర్‌లో పెద్ద ప్లాస్టిక్ సంచుల్లో కోకోపిట్, ఎర్రమట్టి, ఎరువులు కలిపిన మిశ్రమాన్ని నింపి, డ్రిప్ ద్వారా నీటి తడులను ఆ చెట్లకు అందిస్తారు. సాధారణంగా ఈ పద్ధతిలో చెట్లు బతికే అవకాశం 40 శాతం మాత్రమే ఉంటుంది. అయితే ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా 85 శాతం వరకు చెట్లను కాపాడే అవకాశాలు ఉంటాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఇలా కొన్నిరోజులు సంరక్షించబడిన వేలాది చెట్లను అమరావతిలోని గ్రీన్ జోన్లలో నాటేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అమరావతిని పచ్చని నగరంగా తీర్చిదిద్దడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం చాటి చెప్పనుందని పేర్కొన్నారు.

## అమెరికాకు మాజీ మంత్రి...

**హైదరాబాద్, మే 19 పెన్ పవర్:** గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి కొడాలి నాని.. గత నెలలో బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. అయితే, ఆయన మెరుగైన చికిత్స కోసం అమెరికా వెళ్లనున్నారు. గత నెలలో ముంబైలో ఆయనకు గుండె శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన వైద్యుల సలహా మేరకు అమెరికాలో చికిత్స పొందనున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి. త్వరలోనే ఆయన అమెరికాకు బయలుదేరనున్నారు.గుండె సంబంధితన సమస్యతో బాధపడుతోన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ ముఖ్య నేత కొడాలి నాని త్వరలో అమెరికా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. గత నెల మొదటివారంలో కొడాలి నాని గుండెకు ముంబయిలో శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మెరుగైన చికిత్స కోసం వైద్యుల సలహా మేరకు అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కానీ, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని పార్టీ నేతలు తెలిపారు.సర్జరీ అనంతరం కొడాలి నాని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి.. ముంబయిలోనే నెల రోజుల పాటు ఉన్నారు. నుంచి ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన తరువాత ఆయన పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ముఖ్యమైన వాళ్లను మాత్రమే కలుస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్ ఆయనకు ఫోన్ చేసి పరామర్శించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అమెరికా వెళ్లడానికి సిద్ధమయ్యారు.మార్చిలో అనారోగ్యానికి గురైన ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేరారు. కొడాలికి ముందు గ్యాస్టిక్ సమస్య అని చెప్పగా.. ఆ తర్వాత గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నట్టు నిర్ధారించారు. వైద్య పరీక్షల్లో ఆయన గుండెలో మూడు రక్తనాళాలు మూసుకుపోయినట్లు వైద్యులు గుర్తించారు. వెంటనే బైపాస్ సర్జరీ చేయాలని నిర్ణయించారు. దీంతో ఏప్రిల్ 2న ప్రత్యేక విమానంలో కొడాలి నానిని ముంబైకి తరలించారు.ఏప్రిల్ 4న ముంబయిలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో డాక్టర్ రమాకాంత్ పాండే ఆధ్వర్యంలో దాదాపు 8 గంటల పాటు బైపాస్ సర్జరీ జరిగింది. ఆపరేషన్ తర్వాత మూడు రోజుల పాటు ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. కోలుకున్న తర్వాత ఆయన హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. కొడాలి నాని ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ నేతలు తెలిపారు.వైద్యుల సూచన మేరకు ఎవరినీ కలవడం లేదు. మెరుగైన చికిత్స కోసం ఆయన అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. గతంలోనే ఈ ఆలోచన చేసినప్పటికీ, ఆపరేషన్ తర్వాత కొంతకాలం ఆగి వెళ్లాలని వైద్యులు సూచించారు. అందుకే ఇప్పుడు అమెరికా వెళ్లడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. పార్టీ నేతలు ఆయన ఆరోగ్యం గురించి మాట్లాడుతూ, 'నాని ఆరోగ్యం నిలకడగా ఉంది. ఎలాంటి ఆందోళన అవసరం లేదు" అని స్పష్టం చేశారు అయితే, అమెరికాకు వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందనే అనుమానం ఆయన అభిమానులు వ్యక్తం చేస్తునారు.

## మిర్చి మాటున గంజాయి...

**ఒంగోలు, మే 19, పెన్ పవర్:** ప్రకాశం జిల్లాలో మిర్చి పంటల మాటున గంజాయి సాగు చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. పుల్లలచెరువు మండలం అయ్యవారిపల్లెలో ఓ వ్యక్తి తన మిరప తోటలో గంజాయి సాగు చేస్తున్నాడు. ఈ విషయం తెలిసి పోలీసులు దాడులు చేయగా.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అయితే అదే గ్రామంలో మరో వ్యక్తి వద్ద కూడా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు త్రిపురాంతకం మండలం మేడిపిలో గంజాయి విక్రయిస్తున్న కొందరిని అరెస్ట్ చేసి 1.5 కిలోలకు పైగా గంజాయి, 2 వాహనాలు, ఫోన్లు పట్టుకున్నారుఅది ఒక మిర్చి తోట. పైకి చూడగానే అలాగే కనిపిస్తుంది. కానీ ఆ మిర్చి తోట లోపలికి వెళ్తేనే అసలు సంగతి తెలుస్తుంది. ఎందుకంటే ఆ మిర్చి తోటను పండించే వ్యక్తి రైతు ముసుగులో ఉన్న ఓ గంజాయి వ్యాపారి. మిర్చి పంటను పండించే నెపంతో.. ఎవరికీ తెలియకుండా చెట్ల మధ్యలో గంజాయి మొక్కలను కూడా పెంచుతున్నాడు. అయితే ఈ విషయం కాస్తా ఎక్సైజ్ పోలీసుల వరకు చేరింది. దీంతో రంగంలోకి దిగిన ఎక్సైజ్ పోలీసులు.. ఆ మిర్చి తోటలో గాలింపు చేపట్టి గంజాయి మొక్కలను గుర్తించారు. గంజాయి సాగు విషయం బయటికి రావడంతో దాన్ని పండిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారుప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంలోని అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన పోలుబోయిన చిన్న సుబ్బారావు అనే రైతు మిరప తోట పెంచుతున్నాడు. అయితే అందులో ఎవరికీ తెలియకుండా 5 గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. అయితే ఈ గంజాయి సాగు బయటికి రావడానికి మరో సంఘటన జరిగింది. అదే అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన ఈపూరి గురవయ్య అనే వ్యక్తి వద్ద 150 గ్రాముల గంజాయి ఉండగా.. స్వయంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు దాడి చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారణ జరిపిన ఎక్సైజ్ పోలీసులు.. ఆ గంజాయి ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించగా.. అసలు విషయం చెప్పేశాడు. పోలుబోయిన చిన్న సుబ్బారావు తన మిరప తోటలో గంజాయి సాగు చేస్తున్నాడని సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.మరో సంఘటనలో త్రిపురాంతకం మండలం మేడిపి గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న కొందరిని ఎక్సైజ్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. మలై పోగు సాగర్ బాబు వద్ద నుంచి 450 గ్రాముల గంజాయిని.. మాట చిన్న చంద్రయ్య వద్ద నుంచి 750 గ్రాముల గంజాయిని.. యద్దనపూడి హైజాక్ వద్ద నుంచి 350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మొత్తం గంజాయి 1.50 కిలోలకు పైగానే ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.మరోవైపు.. ఈ గంజాయి దాడుల్లో నిందితులకు చెందిన 2 ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్‌లను కూడా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు, ఎర్రగొండపాలెం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ గంజాయి నిందితులను పట్టుకునేందుకు చేసిన దాడుల్లో పాల్గొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు వివరించారు. తాజాగా మిర్చి పంటలో గంజాయి సాగు చేస్తున్న నిందితులు దొరకడంతో.. ఎక్సైజ్ శాఖ నిఘా పెంచి.. అన్ని పంటల్లో తనిఖీలు చేయనుంది.

## మట్టిపై మరో స్పెయిన్ యోధుడు.. రోమ్ మాస్టర్స్ టైటిల్ గెలుచుకున్న అల్కరాజ్






**హైదరాబాద్ పెన్ పవర్:** క్లే కోర్ట్ అంటే రఫెల్ నాదల్. స్పెయిన్ కు చెందిన నాదల్ రెండు దశాబ్దాలుగా తన ఆధిపత్యాన్ని చూపించాడు. ఏకంగా 14 సార్లు ఫ్రెంచ్ ఓపెన్ గెలిచాడు. నాదల్ టెన్నిస్ కెరీర్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో అతని స్థానంలో మరో స్పెయిన్ వీరుడు మట్టి కోర్ట్ లో తన తడాఖా చూపిస్తున్నాడు. నాదల్ తర్వాత తనదే క్లే అన్నట్టు చెలరేగిపోతున్నారు. అతనెవరో కాదు ప్రపంచ రెండో ర్యాంకర్ కార్లోస్ అల్కరాజ్. గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ గెలుచుకున్న ఈ స్పెయిన్ వీరుడు ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ కు ముందు జరిగిన రోమ్ మాస్టర్స్ 1000 టైటిల్ గెలుచుకున్నాడు.


ఆదివారం (మే 18) సిన్నర్ తో జరిగిన రోమ్ మాస్టర్స్ ఫైనల్లో సిన్నర్ ను అల్కరాజ్ వరుస సెట్లలో ఓడించాడు. ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో అల్కరాజ్ 7-6 (7/5), 6-1 తేడాతో ప్రపంచ నంబర్ వన్ సిన్నర్‌పై గెలిచాడు. మరోవైపు 1976లో అడ్రియానో ??పనట్టా తర్వాత ఇటాలియన్ టోర్నమెంట్ గెలుచుకొని చరిత్ర సృష్టిద్దామనుకున్న సిన్నర్ కు ఫైనల్లో నిరాశే ఎదురైంది. అంతేకాదు సిన్నర్ వరుసగా 26 విజయాలకు అల్కరాజ్ బ్రేక్ వేశాడు. ఈ విజయంతో అల్కరాజ్ ఏటీపీ ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి చేరుకున్నాడు.

**తొలి సెట్ లోనే పోటీ:**

టాప్ సీడ్స్ మధ్య మ్యాచ్ జరగడంతో ఈ మ్యాచ్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అనుకున్నట్టుగానే ఇద్దరూ తొలి సెట్ లో నువ్వా నేనీ అన్నట్టుగా ఆడారు. 12 గేమ్ లో సిన్నర్ కు రెండు సెట్ పాయింట్స్ అవకాశం వచ్చినా అల్కరాజ్ అద్భుతంగా ఆడి గేమ్ నిలబెట్టుకొని టై బ్రేకర్ కు తీసుకెళ్లాడు. టై బ్రేక్ లో కూడా 5-5 తో సమంగా నిలిచారు. అయితే కీలక దశలో అల్కరాజ్ సిన్నర్ పై ఆధిపత్యం చూపించి తొలి సెట్ ను కైవసం చేసుకున్నాడు. రెండో సెట్ లో అల్కరాజ్ ధాటికి సిన్నర్ పూర్తిగా చేతులెత్తేశాడు. 6-1 తేడాతో సిన్నర్ ను చిత్తుగా ఓడించి రెండో సెట్ తో పాటు మ్యాచ్ గెలిచాడు.

## నా పేరెంట్స్ ఉండే ప్రదేశానికి దగ్గర్లోనే బాంబు దాడులు జరిగాయి: కేకేఆర్ ఆల్ రౌండర్ ఆవేదన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 నుంచి ఇంగ్లాండ్ స్పిన్ ఆల్ రౌండర్ మొయిన్ అలీ వైదొలిగాడు. కోల్ కతా నైట్ రైడర్స్ తరపున ఆడుతున్న మొయిన్ అలీ కారణం చెప్పకుండానే ఈ మెగా టోర్నీ నుంచి తప్పుకున్నాడు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన తర్వాత ఐపీఎల్ 8 రోజుల పాటు వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో తాను ఐపీఎల్ లోని మిగిలిన మ్యాచ్ లకు ఇండియాకి తిరిగి రావడం లేదని షాక్ ఇచ్చాడు. మొయిన్ అలీ ఇంగ్లాండ్ జట్టులో లేకపోయినా.. ప్రస్తుతం ప్రపంచ లీగ్ ల్లో ఈ ఆల్ రౌండర్ ఆడకపోయినా ఐపీఎల్ నుంచి ఎందుకు వైదొలిగాడో తెలియలేదు.

కేకేఆర్ యాజమాన్యం కూడా మొయిన్ అలీ విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. తాజాగా మొయిన్ అసలు విషయం బయట పెట్టాడు. తాను ఐపీఎల్ 2025 నుంచి ఎందుకు తప్పుకున్నాడో వివరణ ఇచ్చాడు. ఇండియా, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు కారణంగా టోర్నమెంట్ నుండి ముందుగానే నిష్క్రమించవలసి వచ్చిందని.. ఆపరేషన్ సిందూర్ జరిగినప్పుడు తన తల్లిదండ్రులు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో ఉన్నారని వెల్లడించాడు.

మొయిన్ మాట్లాడుతూ ఇలా అన్నాడు.. " ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తల పరిస్థితులు నెలకొన్నాయి. దాడులు జరిగేటప్పుడు నా పేరెంట్స్ పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లో ఉన్నారు.నా పేరెంట్స్ ఉండే ప్రదేశానికి దగ్గర్లోనే బాంబు దాడులు జరిగాయి. కొద్ది రోజుల్లోనే పరిస్థితులు తీవ్రంగా మారాయి. యుద్ధంలో చిక్కుకున్నామని వాళ్లకి అర్థమైంది. అదృష్టవశాత్తు వాళ్లున్న ప్రాంతంలో బాంబు దాడులు జరగలేదు. వెంటనే విమానం ఎక్కి పీఓకే నుంచి వాళ్లు సేఫ్‌గా రావడంతో నేను ఊపిరి పీల్చుకున్నా" అని బియర్డ్ బిఫోర్ వికెట్ పాడ్‌కాస్ట్‌లో మొయిన్ తెలిపాడు.

## ప్లే ఆఫ్స్‌కు సౌతాఫ్రికా పేసర్ ఔట్.. జింబాబ్వే ఫాస్ట్ బౌలర్‌తో RCB ఒప్పందం






**హైదరాబాద్ పెన్ పవర్:**ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కీలక రీప్లేక్ మెంట్ ప్రకటించింది. సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగీ ఎంగిడి స్థానంలో జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజారబానీని జట్టులోకి తీసుకుంది. సోమవారం (మే 19) %=జదీ% యాజమాన్యం లుంగీ ఎంగిడి స్థానంలో ముజారబానీతో ఒప్పందం చేసుకోనున్నట్టు అధికారికంగా ప్రకటించింది. రూ.75 లక్షలకు ముజారబానీ ఆర్సీబీ జట్టులో చేరనున్నాడు. ఐపీఎల్ 2025 ప్లే ఆఫ్స కు ఎంగిడి అందుబాటులో ఉండడం లేదు. ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఉండడంతో ఎంగిడి లీగ్ మ్యాచ్ ల వరకు అందుబాటులో ఉండనున్నాడు. ముజారబానీ ప్రస్తుతం సూపర్ ఫామ్ లో ఉన్నాడు. ఈ కుడిచేతి వాటం పేసర్ ఇటీవలే బంగ్లాదేశ్ తో జరిగిన తొలి టెస్ట్ లో అద్భుతంగా బౌలింగ్ చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. ఇప్పటివరకు జింబాబ్వే తరపున 70 టీ20లు మ్యాచ్ లు ఆడి 78 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచ టీ20 లీగ్ ల్లో ఎన్నో మ్యాచ్ లు ఆడిన ఈ జింబాబ్వే పేసర్ కు ఇదే తొలి ఐపీఎల్ సీజన్ కావడం విశేషం. 6.8 అడుగుల ఎత్తు ఉన్న ముజారబానీ స్లో బంతులతో పాటు యార్కర్లు వేయడంలో దిట్ట. ఇటీవలే బీసీసీఐ తాత్కాలిక రీప్లేస్ మెంట్ లు చేసుకోమనడంతో ఆర్సీబీ చేసుకున్న తొలి రీప్లేస్ మెంట్ ఇదే. ఎంగిడితో పాటు ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ జాకబ్ బెతేల్ స్వదేశానికి వెళ్లనున్నాడు. వెస్టిండీస్ తో వన్డే సిరీస్ ఉండడంతో ఈ ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ ప్లే ఆఫ్స్ వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్నారు. బెతేల్ కు త్వరలో రీప్లేక్ మెంట్ ప్రకటించే అవకాశం ఉంది. వీరిద్దరూ మినహాయిస్తే మిగిలిన అందరూ ఆర్సీబీకి అందుబాటు లో ఉంటారు.ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లే ఆఫ్స కు అర్హత సాధించింది. ఆదివారం (మే 18) ఢిల్లీ క్యాపిటల్స్ పై గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించడంతో ఆర్సీబీ ప్లే ఆఫ్స్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. దీంతో వరుసగా రెండో సారి ఐపీఎల్ లో ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించిన ఏకైక జట్టుగా నిలిచింది. ప్రస్తుతం పటిదార్ నేతృత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 12 మ్యాచ్ ల్లో 17 పాయింట్లతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఆర్సీబీ మరో రెండు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించిన పటిదార్ సేన మిగిలిన రెండు మ్యాచ్ ల్లో గెలిస్తే టాప్ 2 లో నిలుస్తుంది. అప్పుడు ఫైనల్ చేరడానికి రెండు అవకాశాలు ఉంటాయి. మే 23 న సన్ రైజర్స్ హైదరాబాద్‌తో.. మే 27 న లక్నో సూపర్ జయింట్స్‌తో తలపడనుంది.

# త్రిష కి చెక్ పెట్టేందుకు రెడీనా..?



హీర్ అచ్రా: చిక్ స్టైల్‌తో అప్రయత్నంగా ప్రకాశిస్తుంది

కోలీవుడ్ లో ఇద్దరి హీరోయిన్స్ మధ్య టఫ్ ఫైట్ నడుస్తుంది. అది ఎవరన్నది కనిపెట్టడం పెద్ద కష్టమేమి కాదు ఒకరు లేడీ సూపర్ స్టార్ ఇమేజ్ తో ఫిమేల్ సెంట్రిక్ సినిమాలతో అదరగొడుతుంటే మరొకరు కమర్షియల్ సినిమాలు చేస్తూ అడపాదడపా సోలో సినిమాలు చేస్తూ ఆడియన్స్ మెప్పు పొందుతున్నారు. ఇద్దరి కెరీర్ రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్నా ఇప్పటికీ ఇద్దరికీ అక్కడ మంచి ఫాలోయింగ్ ఉంది. ఐతే ఇప్పుడు ఆ ఇద్దరు తెలుగు సినిమాల మీద స్పెషల్ ఫోకస్ పెట్టారు.ఇంతకీ ఎవరా ఇద్దరు ఏంటా కథ అంటే ఈ మ్యాటర్ పూర్తిగా తెలుసుకోవాల్సిందే. తమిళ్ లో స్టార్ హీరోయిన్స్ గా కొనసాగుతున్న నయనతార, త్రిషల మధ్య టఫ్ ఫైట్ నడుస్తుంది. మొన్నటిదాకా ప్రతి స్టార్ సినిమాలో నయనతార కామన్ హీరోయిన్ అయ్యేది ఐతే ఇప్పుడు ఆ ఛాన్స్ త్రిష తీసుకుం టుంది. %ూ.నా% 1, 2 సినిమాలు చేశాక త్రిషకు మరిన్ని ఆఫర్లు వస్తున్నాయి. కోలీవుడ్ లో త్రిష సినిమా సినిమాకు తన ఫాం ని మెరుగుపరచుకుంటుంది.నయనతార కూడా అక్కడ తన పంథాలో సినిమాలు చేస్తూ వెళ్తుంది. ఐతే త్రిష ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో విశ్వంభర సినిమా చేస్తుంది. మెగాస్టార్ చిరంజీవితో సినిమా కాబట్టి అందరి ఫోకస్ ఆ సినిమా మీద ఉంది. ఇదే కాదు త్రిష నెక్స్ట రెండు తెలుగు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని టాక్. ఐతే ఈ టైం లో త్రిష తెలుగు సినిమాలకు చెక్ పెట్టేలా చూస్తుంది నయనతార. ఇన్నాళ్లు తమిళ్ లో బిజీగా ఉండి టాలీవుడ్ ఆఫర్లు కాదన్న నయనతార ఇప్పుడు మళ్లీ తెలుగు సినిమాలకు సైన్ చేస్తుంది.

మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబో సినిమాలో నయనతార నటిస్తుంది. ఆమె సినిమాలో నటిస్తుందన్న ఆన్ బోర్డ్ వీడియో చేసి సర్ ప్రైజ్ చేసింది. ఐతే త్రిష ఇప్పుడు తన ఫోకస్ టాలీవుడ్ మీద పెట్టగా ఇక్కడ ఆమె ఛాన్స్ లను కాజేయాలని చూస్తుంది నయనతార. ఇద్దరు చిరంజీవి సినిమాతోనే తెలుగు రీ ఎంట్రీ ఇవ్వడం విశేషం. త్రిష తప్పకుండా ఇంకా ఛాన్స్ లు రాబట్టుకునేలా ఉంది. నయనతార కూడా మెగా 157 చేస్తే తప్పకుండా మరిన్ని అవకాశాలు దక్కించుకునేలా ఉంది.







కొచ్చి ఐలాండ్ లైఫ్‌కి మాళవిక మోహనన్ హృదయపూర్వక నివాళి

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com